ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అమరావతి fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 198, పేజీలు : 12 వెల : 6.50


మాజీ కెప్టెన్‌పై రూ.200 కోట్ల దావా వేసిన శ్రీలంక బోర్డు

9లో

పాక్‌లో బస్సు, ఆయిల్‌టాంకర్ ఢీ: 20మంది సజీవదహనం!

# 'ఈజ్ ఆఫ్ డూయింగ్'లో రాష్ట్రం టాప్



మంగళవారం అచ్యుతాపురం సెజ్‌లో ఎటిసి టైర్ల కంపెనీ రెండోదశ పనులకు శంకుస్థాపన చేసిన సిఎం జగన్

## వృద్ధిరేటులో రాష్ట్రం 11.43 శాతం

## అచ్యుతాపురం సెజ్‌లో ఎటిసి టైర్ల కంపెనీ రెండో దశ పనులకు శంకుస్థాపన చేసిన సిఎం జగన్

## రానున్న రెండేళ్లలో మరో 56 పరిశ్రమలు: సిఎం జగన్

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** మూడేళ్ళుగా ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో దేశ వ్యాప్తంగా ఏపీయే నంబర్-1 స్థానం సంపాదించిందని, గ్రోత్ రేట్‌లో కూడా ఏపీ 11.43 శాతం సాధించి అన్ని రాష్ట్రాల కంటే మనమే ముందున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో జపాన్‌కు చెందిన యకుహమో సంస్థ ఏర్పాటు చేసిన ఏటీసీ టైర్ల కంపెనీ రెండు దశ పనులకు సీఎం జగన్మోహన్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. తొలి దశ ఉత్పత్తుల్ని ప్రారంభించిన అనంతరం కొద్ది సేపు కంపెనీలో కలియదిరిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడేళ్ళల్లో ఏపీలో 98భారీ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని, రూ.39,350 కోట్లతో ప్రారంభమైన సంస్థల్లో సుమారు 60,541 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. రూ.8,285 కోట్లతో ఎంఎస్‌ఎంఈ సంస్థలు ప్రారంభమైతే 1,98,521 మందికి ఉద్యోగాలు వేయించామన్నారు. రానున్న రెండేళ్ళలోకూడా రూ.1.54కోట్లతో 56 భారీ పరిశ్రమలు రానున్నాయని, 1,65,150 మందికి ఉపాధి లభించనుందని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిశ్రమల్లో 75శాతం మంది స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలని చట్టం చేశామని, తద్వారా ఏపీలో ఉద్యోగాల కొలువులు పెరుగుతున్నాయని సీఎం జగన్‌చెప్పారు. మెరుగైన ఉద్యోగాలుంటే పేదరికం అనేదే ఉండదని, ఆ దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. తాము పరిశ్రమల్ని ప్రోత్సహిస్తున్నామని, గతంలో లేని ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్‌ను క్లియర్ చేశామన్నారు. లక్ష ఎం ఎస్‌ఎంఈలుంటే 10లక్షల ఉద్యోగాలుండేవని ≫2

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## భారీ వర్షాలకు అవకాశం

## ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ

## ఒడిశాకు వరుణ గండం

**ప్రభాతవార్త, భువనేశ్వర్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల పలు రాష్ట్రాల్లో మంగళవారం నుంచి 4 రోజుల పాటు భారీ నుంచి అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ (ఐఎండి) వెల్లడించింది. బంగాళాఖాతంలో ఈనెల 19న అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఒడిశా రాష్ట్రంలోని నబారంగాపూర్, నౌపద, బాలస్‌గిర్, బార్గార్హ్, ఝూర్సుగూడ జిల్లాల్లో అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఐఎండీ అధికారులు మంగళవారం ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

**ఎల్లో అలర్ట్ జారీ:** ఈ అల్పపీడనం ప్రభావం వల్ల ఒడిశాలోని సముద్రతీర జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ, అతి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఆగస్టు 17వతేదీన ఒడిశా కోస్తా జిల్లాలైన కియోంజర్, మయూర్ భంజ్ దేన్ కనాల్, అంగూల్, కంథామన్, బౌధ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. 17వ తేదీన పలు జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈనెల 18, 19 వ తేదీల్లో కూడా పలుజిల్లాల్లో భారీనుంచి అతిభారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

**మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దు:** అల్పపీడనం ప్రభావంవల్ల ఉత్తరచత్తీస్ ≫2


# తగ్గుతున్న కరోనా కేసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** దేశంలో కరోనా కేసులు ఒక్కసారిగా భారీ సంఖ్యలో తగ్గాయి. గడచిన 24 గంటల్లో 8813 మందికి కరోనాసోకి 29 మంది చనిపోయారు. అటు కేసులు ఇటు మరణాల్లో కూడా తగ్గుదల నమోదయింది. రికవరీలపరంగాచూస్తే కొత్తకేసులకంటే రికవరీలే ఎక్కువ ఉన్నాయి. 15,040 మంది ఒక్కరోజులోనే రికవరీ అయ్యారు. క్రియాశీలకేసులు కూడా 6256 వరకూ తగ్గాయి. దీనితో దేశంలో క్రియాశీలకేసులు 1,11,252 మందివరకూ ఉన్నట్లు తేలింది. మంగళవారం నాటికి కరోనా కేసులు దేశంలో 4,42,77,194 మంది కాగారికవరీలు 4,36,38,844 వరకూ ఉన్నాయి. మరణాలుకూడా 5,27,098కి పెరిగినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.54శాతం కాగా మరణాలు 1.19శాతంగా ఉన్నట్లు తేలింది.

రోజువారి పాజిటివిటీరేటు 4.15శాతం కాగా వారం ప్రాతిపదికన చూస్తే 4.79శాతంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. క్రియాశీలకేసులు కూడా మొత్తం కరోనా బాధితుల్లో కేవలం 0.25శాతం మాత్రమే ఉన్నట్లు ప్రకటించింది. కాగా మంగళవారం నాటికి దేశ వ్యాప్తంగా 208.31 కోట్ల కరోనా టీకాడోసులు వేసినట్లు తేల్చింది. ఇప్పటివరకూ కరోనా పరీక్షలు 88.06 కోట్లవరకూ ఉన్నాయి. ఇక రాష్ట్రాలవారీగాచూస్తే మహారాష్ట్రలో 1189 మందికిసోకి ఒకరుచనిపోతే కేరళలో 758 కేసులునమోదయి ఒక్కరు చనిపోయారు. దక్షిణాది రాష్ట్రాల్లో నిన్నమొన్నటివరకూ కేరళలోనే అత్యధికకేసులు, మరణాలుంటే మంగళవారం నాటికి భారీసంఖ్యలో తగ్గాయి. కర్ణాటకలో 1206 మందికి సోకితే తమిళనాడులో 703 మందికి సోకింది.

ఉత్తరప్రదేశ్‌లో 671మందికి సోకి ఇద్దరుచనిపోగా ఢిల్లీలో 1227 మందికిసోకి ఎనిమిది మంది చనిపోయారు. రాజస్థాన్‌లో 401, గుజరాత్‌లో 290, హర్యానాలో 709 కేసులు నమోదుకాగా పుదుచ్చేరిలో 517 కేసులు నమోద య్యాయి. ఇతరత్రా మిగిలిన రాష్ట్రాల్లో 100 నుంచి 500 లోపే కొత్తకేసులున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ తన బులిటెన్‌లో వివరించింది.

ఇప్పటికే ఢిల్లీ, మహారాష్ట్ర, పంజాబ్‌లలో ఫేస్ మాస్క్ వినియోగించని వారికి రూ.500 వరకూ జరిమానాలు విధిస్తుండటంతో క్రమం తప్పకుండా మాస్క్ వినియో గిస్తున్నారు.



## కరోనా సమాచారం

| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 59.63 కోట్లు |
| మరణాలు-64.57 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 8,813 |
| మరణాలు - 29 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 406 |
| మృతులు -0 |

# సంక్షేమాన్ని 'ఉచితం'తో పోల్చొద్దు



## వైఎస్సార్సీ ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలు అన్నవి ఉచితాలు కావు అని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వి.విజయ సాయిరెడ్డి అన్నారు. వాటిని ఉచితాలతో పోల్చి చూడడం పూర్తిగా తప్పు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉచితాల మీద ఇప్పుడు విమర్శలు వస్తున్నాయని, కానీ సంక్షేమ పథకాలను ఆ కేటగిరీలో చేర్చడం కూడని పని విస్పష్టంగా పేర్కొన్నారు. ప్రజల సొమ్మును ఉచితాలుగా పంచిపెట్టడం ద్వారా భారీ ఆర్థిక నష్టం చేకూరుతుందన్న ప్రధాని నరేంద్రమోడీ ఈ మధ్య పదే పదే చేస్తున్న ప్రకటనల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ తన విధానాన్ని స్పష్టంగా తెలియజేసింది. ఆ పార్టీ పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి సంక్షేమ పథకాలను ఉచితాలుగా ఎలా చూస్తారని ప్రశ్నించారు. ఉచితాలు అంటే ఓ టీవీని, లేక ఫ్రిజ్‌ను ఓ ఇంటికి తాయిలంగా ఇవ్వడంగా ఆయన పేర్కొన్నారు. దానివల్ల ఆ ఇంటికి కొన్నాళ్ళ పాటు ప్రయోజనం సమకూరినా దీర్ఘకాలంగా ఏమీ లబ్ది ఉండదని ఆయన పేర్కొన్నారు. అదే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాల వల్ల పేదల జీవితాల్లో గణనీయమైన మార్పు వస్తోందని ఆయన చెప్పారు. దానివల్ల వారు అన్ని రకాలుగా ప్రగతిబాటన నడచి ఓ నిర్ణీత కాలానికి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తారని వివరించారు. అందువల్ల సంక్షేమం అన్నది దీర్ఘకాలిక ప్రయోజనాలను కలిగించేదే తప్ప నష్టం చేకూర్చేది కానే కాదని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేస్తున్న రైతు భరోసా రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తోందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల ఎనరోల్‌మెంట్ పెరుగుతుందని, వారు రేపటి పౌరులుగా ఉత్తమ విద్యార్థులుగా మారుతారన్నారు. అదే విధంగా ఆరోగ్యం మీద చేసే ఖర్చు కూడా ఎప్పుడూ వృధా కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక ఆంధ్రప్రదేశ్ అప్పుల రాష్ట్రంగా మారుతోందన్న విమర్శలకు విజయసాయిరెడ్డి బదులిస్తూ 2014లో రాష్ట్రం విడిపోయిన నాటికే 1.24 లక్షల కోట్ల అప్పుగా మారిందని వివరించారు. ఉచితాల మీద న్యాయస్థానాల జోక్యం కంటే ప్రజల అవగాహనే ఎక్కు వ ముఖ్యమని విజయసాయిరెడ్డి ≫2

# చదువులు పూర్తయితే వెంటనే ఉపాధి

## ప్రభుత్వ కార్యాచరణ ఉంటుందన్న సిఎం జగన్

## యువతకు నైపుణ్యాభివృద్ధిలో ప్రత్యేక శిక్షణ

## 35 ప్రత్యామ్నాయ ఉపాధి కోర్సులు

**విజయవాడ.ఆగస్టు16,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విద్యార్థులు చదువులు పూర్తయిన వెంటనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో ప్రభుత్వ కార్యాచరణ ఉంటుందనిఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలోను, జాతీయంగాను, అంతర్జాతీయం అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను ప్రభుత్వం విద్యార్థులకు అందించే దిశలో కార్యాచరణ రూపకల్పనకు ఆయన అధికారులకు కీలకాదేశాలు అందజేసారు. అంతే కాకుండా ఆయా నైపుణ్యత రంగాల్లో ప్రావీణ్యత సాధించిన యువకులు రుణ సదుపాయం కల్పించి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటుకు సహకారం అందిస్తోంది. పారిశ్రామిక రంగంలో స్దానికంగా ఉన్న యువతకు 75శాతం అవకాశం కల్పించనున్నది వివిధరంగాల్లో మానవ వనరులను వినియోగించుకునే దిశలో నిర్మాణతకంగా కార్యచరణ చేపట్టామన్నారు. ఏపీ సమాచార, పౌరసంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి జాతీయ అంతర్జాతీయ స్దాయిలో రాణించే దిశలో మన యువతను తీర్చిదిద్దాలని సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారు. స్దానికంగా మానవ వనరుల వినియోగాన్ని అధికంగా వినియోగించడం వలన రాష్ట్రం సాంకేతిక రంగంలో అంతర్జాతీయంగా రాణిస్తుందని సీఎం జగన్ మోహనరెడ్డి అభిప్రాయపడుతున్నారు. అందుకు అనుగుణంగానే ఆయన అధికారులకు కీలకాదేశాలను జారీ చేస్తూ స్కిల్, కమ్యూనికేషన్ టెకి న్క్స్‌కు సంబంధించి చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ప్రత్యేకంగా శిక్షణతీసుకునే పనిలేకుండా, డిగ్రీలో లక్ష్య పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్థి అవసరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వీలు చిక్కుతుందన్నారు. ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటుందన్నారు. ఇందులో భాగంగానే ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యను తీర్చడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ముఖ్యంగా మహిళాసాధికారిత, గ్రామీణ యువతకు స్థానికంగా ఉద్యోగాలందించే మరింత చొరవ చూపడానికి తగ్గ కార్యాచరణలో ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగసమస్యను తీర్చడంపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తామన్నారు. పరిశ్రమల స్దాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్దితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ది దృక పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నూతన పారిశ్రామికవిధానాన్ని ఉపాధి అవకాశాల కల్పన, ప్రాంతాలనడుమ సమతుల్యత,



పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచు కుని రూపొందించా మన్నారు. ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళి కను అమలు చేయనున్నట్లు అధికారులు ≫2

# గుజరాత్‌లో 1026 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు స్వాధీనం

**ముంబయి, ఆగస్టు 16:** గుజరాత్‌నుంచి అందిన సమాచారంతో ముంబయికి చెందిన పోలీసులు భారీ ఎత్తున మెఫెడ్రోన్‌ను స్వాధీనంచేసుకున్నారు. గుజరాత్ ఓడరేవుకు సమీపంలో సుమారు 1026 కోట్ల విలువైన మత్తుపదార్థం ఉన్నట్లు తేలింది. గుజరాత్‌లోని అంకలేశ్వర్‌లో శనివారంనుంచి దాడులు జరిపి 513 కిలోల నిషేధిత మెఫెడ్రాన్‌ను స్వాధీనంచేసుకున్నారు. ఈ మత్తుమందు విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో 1026 కోట్లవరకూ ఉంటుందని అంచనా. అంకలేశ్వర్‌లోని ఒక ఉత్పత్తి యూనిట్‌లోనే వీటిని తయారీచేస్తున్నారు. గిరిరాజ్ దీక్షిత్ అనే కెమిస్ట్రీ పోస్టుగ్రాడ్యుయేట్‌సాయంతో ఈ మత్తును తయారుచేస్తున్నారు. మరో సహ నిందితుడు కూడా ఈ ఖచ్చితమైన ఫార్ములాను ఉపయోగించి మెఫెడ్రోన్‌ను ప్రయోగాలకు సిద్ధం చేసినట్లు తేలింది. ముంబయి నగరపోలీసులు ఇటీవల జరిపిన దాడుల్లో భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్న మెఫెడ్రాన్ ఇదేనని డిప్యూటికమిషనర్ ఎఎన్‌సి దత్తా నల్వాడే తెలిపారు. నలసోపారావద్ద ఈనెలలోనే 700 కిలోల మెఫెడ్రోన్‌ను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే 1218 కిలోల ఈ మత్తుపదార్థాన్ని స్వాధీనంచేసుకున్నారు. 2435 కోట్లవిలువైన ఈ మత్తు ఉత్పత్తిని స్వాధీనంచేసుకున్న పోలీసులు ఏడుగురిని అరెస్టుచేసారు. మార్చినెలలో 200 గ్రాముల మెపెడ్రాన్ స్వాధీనంతో ఈమొత్తం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈకేసులు ఇప్పటివరకూ షంషుల్లా ఓబేదుల్లాఖాన్, అయూబ్ ఇజర్ అహ్మద్‌షేక్, రేష్మా సంజయ్‌కుమార్ చందన్, రియాజ్ అబ్దుల్ ≫2

# ముంపు మండలాల్లో నిత్యం నరకమే

## నిర్వాసితులకు శాపంగా మారిన కాపర్‌డ్యామ్

## పోలవరం బ్యాక్ వాటర్‌పై సర్వేలు జరిగేనా?

## కేంద్ర జోక్యంలేకుంటే ఆర్‌ఆర్ అసాధ్యమే



శబరి కొత్తగూడెంలో వరదలు సృష్టించిన విధ్వంసం దృశ్యం(ఫైల్)

**చింతూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త:** ఎపి ప్రజల జీవనాడి పోలవరం. కాని పోలవరం నిర్మాణంతో ముంపునకు గురవుతున్న ప్రాంతాల ప్రజలకు మాత్రం పోలవరం శాపంగా మారింది. కేంద్రం జోక్యం లేకుంటె ఆర్ అండ్ ఆర్ వచ్చే పరిస్థితి కనుచూపు మేరలో కనిపించే పరిస్థితి లేదు. కాంటూరు లెవల్ పేరుతో ఇక్కడ ప్రజలను నిలువునా ముంచుతున్నారు తప్ప, పోలవరం కోసం త్యాగం చేసిన ప్రజలకు న్యాయం చేయటంతో పాలక ప్రభుత్వాలు ఘోరంగా విఫలం అవుతున్నాయి అనటంలో అతిశయోక్తి కాదు. అడవి తల్లిని నమ్ముకొని, శబరి, గోదావరి పరివాహక ప్రాంతాల్లో స్వేచ్ఛా వాయువులను పీల్చుకుంటు ఉన్నదాంట్లో సర్దుకొని పోతు ప్రశాంతంగా జీవిస్తున్న 3లక్షల మంది జీవితాల్లో పోలవరం చిచ్చుపెట్టింది. గోదావరి వరదలను దశాబ్దాలుగా చూసిన అనుభవం ఉన్నా, కాపర్ డ్యాం బ్యాక్ వాటర్ కారణంగా జరిగిన విధ్వంసం, జరుగుతున్న పరిణామాలు, నిత్యం వెంటాడుతున్న వరద ఇక్కడి ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. గతంకు భిన్నంగా గోదావరి, శబరి నదులు ఎగపోటు, భారీ వర్షాలతో చింతూరు, కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక, వేలేరుపాడు, దేవిపట్నం, కుక్కునూరు మండలాల్లో వందలాది గ్రామాలు జలసమాధి అయ్యాయి. నిర్వాశితులకు నిలువ నీడలేక, నిద్రలేక, కడుపునిండ తిండిలేక గత నెలరోజులుగా ≫2

# నదిలో పడిన జవాన్ల బస్సు

## ఆరుగురు మృతి

## జమ్మూకశ్మీర్‌లో ఘోరం

**శ్రీనగర్, ఆగస్టు 16:** జమ్మూకశ్మీర్‌లో మంగళవారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. పహల్గాంలో 39 మంది టిబిపి జవాన్లు, పోలీసుల్ని తీసుకెళ్తున్న ఓ బస్సు అదుపుతప్పి నదిలో పడిపోయింది. దీంతో అందులో ఉన్న జవాన్లు, పోలీసులకు తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. ఆరుగురు జవాన్లు చనిపోయినట్లు ప్రాథమికంగా సమాచారం అందింది. ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్‌కి (ఐటిబిపి) చెందిన ఓ బస్సు నదిలో పడిన ఘటనలో మంగళవారం కనీసం ఆరుగురు జవాన్లు మృత్యువాతపడినట్లు తెలుస్తోంది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులోనే ఉన్న 30 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన సమయంలో బస్సులో మొత్తం 39 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో 37 మంది ఐటిబిపి, ఇద్దరు జమ్మూకశ్మీర్ పోలీసులు ఉన్నారు. చందన్ వారి జిగ్ మోర్ ఫ్రిస్లాన్ వద్ద బస్సు అదుపు తప్పిపడిపోయినట్లు తెలుస్తోంది. బస్సు ప్రమాద ఘటనలో గాయపడిన 30 మందిని పహల్గామ్‌లో ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వీరిని అనంత్ నాగ్‌లోని ప్రభుత్వ ≫2


కంపెనీ ఉత్పత్తి చేసిన టైర్‌పై సంతకం చేస్తున్న సిఎం జగన్

# రాష్ట్రం టాప్

≫ వివరించారు. ఏటీసీ టైర్ల కంపెనీ కూడా మరో 81 కోట్ల రూపాయలతో రెండో దశ పనులు చేపట్టిందన్నారు. ఎగుమతుల్ని కూడా ప్రోత్సహించేందుకు చూస్తున్నామని, ఇప్పటివరకూ ఆరు పోర్టులుంటే ఈ మూడేళ్ళలో మరో మూడింటిని ఏర్పాటుచేయిస్తున్నామన్నారు. 9 ఫిషింగ్ హార్బర్ల ద్వారా 19. 3 బిలియన్ డార్ల, ఎగుమతుల్ని సాధించగలిగామన్నారు. తీరంలో ప్రతి 50 కి.మీ దూరంలో పోర్టు గాని, హార్బర్ గానీ ఉండేలా చూస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఏపీలో విశాఖ-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు, చెన్నై-బెంగుళూరు కారిడార్లకు మనవద్దే అనుసంధానం ఉందని వివరించారు. పరిశ్రమలన్నీ ఏపీవైపే చూస్తున్నాయని, గతంలో ఎవరికీ తెలియని, ఎవరూ ముందుకురాని, ఎవర్నీ ప్రోత్సహించని విధంగా ఉండేదని, ఇప్పుడు కడప జిల్లా బద్వేలులో సెంచురీ ప్లైవుడ్ కంపెనీ ప్రారంభం కానుందని, శ్రీ సిమెంట్, ఆదిత్యా బిర్లా వంటి వారు గతంలో ముఖ్యమంత్రుల్లో కలవలేదని, ఇప్పుడు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సీఎంతో కలిసి చర్చించారని గుర్తు చేశారు. వారు తమ ప్రతిపాదనల్ని సీఎం దృష్టికి తీసుకువచ్చారన్నారు. విశాఖలో వచ్చే నెలల్లో ఆదానీ డేటా సెంటర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తామన్నారు. రాష్ట్రం పారి శ్రామికీకరణ దిశగా అడుగులు వేయాలంటే ప్రభుత్వానికి, కలెక్టర్లు, మంత్రులకు అన్ని వర్గాలూ సహకరించాలని కోరారు. గడచిన మూడేళ్ళలో రూ.1463 కోట్ల మొత్తాన్ని ఎంఎస్ఎంఈలకు ఇచ్చామన్నారు. ఎగుమతుల విషయంలోనూ ప్రగతిసాధిం చామని, మూడు పోర్టులు ఏపీలో కార్యకలా పాలు ప్రారంభిస్తే ఏపీ నుంచే 10శాతం ఎగుమతులు తీసుకొచ్చే విధంగా అడుగులు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని జగన్ పేర్కొన్నారు. పారిశ్రామిక వేత్తలకు తాము కూడా అండగా ఉంటామన్నారు. చిన్న చిన్న సమస్య లుంటే తక్షణమే పరిష్కరించుకోవాలన్నారు. 15 నెలల్లోనే ఏటీసీ టైర్ల కంపెనీ ఉత్పత్తిని ప్రారం భించడం అభినందనీయమని జగన్ కొనియా డారు. కంపెనీ ప్రతినిధులు కూడా తాము సాధిం చిన విజయాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. రెండో దశ పనులు ఆగస్టు నాటికి పూర్తి అవుతా యని కంపెనీ ప్రతినిధులు వివరించారు. కార్య క్రమంలో డిప్యూటీ సీఎంలు బూడి ముత్యాల నాయుడు, రాజన్న దొర, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్, ఎంపీలు సత్యవతి, ఎంవివి సత్యనారాయణ, యలమం చిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు, పలువురు ఉన్న తాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నదిలో పడిన జవాన్ల బస్సు

≫ వైద్య కళాశాలకి మెరుగైన వైద్యం కోసం పంపారు. స్వల్పగాయాలతో మరో ముగ్గురు పహల్గామ్‌లోని సబ్ డిస్ట్రిక్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వర్షాకాలం కావడం, కొండల మధ్య నుంచి సాగుతున్న ప్రయాణంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు సమాచారం.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:16/08/22

DAY - SINGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 541721
2nd Prize Rs.7000/- 47527
3rd Prize Rs.3500/-
06688 08465 16533 29200 31954
47104 58054 82334 83798 87442
4th Prize Rs.200/-
0678 3199 3351 4770 5798 6392 7149
8640 8943 9392
5th Prize Rs.100/-
0000 0628 0724 1225 1741 3362 3632
4739 5133 9250
6th Prize Rs.50/-
0008 2234 3347 4662 6217 7498 9089
0288 2415 3393 4698 6299 7508 9108
0462 2448 3490 4882 6310 7554 9264
0754 2477 3525 4990 6368 7712 9304
0764 2589 3757 5088 6387 7879 9440
0860 2638 3764 5268 6406 7978 9567
1046 2905 3791 5317 6764 8121 9572
1252 2909 4091 5328 6789 8528 9793
1396 2929 4189 5449 6959 8529 9831
1497 2960 4260 5604 7113 8535 9886
1798 3053 4270 5731 7118 8584
1815 3174 4274 5987 7132 8604
1931 3228 4407 6000 7191 8620
1969 3323 4410 6156 7203 8885
2116 3346 4635 6184 7383 8978

DAY - KUIL SERIES Dr No:148
1st Prize Rs.100000/- 625749
2nd Prize Rs.7000/- 34648
3rd Prize Rs.3500/-
07913 17807 32765 39514 46946
71878 74235 86898 94391 94414
4th Prize Rs.200/-
0085 0241 0623 1474 3283 6548 7136
8431 8639 9904
5th Prize Rs.100/-
0209 1257 1401 1805 3850 4429 6755
7385 8225 8803
6th Prize Rs.50/-
0132 1203 2079 3703 5813 7409 8819
0158 1249 2154 3785 5839 7494 8902
0327 1282 2319 3816 5910 7515 8954
0331 1318 2381 4015 6180 7632 9155
0416 1412 2505 4021 6436 7635 9257
0565 1462 2738 4494 6751 7685 9525
0689 1502 2766 4502 6945 7980 9717
0790 1806 2806 4540 7036 8069 9860
0889 1816 2961 4944 7063 8110 9910
0905 1885 3030 4946 7106 8446 9991
0916 1894 3048 5234 7127 8510
1053 1906 3100 5549 7180 8533
1109 1992 3281 5618 7207 8583
1123 2008 3419 5686 7258 8707
1131 2049 3513 5759 7359 8759

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:16/08/22

DAY - ROSA SERIES Dr No:148
1st Prize Rs.100000/- 857572
2nd Prize Rs.7000/- 24477
3rd Prize Rs.3500/-
27760 32173 51665 63489 77191
86908 86942 87395 90279 95452
4th Prize Rs.200/-
0740 1510 1563 3087 4989 5124 5387
6960 9232 9456
5th Prize Rs.100/-
0666 1134 2678 3671 3684 5759 7872
9142 9382 9870
6th Prize Rs.50/-
0027 1153 3650 5479 6585 8088 9536
0077 1459 3832 5489 6638 8170 9539
0087 1649 3902 5499 6670 8172 9634
0088 1854 3965 5641 7043 8357 9659
0108 2131 3969 5795 7281 8421 9721
0121 2308 3991 5799 7329 8717 9773
0196 2342 4224 5864 7403 8742 9801
0276 2382 4292 6014 7404 8972 9805
0335 2571 4368 6016 7473 9217 9815
0368 2858 4705 6338 7479 9220 9822
0397 2921 4950 6371 7589 9224
0474 2943 5088 6383 7666 9395
0693 3214 5245 6393 7755 9434
0745 3556 5281 6400 7823 9465
1027 3606 5369 6547 8026 9488

DAY - DEER SERIES Dr No:148
1st Prize Rs.100000/- 173318
2nd Prize Rs.7000/- 41154
3rd Prize Rs.3500/-
30409 32257 39748 43244 60271
67013 70231 78493 82587 92742
4th Prize Rs.200/-
0594 1408 1665 4087 4164 4747 6123
6365 9070 9935
5th Prize Rs.100/-
0657 1734 1745 1796 2143 5507 5638
7360 7846 7934
6th Prize Rs.50/-
0301 3193 4320 5909 7031 7835 9688
0312 3262 4524 6087 7094 7945 9696
0351 3293 4806 6285 7118 8012 9767
0737 3464 4896 6298 7128 8220 9814
0740 3548 4956 6305 7190 8255 9832
0967 3605 5051 6477 7204 8265 9853
1531 3697 5202 6565 7231 8300 9862
1574 3733 5213 6649 7318 8491 9903
1828 3843 5411 6669 7493 8916 9987
2083 3922 5487 6707 7539 8942 9991
2098 3940 5561 6746 7540 8950
2177 4192 5577 6805 7543 8971
2406 4224 5586 6945 7571 9056
2893 4236 5587 6970 7655 9106
2902 4262 5630 6984 7801 9424

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:16/08/22

DAY - THANGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 476536
2nd Prize Rs.7000/- 23976
3rd Prize Rs.3500/-
08216 16849 20280 30896 32063
33566 44224 47326 76588 85237
4th Prize Rs.200/-
1657 2081 2585 3058 4193 4526 4915
5872 6289 8286
5th Prize Rs.100/-
1255 1336 1887 2882 3206 3765 5376
6581 6603 7496
6th Prize Rs.50/-
0028 1221 2513 3778 5742 7043 8869
0034 1299 2825 3832 5799 7266 8883
0115 1342 3031 3877 5826 7304 9275
0183 1399 3065 3988 5861 7316 9320
0250 1745 3124 4175 5880 7321 9528
0360 1748 3157 4199 5884 7383 9694
0589 1838 3188 4400 5984 7444 9723
0595 2058 3260 4684 6094 7467 9734
0660 2066 3273 4760 6117 7616 9867
0664 2111 3281 5165 6229 7823 9962
0684 2139 3360 5255 6494 7975
0978 2196 3439 5410 6570 8006
1026 2411 3473 5418 6647 8269
1054 2435 3609 5441 6698 8342
1079 2496 3683 5544 7011 8473

DAY - VAIRAM SERIES Dr No:7
1st Prize Rs.50000/- 568683
2nd Prize Rs.7000/- 00574
3rd Prize Rs.3500/-
05739 22067 37870 41764 58744
83742 88012 91937 92519 93364
4th Prize Rs.200/-
0057 1954 2603 2614 2751 3560 7635
7816 8218 9701
5th Prize Rs.100/-
0225 2949 3852 5203 7732 7938 8258
9023 9623 9629
6th Prize Rs.50/-
0419 1415 3200 3952 5253 7034 8342
0431 1449 3229 3985 5409 7065 8386
0520 1653 3311 4287 5488 7139 8588
0548 1728 3340 4385 5623 7156 8592
0650 1844 3349 4487 5677 7246 8711
0797 1890 3358 4520 5788 7365 9095
0843 1950 3465 4631 5892 7392 9165
0846 2235 3616 4667 5896 7430 9209
0950 2299 3630 4733 6025 7799 9487
1006 2779 3705 4820 6126 7865 9769
1036 2913 3713 4852 6419 7922
1109 2938 3751 4879 6468 7945
1130 3034 3851 4925 6584 7949
1199 3070 3861 5178 6961 7959
1379 3157 3917 5213 7003 8157

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:16/08/22

DAY - NALLANERAM SERIES Dr No:148
1st Prize Rs.50000/- 164786
2nd Prize Rs.7000/- 56411
3rd Prize Rs.3500/-
02838 13869 15779 20351 35017
41329 53798 57635 63709 65777
4th Prize Rs.200/-
1821 3480 5371 5519 6844 7274 8285
8865 9507 9659
5th Prize Rs.100/-
2440 2887 3824 4063 4197 4536 5101
5277 5348 9384
6th Prize Rs.50/-
0286 1762 3278 4463 6642 7899 9037
0361 1919 3325 4765 6832 8075 9153
0658 1970 3344 4862 6892 8076 9210
0824 2000 3594 4969 6899 8179 9251
0853 2122 3621 5000 6929 8191 9373
0858 2175 3636 5132 6984 8239 9478
1105 2197 3730 5356 7047 8278 9528
1131 2225 3761 5425 7323 8299 9606
1173 2403 3942 5450 7353 8483 9883
1196 2890 3946 5525 7374 8628 9993
1293 2998 4024 6324 7401 8644
1322 3083 4053 6328 7578 8708
1387 3102 4156 6347 7586 8841
1480 3132 4219 6466 7653 8907
1561 3276 4373 6549 7776 8952

DAY - MANI SERIES Dr No:7
1st Prize Rs.50000/- 234380
2nd Prize Rs.7000/- 04199
3rd Prize Rs.3500/-
04291 30334 40197 40762 44166
55919 67516 80691 82141 98095
4th Prize Rs.200/-
1411 1462 1737 2162 2413 5468 6195
7137 8402 8989
5th Prize Rs.100/-
0377 0447 1350 1402 1605 2806 3001
6017 6905 9221
6th Prize Rs.50/-
0032 1073 3059 4637 6309 8001 9381
0035 1487 3094 4654 6317 8025 9690
0106 1743 3234 4925 6379 8218 9707
0155 1864 3440 5034 6393 8257 9732
0349 1882 3606 5186 6483 8317 9747
0387 1962 3681 5253 6487 8329 9872
0427 2087 3736 5306 6873 8370 9895
0464 2257 3778 5311 6981 8491 9902
0497 2352 3961 5391 7037 8512 9933
0539 2514 3975 5505 7073 8549 9954
0680 2652 3996 5660 7326 8923
0789 2765 4071 5733 7550 8968
0880 2805 4336 5808 7658 9001
1006 2816 4426 5993 7845 9017
1053 2998 4454 6226 7894 9268

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:16/08/22

DAY - KUMARAN SERIES Dr No:148
1st Prize Rs.50000/- 375427
2nd Prize Rs.7000/- 57309
3rd Prize Rs.3500/-
05876 07654 12973 15080 17091
28525 37501 65927 89604 91162
4th Prize Rs.200/-
1373 1470 2514 2538 5022 5728 6100
6198 6690 7876
5th Prize Rs.100/-
0269 2413 2493 2737 4370 4824 5428
5578 8265 8484
6th Prize Rs.50/-
0220 1906 3831 4499 6169 7621 9069
0307 2189 3838 4510 6252 7655 9132
0376 2350 3842 4684 6342 7813 9204
0653 2357 3843 4733 6510 7828 9384
0799 2412 3856 4811 6547 7938 9698
1161 2492 3872 4905 6554 7953 9754
1201 2585 3897 4997 6604 7973 9802
1239 2637 4042 5161 6637 8028 9854
1365 3093 4140 5219 6651 8108 9898
1411 3128 4187 5240 6809 8205 9963
1414 3213 4247 5243 6829 8224
1485 3245 4256 5442 6955 8318
1572 3425 4302 5508 7115 8483
1611 3698 4304 5698 7200 8668
1896 3793 4382 5960 7554 8857

DAY - VISHNU SERIES Dr No:148
1st Prize Rs.50000/- 563161
2nd Prize Rs.7000/- 42920
3rd Prize Rs.3500/-
06218 06586 25414 30887 45576
49984 64018 86656 89376 91743
4th Prize Rs.200/-
1502 1567 2621 3354 4201 4716 6084
6597 9310 9350
5th Prize Rs.100/-
2725 3332 3643 3863 4130 5078 5319
8886 8888 9274
6th Prize Rs.50/-
0014 1111 2738 3805 5188 6844 9136
0039 1262 2781 3909 5390 7601 9206
0159 1267 2845 3974 5635 7608 9333
0223 1351 2983 3980 5732 7688 9511
0337 1568 3115 4111 5773 8012 9567
0426 1620 3169 4151 5798 8050 9665
0489 1876 3197 4260 5799 8137 9672
0529 1883 3226 4261 5897 8173 9790
0546 2144 3232 4335 6092 8212 9820
0576 2252 3244 4474 6239 8393 9993
0710 2349 3299 4764 6271 8598
0718 2455 3324 4779 6402 8845
0859 2574 3666 4804 6475 8850
0873 2660 3737 4940 6595 8941
0924 2670 3753 5051 6658 9092

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:16/08/22

SWARNALAXMI SERIES Dr No:148
1st Prize Rs.50000/- 672624
2nd Prize Rs.7000/- 15114
3rd Prize Rs.3500/-
15516 26358 37221 37906 48626
59830 61426 72834 83325 94532
4th Prize Rs.200/-
0500 1655 3521 4516 5750 6835 7131
7531 7977 8214
5th Prize Rs.100/-
0132 0349 2378 3417 4342 6392 7505
8742 9000 9929
6th Prize Rs.50/-
0044 1575 2604 3770 5257 6715 8640
0158 1666 2693 4002 5385 6938 9099
0197 1669 2779 4231 5398 7023 9147
0221 1686 2882 4265 5431 7162 9221
0225 1702 2909 4270 5455 7196 9442
0318 1829 3077 4363 5550 7637 9473
0498 1902 3148 4593 5780 7767 9506
0560 2024 3201 4608 5874 7773 9713
0984 2081 3358 4629 5891 7870 9796
1030 2203 3361 4748 5972 7872 9954
1218 2206 3397 4824 6249 8388
1222 2243 3467 4866 6279 8391
1323 2274 3687 5020 6403 8421
1390 2464 3726 5097 6421 8432
1443 2579 3769 5113 6661 8587

DAY - LION SERIES Dr No:7
1st Prize Rs.50000/- 719146
2nd Prize Rs.7000/- 82726
3rd Prize Rs.3500/-
14699 14955 25615 36112 47678
58334 69236 71442 82319 93640
4th Prize Rs.200/-
0041 0401 3703 3825 4063 4935 4949
6319 7429 8597
5th Prize Rs.100/-
0141 2031 4155 4498 5257 5802 6114
7448 7561 8358
6th Prize Rs.50/-
0287 1986 3339 4339 5109 6821 8724
0360 2275 3378 4350 5331 7001 8772
0505 2327 3513 4358 5376 7018 8793
0585 2330 3590 4424 5836 7192 8843
0677 2333 3733 4445 5932 7217 8867
0895 2583 3775 4461 6056 7322 9180
0929 2671 3848 4514 6072 7572 9313
0967 2790 3863 4588 6194 7658 9564
0991 2818 3902 4689 6283 7894 9713
1112 2880 3981 4706 6386 7922 9742
1144 2923 4172 4734 6435 7934
1152 2974 4205 4740 6612 7982
1522 3085 4225 5022 6638 8223
1612 3127 4254 5071 6655 8400
1695 3238 4284 5107 6740 8591

# వెంటనే ఉపాధి

≫ సీఎం జగన్‌కు తెలిపారు. మౌలిక సదుపాయాలు, నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు, పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం, అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం., వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు సీఎం జగన్‌కు చెప్పారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ మానవ వనరులను, పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒక నిర్దిష్ట కార్యచరణ ఉండాలన్నారు. సిల్క్ డెవలప్‌మెంట్ కళాశాలల కోసం ఇప్పటి వరకు 20స్థలాలను గుర్తించినట్లు సీఎం జగన్మోహనరెడ్డికి అధికారులు వివరించారు. వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ్యప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు. ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నయ ఉపాధి కోర్సులు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. మొత్తంగా 162 కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్, 35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు. పరిశ్రమల అవసరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధికారులు తెలిపారు. పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు.

పార్లమెంటు నియోజకవర్గంలో ఒక నైపుణ్యాభివృద్ధి. కళాశాల ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయదలిచిన 30కి పైగా కళాశాలల నిర్మాణం సత్వరం జరగాలి. అనుకున్న సమయానికి ఇవి అందుబాటులోకి రావాలన్నారు. ఇందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను రూపకల్పనను పూర్తి చేయాలన్నారు. కళాశాల విద్యను పూర్తి చేసుకుని వచ్చే ప్రతి విద్యార్థికి ఆ వెనువెంటనే ఉద్యోగమో, ఉపాధి అవకాశమో కల్పించాలన్నది ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు, ఇందుకు అనుగుణంగా నైపుణా భివృద్ధి కళాశాలల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.

# సంక్షేమాన్ని 'ఉచితం'తో పోల్చొద్దు

≫అన్నారు. ప్రజలే ఏ ప్రభుత్వాన్ని అయినా కొనసాగించడానికి, దించడానికి నిర్ణయించే అసలైన న్యాయ నిర్ణేతలు అని ఆయన వివరించారు. చట్టాలు రాజ్యాంగానికి అనుగుణంగా ఉన్నాయా? లేవా? అన్నది మాత్రం కోర్టులు చూడాల్సి వుంటోందని విజయసాయిరెడ్డి చెప్పారు. ఇదిలా వుండగా రాష్ట్రాలు అప్పులు మితిమీరి చేస్తున్నాయన్న వాదనను ఆయన కొట్టిపారేశారు. రాష్ట్రాలు కొన్ని నిబంధనలకు లోబడి మాత్రమే అప్పులు తేగలవని చెప్పారు. ఫిజికల్ రెస్పాన్స్ బిలిటీ అంటే బడ్జెట్ మేనేజ్‌మెంట్ యాక్ట్‌ను అనుసరించి మాత్రమే రాష్ట్రాలు అప్పులు చేయగలవని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఒక దేశంగాఉన్న శ్రీలంకతో రాష్ట్రాలను పోల్చడం చాలా తప్పుడు విధానమని విజయసాయిరెడ్డి వివరించారు. ఇక కేంద్రం కూడా అప్పులు చేస్తోందని ఆయన చెబుతూ, స్థూల జాతీయ ఆదాయంలో ఏకంగా అరవై శాతం పైగా అప్పులు చేసిన కేంద్రం విషయం కూడా ఇక్కడ చర్చించాల్సిన అంశమేనన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

≫ ఘడ్ ప్రాంతంలోనూ గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని చెప్పారు. ఒడిశా తీరాన్ని ఆనుకుని ఉన్న బంగాళాఖాతంలో రాగల 24 గంటల్లో సాగరం అల్లకల్లోలంగా ఉంటుందని అధికారులు వివరించారు. అల్పపీడనం ప్రభావం వల్ల పశ్చిమబెంగాల్, ఒడిశా, జార్ఖండ్, ఛత్తీస్ ఘడ్, మధ్యప్రదేశ్ ప్రాంతాల్లో 18వ తేదీ నుంచి 19వ తేదీ వరకూ అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అధికారులు వివరించారు. అప్పపీడన ప్రభావం వల్ల సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళరాదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.


**ప్రమాదస్థాయిలో ప్రవహిస్తున్న నదులు:** భారీవర్షాలు కురుస్తుండటంతో జునాఘడ్ బ్లాకులోని హాతి నది వరద నీటితో పొంగి ప్రవహిస్తోంది. భారీవర్షాలు, వరదల నేపథ్యంలో ఒడిశా చీఫ్ సెక్రటరీ సురేష్ మహాపాత్ర మంగళవారం అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. హారాకుండ్ డ్యామ్ స్లూయిస్ గేట్లు మూసివేయాలని చీఫ్ సెక్రటరీ ఆదేశించారు. మహానది కూడా వరద నీటితో పొంగి ప్రవహిస్తోంది. మహానది వరద నీటితో మా భట్టరికా దేవాలయం మునిగిపోవడంతో అధికారులు 144 సెక్షన్ విధించారు. మహానది ప్రమాద స్థాయిలో ప్రవహిస్తోంది. ఒడిశా రాష్ట్రంలో 43 ప్రాంతాల్లో 200 మిల్లీమీటర్ల వర్షం పాతం నమోదవడంతో పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

## మాదక ద్రవ్యాలు స్వాధీనం

≫ సత్తార్ మీనన్, ప్రేమ్‌ప్రకాష్ పరస్‌నాథ్‌సింగ్; కిరణ్‌పవార్‌లను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. సింథటిక్ సైకోట్రోఫిక్ ఉత్పత్తిగా మత్తును ఉత్తేజపరిచేశక్తిగా మెఫెడ్రోన్‌ను గుర్తించడంతో ఎన్‌డిపిసి చట్టంపరిధిలో ఈ ఉత్పత్తిపై నిషేధం విధించారు.

# తెలంగాణలో కొత్తగా 406 పాజిటీవ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు16:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరు గుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 406కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,29,873పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 27,348మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,70,43,665 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,22,667మంది కోలుకోగా (99.13శాతం) మంగళవారం 494మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 3095కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 177 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో1, భద్రాద్రి కొత్తగూడెంలో3, జగిత్యాలలో5, జనగామ్‌లో5, జయశంకర్ భూపాలపల్లిలో2, జోగులాంబ గద్వాలలో2, కామారెడ్డిలో6, కరీంనగర్‌లో11, ఖమ్మంలో10, కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో2, మహబూబ్‌నగర్‌లో14, మహబూబాబాద్‌లో2, మంచిర్యాలలో6, మెదక్‌లో9, మేడ్చల్ మల్కాజిగిరిలో32, ములుగులో0, నాగర్‌కర్నూలులో 3, నల్లగొండలో18, నారాయణ్‌పేటలో0, నిర్మల్‌లో0, నిజామాబాద్‌లో8, పెద్దపల్లిలో13, రాజన్నసిరిసిల్లలో7, రంగారెడ్డిలో27, సంగారెడ్డిలో5, సిద్దిపేటలో6, సూర్యాపేటలో5, వికారాబాద్‌లో2, వనపర్తిలో1, వరంగల్ రూరల్‌లో3, హన్మకొండలో 5, యాదాద్రి భువనగిరిలో16 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.


వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని ఆయన సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ


చింతూరు మండల కేంద్రం నీటమునిగిన దృశ్యం(ఫైల్)

# ముంపు మండలాల్లో నిత్యం నరకమే

≫ అవస్థలు పడుతుంటె మళ్ళి గోదావరికి వరదరావటంతో ముంపు మండలాల ప్రజల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం నీడనిచ్చిన ఇంటిని, సాకిన గ్రామానికి , సర్వాన్ని వదిలి వెళ్ళటానికి సిద్ధమైన నిర్వాశితులకు మానవతా దృక్పదంతో న్యాయం చేయాల్సింది పోయి తప్పుడు సర్వేలతో నిండా ముంచి నిలువ నీడలేకుండా చేసి ఇక్కడ నుంచి ఎవరికి వారే తరలిపోయేలా(పొమ్మనలేక పొగపెట్టం అన్నట్టు ) చేయాలి అన్నదే లక్ష్యంగా జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. కాంటూరు పాయింట్ పేరుతో చేసిన సర్వేలు తప్పుల తడక. ప్రజల వత్తిడి మేరకు చేపట్టిన లీడార్ సర్వే కొంతవరకు న్యాయం చేసింది అనే చెప్పాలి. కాని బ్యాక్ వాటర్ కారణంగా ముంపుకు గురవుతున్న గ్రామాలపై కూడా ప్రత్యేక సర్వే చేపట్టి తక్షణం పోలవరం నిర్మాణం కారణంగా ముంపునకు గురవుతున్న అన్ని గ్రామాల ప్రజలకు ఆర్‌అండ్‌ఆర్ ఇచ్చి సాగనపటం ప్రభుత్వాల ముందు ఉన్న తక్షణ కర్తవ్యం. కాని ఆ దిశగా అడుగులు మాత్రం పడటం లేదు. కేవలం 41.15కాంటూరు వరకు ఉన్నా గ్రామాలకు మాత్రమే ఆర్ అండ్ ఆర్ ఇస్తామని, మిగిలిన గ్రామాలకు కేంద్రం ఇస్తె మాత్రమే ఇవ్వగలం తప్ప , రూ॥20వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించే స్థితిలో లేదని గత నెల 27న చింతూరు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారు. భద్రాచలం వద్ద గోదావరికి 72అడుగుల వరద వస్తె ఎటపాక నుంచి కూనవరం, వి. ఆర్. పురం, చింతూరు, దేవిపట్నం, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని వందల గ్రామాలు నీటమునిగాయి. ఇక్కడి ప్రజలకు న్యాయం జరగాలి అంటె కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరం అనేది ఇక్కడి ప్రజలకు అర్థం అయ్యింది. ఇక అసలు వాస్తవాల్లోకి వస్తె గత 15 సంవత్సరాలుగా రాజకీయ పార్టీలకు ఎన్నికల్లో పోలవరం ప్రచార ఆయుధంగా మారుతుందె తప్ప , అటు నిర్మాణం వల్ల లబ్ధిపొందెవారికి గాని, నిర్మాణం వల్ల నష్టపోయేవారికి గాని న్యాయం జరిగిన దాఖలాలు కనిపించటం లేదు. ఎన్నికల ముందు నిర్వాశితులకు అండగా ఉంటామని హామి ఇస్తున్న పాలకులు అధికారంలోకి రాగానే నిర్వాశితుల గోడు పట్టించుకున్న నాధుడు లేదు. ప్రాజెక్టు నిర్మాణానికి ముందు నిర్వాశిత ప్రజలకు పరిహారం, పునరావాసం కల్పించాల్సిన ప్రభుత్వాలు 15సం॥లుగా పూర్తి స్థాయిలో సర్వేలే చేపట్టలేకపోయారు అంటె పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. 1986లో గోదావరి నదికి వచ్చిన వరదల్లో భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 75.6అడుగులు అప్పుడు జరిగిన నష్టం కంటె ఈఏడాది జూలైలో వచ్చిన వరదలకు భద్రాచలం వద్ద 72 అడుగులు మాత్రమే. విధ్వంసం మాత్రం 1986 కంటె వేల రేట్లు ఎక్కువగా జరిగింది. దానికి కారణం పోలవరం కాపర్‌డ్యాం బ్యాక్ వాటర్. గత నెల 10 నుంచి నేటి వరకు(జూలై10 నుంచి అగస్టు17 వరకు) ముంపు మండలాల్లో ఎక్కడా పూర్తి స్థాయిలో వరద తగ్గలేదు. దాంతో వేల కుటుంబాలు నిలువ నీడలేక తల్లడిల్లుతున్నాయి. పోలవరం కాపర్‌డ్యాం వల్ల చింతూరు, ఎటపాక, కూనవరం, వి. ఆర్. పురం, వేలేరుపాడు, కుక్కునూరు, దేవిపట్నం మండలాల్లో వందల గ్రామాలు నీటమునిగాయి. ప్రజలు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురయ్యే 373 గ్రామాలను పునరావాస కాలనీలకు తరలించాల్సి ఉండగా 2022జూలై నాటికి తరలించిన గ్రామాల సంఖ్య కేవలం 27 మాత్రమే. 15సం॥లుగా కేవలం 27 గ్రామాలను తరలిస్తె మిగిలిన గ్రామాల పరిస్థితి ఎంటి. ఇంకా ముంపు గ్రామాల సంఖ్య పెరిగే ఛాన్స్ ఉంది. పునరావాస కాలనీల కోసం నిర్మించిన కాలనీలు సైతం నీటమునిగాయి అంటె వీళ్ళ ముంపు లెక్కలు తప్పుడు తడక అని చెప్పాల్సిందే. పునరావాసం కోసం ఎటపాక మండలం రాయనపేటలో నిర్మించిన పునరావా కాలని మునిగిపోయింది. అలాగే కుక్కునూరు మండలంలోని కివ్వాక, దామరచర్ల, వుప్పేరు గ్రామాల్లో ఉన్న నిర్వాశిత గ్రామాలు మునిగిపోయాయి అంటె తప్పెవరిది. పునరావాల కాలనీలే మునిగిపోతుంటె ముంపు గ్రామాల సర్వేలు కంటితుడుపులాంటివి అని స్పష్టం అవుతుంది. పోలవరం వద్ద 45.72మీటర్ల స్థాయిలో నీళ్ళునెలబెడితె మునగాల్సిన గ్రామాలు నీరు నిలపకుండానే మునిగిపోయాయి. మొన్నటి వరదలకు పోలవరం స్పిల్‌వే వద్ద 36.545మీటర్లు, ఎగువ కాపర్‌డ్యాం వద్ద 36.890మీటర్ల మేర గర్ష్ఠి స్థాయిలో నీటిమట్టం రికార్డు అయ్యింది. రెండో దశలో ఉన్న ముంపు గ్రామాలు సైతం పూర్తిగా నీటమునిగిపోయి భాధితులు కట్టుబట్టలతో మిగిలిపోయారు. కూనవరం మండలంలో అన్ని రెవెన్యూ గ్రామాలు మునిగిపోయాయి. కూనవరం మండలంలో ఒక్కగ్రామం తప్ప మిగిలిన గ్రామాలు అన్ని 45.72 కాంటూరులో ఉన్నవే మరి దీన్ని ఎమనాలి. ఇలా కుక్కునూరు మండలంలో 84 గ్రామాలకు గాను 76 గ్రామాలు మునిగిపోయాయి. మొదటి కాంటూరులో ఉన్నది 8గ్రామాలు మాత్రమే. వేలేరుపాడు మండలంలో సైతం 14 రెవెన్యూ గ్రామాలు మునిగిపోయాయి. 41.15 కాంటూరులో ఆరుగ్రామాలే ఉన్నాయి. మిరి మిగిలిన గ్రామాల పరిస్థితి ఆగమ్యగోచరమేనా. చింతూరు మండల కేంద్రంతో పాటు సుమారు 34 గ్రామాలు నీటమునిగి పోయాయి. చింతూరు కూడా 45.72కాంటూరు లోనే ఉందట. మరి పరిస్థితి ఇది. కాంటూరు లెవల్స్ పై ఇంకా ఇక్కడ ప్రజలకు అవగాహన రాలేదు. పోలవరం ప్రాజెక్టు వద్ద 41.15మీటర్ల ఎత్తున నీరు నిలబడితె నీట మునిగే గ్రామాలు 41.15కాంటూరులో ఉన్నట్టు, అదే 45.72మీటర్ల ఎత్తుకు నీరు నిలబెడితె మునిగే గ్రామాలు 45.72 కాంటూరులో ఉన్నట్టు. ప్రాజెక్టు బెసెమెంట్ లెవల్ సుమారు 25మీటర్లు. ఆ స్థాయికి 365 రోజులు నీళ్ళు నిలబడే ఉంటాయి. అక్కడ నుండి గేట్లు అమర్చి ఉంటాయి. పరిస్థితిని బట్టి నీటి అవసరాలను బట్టి గేట్లు ఆపరేట్ చేస్తారు. ఇది అసలు విషయం. ఈ లెక్కన జూలై వరదలకు మునిగిన గ్రామాలు ఏఏ కాంటూరుల్లో ఉన్నాయో అధికారులే తేల్చాలి. అందుకోసం పోలవరం బ్యాక్ వాటర్ ముంపుపై సర్వే నిర్వహించాలి. తద్వారా అన్ని గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలి. పోలవరంలో ప్రధాన ఆనకట్టె పూర్తి కాలేదు. విధ్వంసం ఇలా ఉంటె ముంపు గ్రామాల పరిస్థితి ఎంటి అనేది ఇక్కడ ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేస్తుంది. ఈ ఎడాది వరదల కారణంగా ముంపు మండలాల్లో 5శాతం కూడా వ్యవసాయం జరిగే పరిస్థితి లేదు. దాంతో రోజువారి కూలీ కూడా దొరకని పరిస్థితి. ఇలాంటి పరిస్థితి ఇక్కడి ప్రజలకు మొదటిసారి ఎదురైంది. దాంతో ముంపు మండలాల్లోని ప్రజల్లో అందరిని ఆందోళనకు గురిచేస్తున్న అంశం. పోలవరం. జూలై వరదలకు కాకావికలమైన వరద భాధితులు అలసనొలసి , వరదనీటిలో అనేక చోట్ల ఆందోళనకు దిగారు. అయిన పట్టించుకున్న దాఖలాలు బహు అరుదు. ఇప్పటికైనా పాలకుల్లో మార్పు వచ్చి మానవతా దృక్పదంతో ముంపు ప్రజలకు ఆర్‌అండ్‌ఆర్ ఇచ్చి త్యాగధునులుగా భావించి ఆదుకోవాలి తప్ప మీరు మునిగి పోండి మాకు అవసరం లేదు అన్నట్టు వ్యవహరిస్తె మాత్రం లక్షల మంది నిర్వాశితుల ఉసురు పోసుకుంటారు. మరోసారి ఈ ప్రాంత ప్రజలు పోలవరంకు వ్యతిరేకంగా పోరాడకుండా వీరికి జరిగిన నష్టాన్ని పూడ్చటానికి ముంపు గ్రామాలన్నింటికి ఆర్ అండ్ ఆర్ ఇచ్చి న్యాయం చేయాలని కోరుకుంటూ ఈ కథనం.

## వారం - వర్జ్యం

**17-8-2022 బుధవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
షష్ఠి రా.11-31; అశ్విని రా.1-53
వర్జ్యం రా.9-47 ల 11-25
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలు. విద్యార్థులకు సానుకూలంగా ఉంటుంది.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన సమాచారం తెలుస్తుంది.

**మిథునం:** విదేశీ ప్రయాణ ఆలోచనలు చేస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. స్త్రీలకు బాగుంటుంది. చర్చలు వాయిదా.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. చిరు ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కన్య:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. శత్రువులు మిత్రులుగా మారతారు.

**వృశ్చికం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. వ్యాపారులకు సామాన్యం.

**ధనుస్సు:** ప్రతికూలతలు ఉంటాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. గృహ యోగం.

**మకరం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**కుంభం:** ఆలోచనలు ఫలిస్తాయి. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**మీనం:** భూ వివాదాలు తీరుతాయి. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నిముషం ఆలస్యమైతే ఆబ్సెంట్!

- ఆ రోజుకు సెలవు పెట్టుకోవాల్సిందే
- సిమ్స్-ఏపి యాప్‌ను ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలి
- ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది హాజరుకు కొత్త విధానం
- వ్యతిరేకిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు



మొబైల్ యాప్‌లో హాజరు వేయడానికి కుస్తీ పడుతున్న అనంతపురం కెకె కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల టీచర్లు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** నిముషం ఆలస్యం అయితే అనుమతించేది లేదు. ఈ నిబంధన వివిధ పోటీ పరీక్షల సమయంలో వింటాం. నీట్, జేఈఈ,ఎంసెట్ లాంటి పోటీ పరీక్షల్లో తరచూ చూస్తాం. ఇప్పుడిది ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయులకూ వర్తించనుంది. ఒక్క నిమిషం ఆలస్యమైనా ఆటోమేటిక్‌గా ఆబ్సెంట్ వేసే కొత్త విధానాన్ని పాఠశాల విద్యాశాఖ తీసుకొచ్చింది. ఈ విధానం మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 4 వేలకు పైగా పాఠశాలున్నాయి. ఇందులో దాదాపు 19 వేల మంది ఉపాధ్యాయులున్నాయి. ఇందులో వందలాది మంది బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారు. గతంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి బయోమెట్రిక్, ఐరిస్ హాజరు విధానం ఉండేది. కరోనా నుంచి ఇది ఆగిపోయింది. ఇప్పుడు దాని స్థానంలో పాఠశాల విద్యాశాఖ ఫేషియల్ రికగ్నిషన్ (ముఖహాజరు) విధానాన్ని తీసుకొచ్చింది. ఇందుకోసం సిమ్స్-ఏపీ అనే మొబైల్ యాప్‌ను రూపొందించింది. ప్రతి ఉపాధ్యాయుడు, పాఠశాలల్లో పనిచేసే బోధనేతర సిబ్బంది తమ సొంత ఫోన్లలో దీనిని డౌన్‌లోడ్ చేసుకుని లాగిన్ అవ్వాలి. అంతకంటే ముందు ప్రధానోపాధ్యాయుడు తన లాగిన్‌లో ఆ పాఠశాలలోని బోధన, బోధనేతర సిబ్బంది వివరాలు నమోదు చేయాలి. ప్రతి ఉపాధ్యాయుడు, ఉద్యోగికి ఎన్ని సెలవులు ఉన్నాయో కూడా అందులో పేర్కొనాలి. అనంతరం కూడా ఉపాధ్యాయులు, ఉద్యోగులను పాఠశాలలోనే మూడు యాంగిల్స్ ఫోటోలు తీసి, యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత వారు ప్రతి రోజూ పాఠశాలకు వచ్చిన వెంటనే యాప్‌లో లాగిన్ అయి ఫోటో తీసుకుని అప్‌లోడ్ చేస్తే హాజరు పడుతుంది. అయితే ఇది ఖచ్చితంగా ఉదయం 9 గంటల లోపే చేయాలి. ఆ తర్వాత నిమిషం దాటినా హాజరును యాప్ అంగీకరించదు. హాజరుకు బదులుగా లీవ్ పెట్టుకోవాలని సూచిస్తుంది. వెంటనే హెడ్ మాస్టర్ లాగిన్ నుంచి సెలవు పెట్టుకోవాలి. ఒకవేళ ఎక్కడ ఉన్నా ఉదయం 9 గంటల లోపు ఫోటో తీసుకుందామనుకున్నా కుదరుదు. ఎందుకంటే ప్రతి పాఠశాల జీపీఎస్ ఆధారంగా రేడియేషన్‌ను గుర్తిస్తారు. అందువల్ల ఖచ్చితంగా ఆ ఆవరణలోకి వస్తేనే హాజరు తీసుకుంటుంది. దీంతో ఇకపై ఉపాధ్యాయులు ఖచ్చితంగా ఉదయం 9గంటల లోపు ఖచ్చితంగా పాఠశాలల్లో ఉండి తీరాలి. గత ప్రభుత్వంలో బయోమెట్రిక్, ఐరిస్ విధానాన్ని తెచ్చినప్పుడు టీచర్లు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అప్పటి విధానంలో బయోమెట్రిక్ తప్ప నిసరైన సమయంలో ప్రత్యేక నిబంధనలు పెట్టలేదు. కొంత ఇటూ అటూ అయినా బయోమెట్రిక్ విధానం హాజరును తీసుకునేది. ?ఇప్పుడు ఒక్క నిమిషం ఆలస్యమైనా లాభం లేదు. ఐదు, పది నిమిషాలు ఆలస్యం అయినా పర్లేదని భావించడానికి వీల్లేదు.

**ఇంటర్నెట్- సాంకేతిక సమస్యలతో ఇబ్బందే**

గతంలో ఇచ్చిన బయోమెట్రిక్ యంత్రాలు సరిగా పనిచేయనందునే సిమ్స్-ఏపీ యాప్‌ను రూపొందించినట్లు విద్యాశాఖ చెబుతోంది అయితే ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు లేని ఉపాధ్యాయులున్నారు. ఒకవేళ ఉన్నా వాటిలో యాప్‌లను ఎలా వినియోగించాలో తెలియనివారు కూడా చాలా మందే వున్నారు. అసలు స్మార్ట్ ఫోనే లేని వారు ఇప్పుడేం చేయాలని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. అన్నిటికీ మించి చాలా ప్రాంతాల్లో ఇంటర్నెట్ సమస్య చాలా వుంది. ముఖ్యంగా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఇదీ తీవ్రంగా వుంది. అలాంటప్పుడు నిర్దేశిత సమయంలో ఖచ్చితంగా హాజరు నమోదు వేయడం ఎలా సాధ్యమవుతుందని ఉపాధ్యాయులు నిలదీస్తున్నారు. అలాగే కనీసం ఐదు, పది నిముషాలైనా గ్రేస్ పీరియడ్ లేకుండా నిమిషం నిబంధన పెడితే ఎలాగని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు, బస్సుల ఆలస్యం, ఏదో ఒక సమస్యతో అప్పుడప్పుడూ కొంత జాప్యమవుతూ ఉంటుందని అంటున్నారు. ఇప్పటి వరకూ వేర్వేరు హాజరు విధానాలుండగా పాఠశాల విద్యాశాఖ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులందరికీ ఒకే యాప్ సెమ్స్-ఏపీని తీసుకొచ్చింది. విద్యార్థులకు కూడా అదే యాప్‌లో హాజరు వేయాలని స్పష్టం చేసింది.

ఉపాధ్యాయులు ఇప్పటికే విద్యార్థుల పేర్లను యాప్‌లో నమోదు చేసుకుంటున్నారు. హై స్కూల్ టీచర్లకు హాజరును హెడ్మాస్టర్లు ధ్రువీకరిస్తే ప్రాథమిక పాఠశాలల్లో ఆ బాధ్యతలను పెద్ద పాఠశాలలు (స్కూల్ కాంప్లెకు)లకు అప్పగించారు. ఎవరి పాఠశాల ఆవరణలో వారికి హాజరును ముందుగా రికార్డు చేయాలి. అయితే ఇటీవల విలీనమైన చోట్ల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఇతర స్కూళ్లకు వెళ్లారు. కానీ రికార్డుల్లో ఇంకా పాత పాఠశాలలనే చూపిస్తున్నారు. ఇప్పుడు వారు ఎక్కడ హాజరు నమోదు చేయాలనే దానిపై స్పష్టత లేకుండా పోయింది. మరో వైపు విద్యార్థుల హాజరుకు ఇప్పటి వరకూ 10:30 గంటల వరకు సమయం ఉండగా... అప్పుడు దానిని 10 గంటలకే కుదించారు. ప్రస్తుత సమయమే చాలట్లేదని టీచర్లు గగ్గోలు పెడుతుంటే దానిని ఇంకా కుదించడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నిబంధనను ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారు.

## కొనసాగుతున్న వరుస సెలవుల రద్దీ

**తిరుమల,ఆగస్టు16 ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెలవులు మూడురోజులు రావడంతో ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారిపోయింది. ఏకంగా శుక్రవారం నుంచి మంగళవారం ఉదయం వరకు తిరుమల భక్తులతో కిటకిటలాడింది. సోమవారం సాయంత్రానికి సర్వదర్శనానికి 30గంటలు సమయం పడుతుండగా మంగళవారం ఉదయం వరకు భక్తుల రద్దీ కొనసాగింది. ఉదయం 7గంటలకు వైకుంఠంలోని 30 కంపార్టుమెంట్లలో భక్తులు వేచివున్నారు. సర్వదర్శనానికి 10గంటలు సమయం కేటాయిస్తున్నారు. వేసవిసెలవుల అనంతరం వరుససెలవులతో తిరుమల పోటెత్తింది. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలంది స్తున్నారు. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. మంగళవారం రాత్రివరకు 62,949మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో పోటీచేస్తాం

### గోమాత గోడు వినిపిస్తాం: తిరుమలలో యుగతులసీ వ్యవస్థాపక అధ్యక్షుడు శివకుమార్

**తిరుమల,ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** హిందువులు ఆరాధ్యదైవంగా భావించి పూజించే గోమాతను జాతీయప్రాణిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని యుగతులసీ వ్యవస్థాపక అధ్యక్షుడు,మాజీ టిటిడి బోర్డుసభ్యుడు కె.శివకుమార్ అన్నారు. గత రెండేళ్ళుగా ఈడిమాండ్ హిందువుల నుంచి ,గోసం రక్షకుల నుంచి పెద్దఎత్తున ఉన్న ప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కలియుగప్రత్యక్ష దైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నికల్లో యుగతులసీ ఫౌండేషన్ తరపున, హిందువుల విశ్వాసంపై పోటీ చేస్తున్నట్లు శివకుమార్ ప్రకటించారు. గోవును జాతీయప్రాణిగా ప్రకటించాలని మునుగోడు వేదికగా డిమాండ్ చేస్తున్నామన్నారు. గోవు పట్ల కేంద్రంలో ఉన్న నిబద్ధత చూపాల్సిన అవసరం ఉందన్నారు. గోరక్షణ ద్వారా గోరాష్ట్రం, గోదేశం స్థాపనకు కృషి చేస్తామన్నారు. తిరుపతిలో జరిగిన గోమహా సమ్మేళనాలు, టిటిడి పాలకమండలి కూడా గోవును జాతీయప్రాణిగా ప్రకటించాలని తీర్మానించాయన్నారు. కేంద్రప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం దారుణ మన్నారు. దేశవ్యాప్తంగా గోహత్యలు పెరిగిపోతున్నాయని, గో సంతతి అంతరించిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గోవును రక్షించినపుడే దేశం, ప్రపంచం సౌఖ్యంగా ఉంటుందని శివకుమార్ పేర్కొన్నారు. మునుగోడు ఎన్నికల్లో గోమాత సంరక్షణ ధ్యేయంగా పోటీచేస్తున్నామని, అక్కడ గెలుపు దేశానికి మలుపుఅని అభిప్రాయం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో గోరాజ్యం స్థాపనకు గోవిందుని పిలుపుగా ఆయన అభివర్ణించారు. హిందువులు, ప్రజలు కూడా దీన్ని గమనించి మద్దతు తెలపాలని కోరారు. ఇప్పటికే కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో దేవదేవునికి గోఆధారిత వ్యవసాయంతో పండించిన పంటల ఆహారపదార్థాలతో నైవేద్యం తయారుచేసి నివేదిస్తున్నట్లు శివకుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన శివకుమార్ విఐపి బ్రేక్‌దర్శనంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు ఆయనకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఏడుకొండల వెంకన్న దయతో గోమాతను జాతీయప్రాణిగా ప్రకటించేవరకు తమ దీక్ష ఆగదని అన్నారు.





ముఖ్యమంత్రి సహాయనిధికి ఇంపీరియల్ గ్రానైట్స్ ప్రైవేటు లిమిటెడ్ రూ.1.05,00,000 విరాళ మొత్తాన్ని చెక్కురూపంలో సీఎం జగన్‌కు అందజేస్తున్న దృశ్యం

## ముఖ్యమంత్రి సహాయనిధికి ఇంపీరియల్ గ్రానైట్స్ ప్రైవేటు లిమిటెడ్ విరాళం

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి సహాయనిధికి ఇంపీరియల్ గ్రానైట్స్ ప్రైవేటు లిమిటెడ్(జెమ్ గ్రానైట్స్‌గ్రూప్‌ఆఫ కంపెనీ) రూ. 1.05, 00,000విరాళాన్ని సీఎం జగన్‌కు చెక్కు రూపంలో అందించింది.సీఎం క్యాంపు కార్యాలయం జెమ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ వీరమణి ఈ విరాళాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అందజేసారు.కోవిడ్-19 నివారణకు సీఎం వైఎస్ జగన్ తీసుకున్న సమర్థవంతమైన చర్యలు తమను ఎంతగానో ప్రభావితం చేసాయనిఈ సందర్భంగా వీరమణి తెలిపారు.ఈ(జెమ్ గ్రానైట్స్‌డైరెక్టర్ ఆర్, గుణశేఖరన్,మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.



స్వాతంత్ర్య సమరయోధుడు,ఆదివాసీ గాంధీ చదలకు సన్మానం చేస్తున్న దృశ్యం

## స్వాతంత్ర్య సమరయోధుడు,ఆదివాసీ గాంధీ చదలకు సన్మానం

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్త ప్రతినిధి:**తెలుగు రాష్ట్రాల్లో మైదాన ప్రాంత ఆదివాసీగా గాంధీగా గుర్తింపు పొందిన చదల జానకి రామయ్యకు ఆజాదికా అమృతోత్సవ సందర్భంగా ఘన సన్మానం జరిగింది,14 ఏళ్ళ వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమంలోను,అనంతర కాలంలో తెలంగాణా సాయుధ పోరాటంలోను చదల జానకి రామయ్య కీలకంగా పాల్గొన్నారు.దేశానికి స్వాతంత్ర్య వచ్చిన తరువాత మైదాన ప్రాంత ఆదివాసీల హక్కుల కోసం ఆయన ఉద్యమించారు.ఆదివాసి జాతీయ సేవా సంఘం అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన దగ్గర నుంచి ఆ పార్టీలోనే ఆయన కొనసాగారు.పలు పదవులు నిర్వహించారు.వయోభారం మీద పడటంతో దశాబ్దకాలంనుంచి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.గిరిజనోడు పత్రికను నిర్వహించిన చదల,స్వాతంత్ర్య ఉద్యమం.మైదాన ప్రాంత ఆదివాసిల పోరాటానికి సంబంధించి పలు వ్యాసాలు రాసారు.పుస్తకాలు ప్రచురించారు.75వ స్వాతంత్ర్యదినోత్సవాల సందర్భంగా చదల జానకి రామయ్యను నందిగామ లోని ఆయన స్వగృహంలో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య,గ్రామ మాజీ సర్పంచి శాఖమూరు స్వర్ణలతా వంశీధర్,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు యేచూరి రాము ఘనంగా సత్కరించారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాలకు సీఎం జగన్‌కు ఆహ్వానం

**విజయవాడ.ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్వయంభు శ్రీవరసిద్ధి వినాయక స్వామి(కాణిపాకం) బ్రహ్మోత్సవాలకు పూతలపట్టు ఎంఎల్‌ఏ ఎంఎస్‌బాబు, కాణిపాకం దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఏ.మోహనరెడ్డి,ఆలయ ఈవో ఎంవీ సురేష్‌బాబు ఆహ్వానం పత్రం అందజేసారు.ఈ నెల 31 నుంచి సెప్టెంబరు 20 వరకు జరుగనున్న బ్రహోత్సవాలు,దీంతో పాటు ఈ నెల 21 జరగనున్న చతుర్వేదహవన సహిత మహా కుంభాబిషేకం ఆహ్వానించారు.అనంతరం స్వామి వారి ప్రసాదాలు, వస్త్రం అందజేసి ఎద ఆశీర్వచనం ఆలయ వేదపండితులు అందజేసారు. ఆలయ ఏఈవో కె.విద్యాసాగర్‌రెడ్డి,ఎం,చంద్రశేఖరరెడ్డి,వి. మార్కండేయశర్మ,ఎం.శ్రీనివాసశర్మ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మాతృభూమిని మరువలేను!

### ఈ ప్రాంత అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా: కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్



రఘువీరారెడ్డితోపాటు కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్

**మడకశిర టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** మడకశిర మండల పరిధిలోని నీలకంఠాపురంగ్రామం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, మాతృభూమిని మరువలేనని మా చిన్నాన్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఈ ప్రాంత అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందిస్తూ.. అభివృద్ధికి తనవంతు సహాయ సహకారం అందిస్తానని కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెలిపారు. ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా సేవా తత్పరతతో మాజీ మంత్రి మా బాబాయ్ రఘువీరారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలకు తనవంతుగా చేయూతనందిస్తానని ప్రముఖ సిని కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్‌నీల్ పేర్కొన్నారు. తన స్వగ్రామమైన నీలకంఠాపురంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేశారు. ఈసందర్భంగా రఘువీరారెడ్డి నిర్మించిన దేవాలయ నిర్మాణాన్ని చూపి ఆశ్చర్యం వేసిందని ప్రజలతో మమేకం చేసుకుని ఆలయాన్ని నిర్మించిన తీరు ఎంతగానో నాకు ఆనందాన్ని కలిగించిందన్నారు. ఆలయ నిర్మాణం గొప్ప ప్రాశస్తిని చాటే విధంగా నిర్మించడం అనిర్వచనీయమన్నారు. మా తండ్రి సుభాష్ జయంతిని పురస్కరించుకుని నీలకంఠాపురంరావడం ఈ గ్రామంలో ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి తీసుకోవడం మా చిన్నాన్న చొరవ ఆసుపత్రి ఏర్పాటుకు మా చిన్నాన్నకు తాను సైతం చేయూతను అందిస్తానని ఈ సందర్భంగాకంటి ఆసుపత్రిడాక్టర్లతో ఆసుపత్రి నిర్వహణ తీరును తదితర వివరాలను అడిగి తెలుసుకుని స్వయంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం సినిమా విశేషాల గురించి మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రభాస్‌తో సినిమా ప్రారంభిస్తానని తెలిపారు. కెజిఎఫ్ లాగా దుమ్ముధూళితో మమేకమైన సినిమాలను ప్రస్తుతం నిర్మిస్తున్నారా అని విలేకరులు అడగగా అన్ని అలాగే చేయలేమని వీక్షిస్తే తెలుస్తుందని చమత్కారంగా సమాధానం ఇచ్చారు. ప్రశాంత్ నీల్ అంటే ప్రశాంత్ నీలకంఠాపుంర అని తన చావు అనంతరం కూడా ఇక్కడే తన సమాధి ఉంటుందని పేర్కొనడం విశేషం. అనంతరం తన తండ్రి సమాధి వద్దకు వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రశాంత్ నీల్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్టేజ్‌పైకి సునీతా రఘువీర్ ప్రశాంత్‌నీల్ తీసుకెళ్లారు. ఆసుపత్రి పరిశీలిస్తున్నప్పుడు ఆసుపత్రి నిర్మాణం తదితర అంశాలపై చిన్నాన్న రఘువీరాతో ముచ్చటించారు. పాఠశాల ఆవరణంలో ప్రశాంత్ నీల్ ప్రసంగించడానికి అభిమానులు భారీగా తరలి రావడంతో ప్రసంగించకుండానే దేవాలయ నిర్మాణాన్ని పరిశీలించడానికి వెళ్లారు. ప్రశాంత్ నీలకంఠాపురం అని ప్రశాంత నీల ప్రశాంత నీలాంటి నీలకంఠాపురం అని తన చావు అనంతరం తన సమాధి కూడా నీలకంఠాపురంలోనే అని తెలిపిన కెజిఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీలకంఠాపురం నిర్మించిన దేవాలయం అద్భుతంగా ఉన్నాయి. నిస్వార్థ సేవతో మా చిన్నాన్న చేస్తున్న కార్యక్రమంలో భాగంగా చేయూతను అందిస్తాను. ప్రస్తుతం ప్రభాస్‌తో సలార్ సినిమా నిర్మాణంలో ఉందని 2023 ఏప్రిల్‌లో ఎన్టీఆర్‌తో మరో సినిమా డైరెక్టర్ కెజిఎఫ్ సినిమా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెలపారు.తన తండ్రి జన్మదినం సందర్భంగా సమాధిని సందర్శించి ఘననివాళులు అర్పించారు. ఫిల్మ్ ఇండస్ట్రీలో తన సహచరులందరూ ప్రశాంత్ నీలకంఠాపురం అని పిలుస్తారని గర్వంగా తెలియజేశారు.

# మోటారు బైక్‌ను ఢీకొన్న ట్రాలీ ఆటో

# ముగ్గురు మృతి, నలుగురికి గాయాలు

### మెరుగైన వైద్యం కోసం ఇద్దరు తరలింపు

**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు:** యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండ రోడ్డులోని కస్తూర్బపాఠశాల వద్ద మంగళావారం మోటారు బైక్‌ను ట్రాలీఆటో ఢీ కొన్న సంఘటనలో ఆటో డ్రైవర్‌తో సహ మోటారు బైక్‌పై ప్రయాణిస్తున్న భార్యభర్తలు మృతి చెందారు.త్రిపురాంతకం మండంలోని వద్దుపాలెం కు చెందిన దోరడ్ల రంగయ్య(45) అతని భార్య మరియమ్మ(42)లు వైద్య పరీక్షల నిమిత్తం మోటారు బైక్‌పై య ర్రగొండ పాలెం వచ్చారు.పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలలో మరియమ్మకు పరీక్షలు చేయించి తిరిగి స్వగ్రామం వెళ్లేందుకు వారు మోటారు బైక్‌పై బయలుదేరారు.కస్తూర్బ పాఠశాల వద్ద ఎదురుగా వచ్చిన ట్రాలీ ఆటో ఢీ కొని బోల్తా పడింది.దీంతో రంగయ్య,మరియమ్మలతో పాటు ట్రాలీ ఆటో



సంఘటనా స్థలం వద్ద దృశ్యం



మృతి చెందిన భార్యాభర్తలు రంగయ్య, మరియమ్మ(ఫైల్)



మృతి చెందిన డ్రైవర్ భాగ్యరాజు(ఫైల్)

డ్రైవర్ భాగ్యరాజు(35) అక్కడికి అక్కడే మృతి చెందారు.ఆటోలో ప్రయాణం చేస్తున్న ఆసిఫ్,కిషోర్,నవీన్,మున్న లకు తీవ్రంగా గాయాలయ్యాయి.ట్రాలీ ఆటోకు చెందిన వీరందరు త్రిపురాంతకం రోడ్డులో కల్యాణ మండపం నిర్మాణం కోసం గుంటూరు జిల్లా పెద్దకాకాని నుంచి వచ్చిన కూలీలు మధ్యాహ్నం తాగేందుకు నీరు,నిత్యావసర వస్తువులు తెచ్చుకోవటానికి వీరు ట్రాలీఆటోలో యర్రగొండపాలెం వస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగిందని క్షతగాతులు తెలిపారు.రంగయ్య, మరియమ్మలకు ముగ్గురు పిల్లలు,డ్రైవర్ భాగ్యరాజుకు ఇద్దరు పిల్లలు అని వారి బంధువులు తెలిపారు. కిషోర్,నవీన్‌లకు మెరుగైన వైద్యకోసం గుంటూరుకు తరలించారు. సీఐ కె.మారుతీకృష్ణ,ఎస్సై కోటయ్య హుటాహుటిన సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లి విచారణ చేపట్టారు.ఈ కేసును నమోదు చేసి దర్యాప్తు జరుపుతామని వారు తెలిపారు.



## ఏడుకొండలపై 19న గోకులాష్టమి, 20న ఉట్లోత్సవం

**తిరుమల,ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఏడాది తిరుమలలో శ్రీకృష్ణ జన్మాష్టమి, ఉట్లోత్సవం వేడుకలను సంప్రదాయంగా జరుపుకుంటారు. ఈ ఏడాది ఈనెల 19వతేదీ కృష్ణాష్టమి, 20న ఉట్లోత్సవం పర్వదినాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమోక్తంగా శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. ద్వాపరయుగపురుషుడు శ్రీకృష్ణుడే శ్రీనివాసుడుగా తిరుమలలో కొలువై ఉండటంతో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం వైభవంగా జరుపుకుంటారు. 19వతేదీ శుక్రవారం ఉదయం దేవదేవునికి అభిషేకం సేవ చేసిన అనంతరం ఆలయంలోపల బంగారువాకిలి ముఖమండపంలో రాత్రి 7గంటల నుంచి 9వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బంగారుసర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామి వారిని వేంచేపుచేసి నివేదనలు సమర్పిస్తారు. శ్రీఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవి భూదేవిఅమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేపడతారు. దీంతో గోకులాష్టమి ఆస్థానం ముగుస్తుంది. అంతకుముందు ఉదయం గోగర్భండ్యామ్ వద్ద వున్న ఉద్యానవనంలోని కాళీయ మర్ధిని శ్రీకృష్ణుని విగ్రహానికి విశేష అభిషేకాలు, పూజలు అర్చకులు నిర్వహిస్తారు. **20న ఉట్లోత్సవం:** గోకులాష్టమి మరుసటిరోజు 20వతేదీ శనివారం తిరుమలకొండపై ఆలయ మాఢవీధుల్లో ఉట్లోత్సవం వేడుకగా జరుపుకుంటారు. సాయంత్రం 4గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీమలయప్పస్వామి బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరోతిరుచ్చిపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో ఉట్లను కొడుతూ వెంకన్నకు ఆనందాన్ని కలిగిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది.

## ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి

**విజయవాడ,ఆగస్టు 16, ప్రభాతవార్త:** టిడిపి మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, టిడిపి నాయకులు కొనకళ్ళ బుల్లయ్యల సార్థ్యంలో మంగళవారం సర్ధార్ గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర విచ్చేసారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు సర్ధార్ గౌతు లచ్చన్న ఆశయాల గురించి వివరించి, వారి ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలువునిచ్చారు.ఆయన విగ్రహానికి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు హసీం బేగ్,ఇలియాస్, టిడిపి నాయకులు బాబా ప్రసాద్ ,వెంకన్న,దాసు, అంగరి తులసీదాస్,లంకా శేషగిరి ,లతీఫున్నీసా, సుశీల, హైమావతి, వసంత, టిడిపి పార్టీ నాయకులు, గౌతు లచ్చన్న అభిమానులు పాల్గొన్నారు.



# వెయ్యి కిలోల వెండి కొనుగోలుకు దేవాదాయశాఖ గ్రీన్ సిగ్నల్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ వెయ్యి కిలోల వెండి కొనుగోలుకు అనుమతిస్తూ దేవాదాయశాఖ ఉత్తర్వులు జారి చేసింది. ఈ కొనుగోళ్ళలో పారదర్శకత ఉండాలనే లక్ష్యంతో ప్రత్యేక కమిటిని నియమించారు.కొనుగోలుకు సుమూహూర్తంగా ఈ నెల 24న ఖరారు చేసారు. ప్రత్యేక కమిటిలో పాలక మండలి చైర్మెన్‌తోపాటు స్థానిక అధికారులు, అర్చకులు, దేవాదాయశాఖ నుంచి మరో ఐదు మందిని సభ్యులుగా నియమించారు.గతంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏళ్ళ తరబడి మగ్గుతున్న వెండి నిల్వలు సుమారు 16టన్నులను రెండేళ్ళ క్రితం విక్రయించారు.ప్రస్తుతం కొత్తగా వెయ్యి కిలోల వెండి కొనుగోలు చేయాల్సి వచ్చింది.

**పెరుగుతున్న రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలు, రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకునే భక్తుల సంఖ్య రోజు రోజుకు గణనీయంగా పెరుగుతుంది. ఇక్కడి పూజలకు ఇక్కడే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మింట్‌లో నాగపడగలను తయారు చేస్తున్నారు. రోజుకు 15కిలోల వెండితో నాగపడగలను 5,10 గ్రాముల బరువుతో తయారు చేస్తున్నారు. ఈ నాగపడగలను భక్తులు పూజలు చేసుకున్న తరువాత స్వామి అమ్మవార్ల హుండీల్లో సమర్పిస్తారు.ఇవి ఆలయానికి వచ్చే ఆదాయ మార్గాల్లో ఒకటి.రోజుకు కనీసం 3వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరుగుతున్నాయి.ఈ సంఖ్యను పరిగణలోకి తీసుకున్న ధర్మకర్తల మండలి ఆలయాధికారులు వెండికొనుగోలుకుప్రతిపాదించారు.ప్రస్తుతం ఒక్కొక్కసారి సుమారు 1500 కిలోల వెండి నాగపడగలను హైదరాబాదులోని మింట్‌కు తీసుకెళ్ళి కరగించి వెండి కడ్డీలుగా చేసుకొని ఇక్కడకు తెచ్చి ప్రతి రోజూ వెండి నాగపడగలను తయారు చేసుకుంటున్నారు. ఇందుకు ఆలయంలో ప్రత్యేక మింట్‌ను ఏర్పాటు చేసారు. ఇక్కడి రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించిన నివేదికలను పరిశీలించిన దేవాదాయశాఖ 12 మందితోకమిటిని నియమిస్తూ వారి పర్యవేక్షణలో కొనుగోలు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఈ నెల 24న కొనుగోలుకు నిర్ణయించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
నెం.59 నుండి 62/2022-23 **టెండరు నోటీసు**
రేపల్లె పరిధిలోని అధికారులకు ప్రభుత్వ విధులు నిర్వర్తించుటకు 01.09.2022 నుండి 31.03.2023 వరకు అద్దె ప్రాతిపదికన 4 అద్దె వాహనములు కావలసియున్నవి. 4 అద్దె వాహనముల విలువ: రూ.9.80 లక్షలు 7 నెలలకు. టెండర్ షెడ్యూలు లభ్యమగు తేది: 15.08.2022 ఉ.10.30గం. నుండి 29.08.2022 ఉ.11 గం.వరకు. వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు. ఫోన్: 7901093266.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, మురుగు నీటి పారుదల విభాగం, రేపల్లె.
DIPR.No. 5560/CL/Advt/1/1/2022-23 తేది: 16.08.2022

వాదనలో మహాబలమైన సాధనం మౌనం.

-డబ్ల్యు ఎమర్సన్

# ఈ చావులను ఆపలేమా?

యుద్ధానికి వెళుతున్న వీరుడు విజయమో వీరస్వర్గమో అన్నట్లుగా కథనరంగంలో దూకుతారు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగి రావడమో లేక పోరులో అమరులు కావడమో జరుగుతుంది. అలా యుద్ధంలో అసువులు బాసినా దానికి ఒక లక్ష్యం,అర్థం, పరమార్థం ఉంటుంది. వీటన్నింటిని మించి దేశం కోసం ప్రాణత్యాగం చేశామని మాటలకు అందని తృప్తి ఉంటుంది. మనదేశం కోసం యుద్ధంలో అసువులు బాసిన మన వీర జవానులను ఇప్పటికీ మననం చేసుకుంటూనే ఉంటాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. స్వాతంత్ర్యసమరంలో అసువులు బాసిన ఎందరోత్యాగమూర్తులను నేటికీ స్మరించుకుంటూ వారి త్యాగాలను మననం చేసుకుంటూనే ఉంటాం. కానీ ఏ లక్ష్యం లేదు. అన్నెంపున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదంలో బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి వారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు.ఒక్కరో, ఇద్దరో కాదు, ఒకరోజు, రెండు రోజులో కాదు ప్రతినిత్యం ఈ మరణాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా వేలాది మంది అసువులు బాస్తూనే ఉన్నారు. లక్షల సంఖ్యలో క్షతగాత్రులవుతున్నారు. నిత్యం రోడ్లు రక్తసిక్తమవుతున్నాయి. తాజాగా సోమవారం కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒక చిన్నారితోసహా ఐదుగురు అసువులు బాసారు. మరో ఐదుగురు క్షతగాత్రులయ్యారు. గాయపడిన వారిని బీదర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. హైదరాబాద్ సైబర్ క్రైం విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గిరిధర్ తన పదిమంది కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటకలోని కాలాబుర్గి జిల్లా గాన్గాపూర్ దత్తత్రేయస్వామి దర్శనం చేసుకొని తిరిగి వస్తుండగా బంగూర్ వద్ద కారు అదుపుతప్పి కంటైనర్‌ను ఢీకొనడంతో అక్కడికక్కడే నలుగురు మరణించారు. ఇక మంగళవారం జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో ముప్పైఏడు మంది ఆర్మీజవానులు, మరో ఇద్దరు పోలీసులతో వెళుతున్న ఆర్మీబస్సు పహల్గామ్ లోయలో పడిపోయింది. బ్రేక్‌లు విఫలం కావడం వల్ల ఈ బస్సు పడిపోయిందని ఆరుగురు సైనికులు మరణించినట్లు, మరో ఇరవైఐదు మందికిపైగా గాయపడినట్లు, అందులో పదిమంది పరిస్థితి ఆందోళన కరంగా ఉందని అధికార వర్గాలే వెల్లడిస్తున్నాయి. ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటు న్నట్లు కొత్త చట్టాలు ప్రవేశపెడుతున్నట్లు పాలకులు ఎంతగా చెప్తున్నా దేశవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్నాయే తప్ప తగ్గే సూచనలు ఏమాత్రం కన్పించడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా యేటా దాదాపు పన్నెండు, నుంచి పధ్నాలుగు లక్షల మంది చనిపోతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కలు వెల్లడిస్తున్నాయి. మరో ఐదుకోట్ల మంది క్షతగాత్రులవుతున్నట్లు ఆ లెక్కలు వివరిస్తున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాలు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. పోలీసు రికార్డుల్లోకి రాని, అందని మరణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం. బహుశా భారత్ చైనా యుద్ధంలో కూడా ఇంతమంది మరణించి ఉండక పోవచ్చు. ఈ చనిపోయేవారిలో అధికశాతం పద్దెనిమిది నుండి ముప్పైఐదేళ్ల వయసు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమారుడో లేక చేతికి అందివస్తున్న బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనస్సుపెట్టి ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలు కాదు. దేశవ్యాప్తంగా ఈ పదేళ్లలో లక్షలాది కుటుంబాలు వీధినపడ్డాయి. వారి పరిస్థితులు ఎలా ఉంటాయో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాదగాథలు వింటే ధ్వనించని హృదయం ఉండదు. వరదల్లోనో, మరే ప్రకృతి బీభత్సంలో వంద, రెండు వందల మంది అసువులు బాస్తే భూమి ఆకాశం దద్దర్లిలేటట్లు కేకలు వేసే నాయకులు ఈ ప్రమాదాల్లో ఇంతపెద్ద ఎత్తున మరణించినా, మరణిస్తున్నా వారి గురించి ఏమాత్రం పట్టించుకోక పోవడం అత్యంత దురదృష్టకరం. ప్రకృతి బీభత్సానికి గురవు తున్న వారిని ఆదుకోవద్దని చెప్పడం లేదు. ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలామంది రోడ్డు ప్రమాదాల్లో అసులువు బాస్తుంటే పట్టించుకోకపోవడం క్షంతవ్యం కాదు. ఈ ప్రమాదాల గూర్చి పాలకులకు తెలియంది కాదు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఈరోడ్డు ప్రమాదాల నివారణకు అత్యంత అట్టహాసంగా రోడ్డు భద్రతా సంస్థను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొన్ని మార్పులతో, మరింత పటిష్టంగా పర్యవేక్షణ చేసేందుకు పోలీసు డైరెక్టర్ జనరల్ హోదా కలిగిన అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. అప్పటి నుండి ఆ అధికారి కార్యాలయానికి జీతభత్యాల కింద యేటా లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత దీన్ని కూడా రెండుగా విభజించారు. కానీ వారికి బాధ్యతలు అప్పగించకుండా, పనిలేకుండా కేవలం సంతకం పెట్టి వెళ్లే పరిస్థితి కల్పించారు. వ్యక్తుల మీద కోపంతో వ్యవస్థను కూలదోశారని ఇదొక ప్రత్యక్ష ఉదాహరణ. ప్రమాదాల్లో అధికశాతం వాహన చోదకులు మద్యం మత్తులో ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మొత్తం మీద ఈ చావులకు అందరూ బాధ్యులే. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. ప్రమాదాలకు అడ్డుకట్టవేయాలి. ప్రధానంగా మద్యంమత్తులో వాహనాలను నడిపి ప్రాణాలు తీసిన వాహన చోదకులకు కఠిన జైలుశిక్షతో పాటు మళ్లీ జీవితకాలంలో వాహనం నడపడానికి వీలులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.

> బంగారంలోని ప్రతి కణానికి విలువ ఉన్నట్లే, జీవితంలో ప్రతిక్షణానికి విలువ ఉంది.



జార్జి ఇలియట్

> సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనం.



గోల్డ్‌స్మిత్

# కనీస హక్కులకు నోచుకోని పోలీసు వ్యవస్థ!

**పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్టపరిరక్షణే ధ్యేయంగా, ప్రజారక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు స్వీయ రక్షణే నేటి పరిస్థితుల్లో కరవుకాగా, త్యాగశీలురైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధి నిర్వహణలో మమేకమవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పోలీసు వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి శాంతిభద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. అలాగే పోలీసు స్టేషన్లకు పెద్ద మొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కింది.**



రామకిష్టయ్య సంగనభట్ల

బ్రిటిష్ ప్రభుత్వం 17 ఆగస్టు 1860 నాడు పోలీసు కమిషన్ ఏర్పాటు చేసింది. పోలీసు కమిషన్ తన, నివేదికను 3 అక్టోబర్ 1860 నాడు సమర్పించింది. భారతదేశంలోని పోలీసు సంస్థల గురించిన వివరాలను సేకరించడం, పోలీసు వ్యవస్థలో కొన్ని సంస్కరణలను చేయడం, ఉన్న వాటిని అభివృద్ధి చేయడం గురించి సలహాలు ఇవ్వడం ఈ పోలీసు కమిషన్ విధులు. 22వ మార్చి 1861న పోలీసు నియంత్రణ కోసం ఒక చట్టం అలా ఏర్పడింది. దీని ఆధారంగానే నేటికీ అమలులో ఉన్న పోలీసు చట్టం 1861 ఏర్పడింది. శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. విలువైనది ప్రాణం. అలాంటి ప్రాణాన్ని త్యాగం చేయడం అన్నది అత్యున్నత స్థాయి త్యాగం. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగుగంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే. ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకువచ్చేది పోలీసే. శాంతిభద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు రక్షణ కల్పించేది పోలీసు వ్యవస్థ. ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరగకుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం. బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనన్నది నగ్నసత్యం. అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్లు కనీస ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై డెబ్బైఐదు వసంతాలు దాటుతున్నా, వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, ఆధునిక సమకాలీన సమాజ పరిస్థితులకనుగుణంగా, మౌలిక మార్పులు చోటు చేసుకోకపోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళ్లుగా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాత కూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే. ఉన్న పోలీసు ఉద్యోగులు, వ్యయప్రయాసల కోర్చి అదనపు పని గంటలలో శక్తికి మించి శ్రమిస్తున్నప్పటికీ వీరి శ్రమకు తగిన ఫలితం లభించకపోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల వలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు, పండగ సెలవులు కూడా వర్తింపకపోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చు. ఈ శాఖ సిబ్బందికి కేవలం 15 క్యాజువల్ లీవులు, 15 ప్రత్యేక అనుమతి సెలవులు మాత్రమే ఉంటాయి. అయితే పై అధికారి దయాదాక్షిణ్యాలపై ఈ సెలవులను వాడుకునే అవకాశాలుంటాయి. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని కిందిస్థాయి ఉద్యోగులైన కానిస్టేబుళ్లు,, హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధారపడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణలో




ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండేది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘటనలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సింది వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాలో, తెలియని స్థితిలో, ఎక్కడికి వెళ్లాలో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా వెళ్లాల్సిన దుస్థితులు అనుక్షణం ఎదురవుతూనే ఉంటాయి. ఎనిమిది గంటల పనిదినాలు ఈ శాఖ ఉద్యోగులకు ఏనాడు వర్తించవు. ప్రాణాలను సైతం పణంగా పెట్టి, రౌడీలు, గుండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతులతో ప్రాణాలకు తెగించి తలపడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారంలో, కీకారణ్యంలో, చెట్లూ, పుట్లూ, పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్యకృత్యమే అవుతున్నది. తమ ప్రాంతానికి ప్రముఖులెవరైనా వస్తే, మారుమూల గ్రామాలకు వారు వెళితే, బందోబస్తులో భాగంగా, గంటల కొద్దీ, ఒక్కోసారి కొన్ని రోజుల ముందే ఆ ప్రాంతానికి వెళ్లి, వి.ఐ.పి.లు వచ్చి వెళ్లే వరకూ, రాత్రి పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్టతో, కార్యదీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురికాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. వీటన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ సొంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్లను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో, అంకితభావంతో విధులను, నిర్వర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలు, ఎక్కువగా అధికారులకే దక్కుతాయనేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు ఖచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో ధర్మవీర కమిషన్ సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోకపోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్టపరిరక్షణే ధ్యేయంగా, ప్రజారక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు స్వీయ రక్షణే నేటి పరిస్థితుల్లో కరవుకాగా, త్యాగశీలురైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధి నిర్వహణలో మమేకమవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పోలీసు వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి శాంతిభద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. అలాగే పోలీసు స్టేషన్లకు పెద్ద మొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కింది. రాష్ట్రంలో ప్రతి పోలీసు స్టేషన్‌కు అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు ఉండాలనే ఉద్దేశ్యంతోనే మొత్తం 600 టాటాసుమోలు, 1600 ఇన్నోవా కార్లు, 1500 మోటారు సైకిల్ కొనుగోలుతోపాటు ప్రతినెల పోలీసు స్టేషన్ నిర్వహణకు, కమిషన రేట్ పరిధిలోని పోలీసు స్టేషను 75వేలు, జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషన్‌కు 50వేలు, పట్టణ, మండల పోలీసు స్టేషన్లకు 25వేల చొప్పున నిధులను సమకూర్చి పోలీసు వ్యవస్థను పటిష్టంపరిచారు. ఇటీవల హోంగార్డులకు జీతభత్యాలను కూడా పెంచింది. ప్రధానంగా 'మీవెంటే మేమున్నాం' అంటూ వారికి అన్నివిధాలా అభయహస్తం అందిస్తూ 'మీ సంక్షేమమే మాకుముఖ్యం' అనే భరోసా కలిగిస్తూ, పోలీసుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొనేలా రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ●

# మల్టీ అలైన్మెంట్‌తో భారత్ సరికొత్త ప్రయాణం

ఐ.ప్రసాదరావు

ప్రపంచదేశాలు అన్నియు రెండు కూటములు అమెరికా ఆధ్వర్యంలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో కొన్ని దేశాలు, మరికొన్ని దేశాలు రష్యా ఆధ్వర్యంలో సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న వేళ, 1947లో మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో మనదేశంతోపాటు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలు, అప్పుడే స్వాతంత్ర్యం పొందిన దేశాలు ఏకమై ఈ రెండు కూటములలో చేరకుండా, కొత్త కూటమి (అలీన విధానం 'నామ్') ఏర్పాటు చేసుకుని, నేటి వరకూ కొనసాగుతున్నాయి. అయితే ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మన విదేశాంగ విధానం 'నామ్' నుంచి దూరం జరుగుతూ, అమెరికావైపు కొంచెం మొగ్గుచూపడం మొదలు పెట్టారు.గత రెండు సంవత్సరాలుగా కొవిడ్ కారణంగా, మార్పులు చెందుతున్న ప్రపంచ పరిస్థితులు, ఇటీవల రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరోపక్క చైనా-తైవాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు ఇటువంటి పరిస్థితుల్లో ప్రతీ దేశం తమతమ విదేశాంగ విధానం, ఆర్థిక సామాజిక రాజకీయ అంశాలను దృష్టిలో ఉంచుకుని వివిధ దేశాలతో సంబంధాలు మెరుగుపరచుకోవడానికి మార్పులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. దీనిలో భాగంగా వాస్తవం చెప్పాలంటే మన భారతదేశం కూడా 2016నుంచి నామ్‌కు దూరంగా విదేశాంగ విధానంలో మార్పులు, చేర్పులు చేసుకుంటూ 'నాన్ అలైన్మెంట్ నుంచి మల్టీ అలైన్మెంట్" వైపు అడుగులు వేస్తోంది. మోడీ-జయశంకర్ ఆలోచనలతో సరికొత్త విదేశాంగ విధానం వైపు ప్రయాణం ప్రారంభం చేస్తున్నారు.విడివిడిగా ఉన్నదేశాలు, సంబంధాలను మెరుగుపరచడానికి 'బ్రిడ్జిలు' కట్టుకుంటూ ముందుకు సాగిపోవటమే మా విధానం అని భారత విదేశీ వ్యవహారాల మంత్రి జయశంకర్ ఉద్ఘాటించారు. ముఖ్యంగా మన చుట్టుపక్కల దేశాలతో సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు, చొరబాటులు, ఉగ్రవాదం సమస్యలు మనలను వెంటాడుతూ వచ్చాయి. దీనిలో భాగంగా మనం పాకిస్థాన్‌పై సర్జికల్ స్ట్రైక్ చేశాం. గాల్వాన్ వద్ద ఉద్రిక్తతలు మనం అందరం చూస్తూ ఉన్నాం. రష్యాతో మన వ్యాపారం ప్రస్తుతం కూడా సైనిక శక్తి నిమిత్తం 400 బిలియన్ల అమెరికన్ డాలర్లు ఈ రోజు కూడా జరుపుతున్న సందర్భంలో మనపై యూరప్ దేశాల ఒత్తిడి అధికంగా ఉంటుంది. వందే భారత్, ఆపరేషన్ గంగా వంటి కార్యక్రమాలు చేపట్టి వివిధ పనులు పూర్తి చేసుకుంటున్నాం. అదే సమయంలో సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న శ్రీలంకకు అనేక రకాల సహాయసహకారాలు అందిస్తున్నాం. యుద్ధంతో సర్వం కోల్పోతున్న ఉక్రెయిన్ వాసులకు మానవతా దృక్పథంతో సేవలు అందించడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో మన విదేశాంగ విధానం పలుమార్పులు చోటు చేసుకున్నాయి. భారతదేశ జాతీయ సమగ్రత, ఆర్థికాభివృద్ధి, అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించుటకు మన విదేశాంగ విధానం పెద్దపీట వేస్తుంది. దేశ ముఖచిత్రాన్ని మార్చేవిధంగా అనగా త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు, అన్నిదేశాలతో సత్సంబంధాలు మెరుగుపరచడానికి, ప్రపంచంలో ఉన్న పెద్దసమస్యలు పరిష్కారానికి మనం పెద్దరికం తీసుకునే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. దౌత్య సంబంధాలు మెరుగుపరచాలి. మన సంస్కృతి సంప్రదాయాలు, ఇతర దేశాలకు నమూనాగా ఉండేటట్లు చూసుకోవాలి వంటి విధానాలతో ముందుకుసాగుతున్నారు. సౌత్‌ఈస్ట్‌ఆసియా, వెస్ట్ ఆసియా,సెంట్రల్ ఆసియా, హిందూ సముద్ర ప్రాంతంలో, అలాగే బిగ్‌పవర్స్ అమెరికా, రష్యా,చైనా,జపాన్ వంటి దేశాలతో, యుఎఇ, ఇజ్రాయెల్, ఇరాన్, ఆఫ్రికా దేశాలతో మరింత సంబంధాలు మెరుగుపరిచే విధంగా ముందుకు సాగుతున్నారు. అంతేకాకుండా వివిధ కూట ములు జి7, జి20, ఐ2యు2, బీమ్‌స్టెక్, బ్రిక్స్‌వంటి దేశాలతో భారత్ కీలక పాత్ర పోషిస్తుంది. అందుచేతనే ఇటీవల భారత్ ఇంటర్నేషనల్ సోలార్‌అమ్యునిట్స్, సమ్మిట్ విత్ సెంట్రల్ ఆసియన్ నేషన్స్, సమ్మిట్ విత్ పసిఫిక్ ఐలాండ్ నేషన్స్,ఇండో-నార్డిక్ సమ్మిట్ వంటివి నిర్వహించారు. ఇటీవల కొవిడ్ కాలంలో మనదేశం 'వ్యాక్సిన్' ఇతర దేశాలకు సరఫరా చేసింది.వివిధరకాల మందులు మానవతా దృక్పథంతో అందించుట జరుగుతుంది. ఇంటిగ్రేటెడ్ ఫుడ్‌పార్క్, రెనివబుల్ ఎనర్జీ ప్రాజెక్టు, సప్లయ్ ఛైన్ జపాన్, ఆస్ట్రేలియా, వంటి దేశాలతో సంబంధాలు, ఫిలిప్పైన్స్, వియత్నాం వంటి దేశాలతో సైనిక సహకారం, యుఎఇతో, ఎఫ్.టి.ఏ ఒప్పందాలు ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ఫ్రాన్స్‌తో సైనికసహకారం, ఇజ్రాయెల్, ఇరాన్‌తో, ఆఫ్రికాదేశాలతో మరెన్నో ఒప్పందాలు చేసుకుంటూ భారత్ ముందుకు సాగుతోంది. చైనాతో, రష్యాతో వ్యాపారాలు కూడా మామూలుగానే కొనసాగిస్తున్నారు. ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కీలక పాత్ర పోషించే పరిస్థితి ఏర్పడింది.అభివృద్ధి చెందిన దేశాలతోపాటు ప్రపంచంలో వివిధ దేశాలు భారతదేశ ఆర్థిక, రాజకీయ విధానాల పట్ల ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఇందులో భాగంగానే 2023 జి20 సమావేశం భారత్‌లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఏదిఏమైనా ప్రస్తుత రష్యా,ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచ దేశాల ఆలోచనలు మారిపోయాయి. ఏ ఒక్కదేశం, ఏ ఇతర ఒకటి రెండు దేశాలపై ఆధారపడే ఒరవడికి స్వస్తిపలుకుతున్నారు. అందుచేతనే మన దేశంకూడా ప్రపంచంలో చిన్నదేశంనుంచి అతిపెద్ద దేశంతోకూడా మంచిసంబంధాలు మెరుగుపరచడానికి, మన దౌత్య సంబంధాలు, విదేశీవిధానాలు పరిస్థితులు బట్టి మనకు లాభంగా అనుకూలంగా మార్చుకుంటూ ముందుకుపోవాల్సిన అవసరంఉంది.అదే సమయంలో భారత్ రాజ్యాంగస్ఫూర్తితో దేశంలో ప్రజాస్వామ్య లౌకికసామ్యవాద భావనలుమరింతగా బలపడేందుకు పునాది వేయాలి.అదే సమయంలో భారత్ రాజ్యాంగ స్ఫూర్తితో దేశంలో ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద భావనలు మరింతగా బలపడేందుకు పునాది వేయాలి.●

# యువతులపై పెరుగుతున్న పాశ్చాత్యీకరణ ప్రభావం



నీలం సంపత్

తరతరాలుగా సాంప్రదాయ ఉక్కు సంకెళ్లలో బందీగా ఉన్న మహిళలు చైతన్యవంతులై ఆ బానిస బంధనాలను ఛేదిస్తూ, స్వేచ్ఛా జీవులుగా అవతరిస్తూ లింగ వివక్షను తోసిరాజంటూ, పురుషులతో సమానంగా జీవనాన్ని కొనసాగిస్తున్న వేళ ఆధునిక నాగరికత విషవలయంలో చిక్కుకొన్న కొంత మంది యువతులు అనైతిక జీవనం వైపు ఆకర్షింపబడి అంతర్జాతీయ ఉమెన్ ట్రాఫికింగ్ మాఫియా వలలో చిక్కుకొని విలవిల్లాడుతున్నారనే వార్తల పుకార్లు శికార్లు చేస్తున్న వైనం స్త్రీవాదులకు ఆందోళన కలిగిస్తోంది. వస్తుసంస్కృతిలో భాగంగా స్త్రీ జాతిని తరతరాలుగా వేధిస్తున్న వ్యభిచారమనే సామాజిక దురాచారం, ఆర్థిక వనరుల లేమితో ఆకలి తీర్చుకోవడానికి అనివార్యంగా తమ శరీరాన్ని అమ్ముకోవలసిన దుస్థితికి నెట్టివేయబడుతున్న నిరుపేద యువతుల్ని ఆ వ్యభిచార కూపంలో నుండి కాపాడటానికి ప్రభుత్వాలు 1956 నుండి నేటివరకు ఎన్నో చట్టాలను జారీ చేయడంతో పాటు మరోవైపు ఆకలి కేకల పునాదులలోనే ఊపిరి పోసుకుంటున్న ఈ సామాజిక దురాచారం రూపు మాపడానికి సదరు యువతులను ఆర్థికంగా బలవంతులుగా మార్చి వారిని సాధికారత వైపు మళ్లించడానికి అనేక వినూత్న పథకాలను ప్రవేశపెట్టడంతోపాటు, వివిధ సామాజిక సేవా సంస్థల తోడ్పాటుతో వ్యభిచార రక్కసిపై జరుపుతున్న పోరాటం నేపథ్యంలో కొంత మేరకు ఆశించిన ఫలితాలను అందిస్తున్నాయనేది నిర్వివాదాంశమే. ఓవైపు వ్యభిచారాన్ని కూకటివేళ్లతో పెకిలించడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు కొత్త ఆశలను రేకెత్తిస్తుంటే మరోవైపు ఊహించని ఆశనిపాతంలా మధ్యతరగతే కాదు, ఉన్నత వర్గాలకు చెందిన యువతుల్లో సైతం కొంత మంది నాగరికత ముసుగులో మల్టీ ప్లెక్సులూ, షాపింగ్ మాల్స్, పబ్బులు, బార్లూ, రెస్టారెంట్లలో అత్యంత సంపన్న జీవనపు రుచి చూడాలనే ఆకర్షణలోపడి, ఆ కలర్‌ఫుల్ జీవనాన్ని అనుభవించడానికి అవసరమైన ఆర్థిక వనరుల సేకరణ కోసం సెక్స్‌వర్కర్లుగా మారి తమ శరీరాలను అమ్మడానికి సిద్ధపడుతుండడం తమ దృష్టిలోకి వచ్చిందనీ, ఇది ఆధునిక సమాజంలో స్త్రీ గౌరవంపై



మాయని మచ్చేనంటూ ఇటీవలే సాక్షాత్తు ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేయడం ఇప్పుడిప్పుడే చిగురిస్తున్న మహిళా సమానత్వం, సాధికారత, ఆత్మగౌరవాల పట్ల ఆశనిపాతమేనని చెప్పకతప్పదు. సామాజిక పర్యావరణం మానవ జీవనాన్ని అనివార్యంగా ప్రభావితం చేస్తుందనే వాదనను నిజం చేస్తూ తమ కలలను నిజం చేసుకోవాలనే దృఢ సంకల్పంతో తమ కుటుంబాలకు, తల్లిదండ్రుల ప్రత్యక్ష అజమాయిషీ, పర్యవేక్షణలకు దూరంగా పట్టణాలకు వలస వెళ్లి అక్కడే విద్యార్థులుగా, ఉపాధి కోసం వివిధ రంగాలలో ఉద్యోగులుగా జీవనాన్ని కొనసాగిస్తున్న యువతులలో కొంత మంది విశృంఖల జీవనపు విషవలయంలోకి నెట్టివేయబడి తప్పుదారిలో నడుస్తూ తమ ఆత్మగౌరవాన్ని తామే కోల్పోతున్న వైనంతో గుండె చెరువు అవుతోంది. నిన్నటివరకు విలాసమంటే తెలియక అరకొర జీవితాలను గడిపిన యువతుల్లో కొంతమంది కాస్మోపోలిటన్ కల్చర్ ఉధృతి వారి కళ్లముందే తోటివారు కోట్ల రూపాయల విలువ చేసే మాల్స్‌లో విలువైన వస్తువులను కొనుగోలు చేస్తూ సంపన్న జీవనాన్ని అనుభవిస్తుంటే తామెందుకువాటిని అనుభవించరాదనే ధోరణే కొంతమంది యువతులను డబ్బుల సంపాదన కోసం వ్యభిచారంవైపు మళ్లిస్తుందనే సామాజిక వేత్తల అభిప్రాయం ఎంతోప్రాధాన్యత సంతరించుకుంటుంది. స్త్రీల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తున్న వ్యభిచారమనే సామాజిక దురాచారాన్ని అది బలపడడానికి సహకరిస్తున్న మద్యం,మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు,ఉమెన్ ట్రాఫికింగ్ లాంటి సామాజిక రుగ్మతలను కూకటివేళ్లతో పెకిలించాలి. పాశ్చాత్య నాగరికత ప్రభావంతో పెడదారులు బడుతున్న యువతను చైతన్యపరిచి మహిళల గౌరవాన్ని పెంపొందిస్తూ స్త్రీని ఓవస్తువుగా కాకుండా ఓ మనిషిగా, ఓ మానవతా మూర్తిగా గుర్తించే ఓ ఆదర్శ సమాజనిర్మాణానికి నడుం కట్టాలి.లింగ వివక్ష అమానవీయ చట్రంలోనుండి స్త్రీలను కాపాడాల్సిన బాధ్యతను కుటుంబ సంస్కృతిలో భాగంగాభావిస్తూ తమ తమ కుటుంబాలలోకి నూతనంగా ప్రవేశిస్తున్నసభ్యులకు ఉగ్గుపాలతోనే సదరు మానవీయ విలువలను రంగరించిపోస్తూ వయస్సుతో పాటు తమ పిల్లలజీవనశైలినీ, అలవాట్లనూ,మానసిక పరివర్తననూ ఎప్పటికప్పుడూ పరిశీలిస్తూ వారు విలాసవంతమైన జీవితాలచే ఆకర్షించబడి కాలుజారకుండా కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిందే. మరోవైపు ప్రభుత్వాలు సైతం పాశ్చాత్యీకరణ ద్వారా యాత్రికులను ఆకర్షిస్తూ రాబడి వనరులను పెంపొందించుకునే నెపంతో ఈ సమాజంలో మానవతా విలువలను సమాధి చేస్తున్న వ్యభిచారం లాంటి సామాజిక దురాచారాల్ని ప్రేరేపించే సాంఘిక పర్యావరణాన్ని సృష్టించడాన్ని ససేమిరా కొనసాగించ రాదు.బాల్యం నుండే ప్రాథమిక విద్యార్థి దశ నుండే మానవీయ విలువలను ఈ తరానికి అందించే విద్యావిధానాన్ని రూపొందించి ఆచరించాలి. ●

# ప్రజావాక్కు



### కుట్ర కోణం ఛేదించాలి

ఎంతో పరువు ప్రతిష్టలు గల పార్లమెంట్ సభ్యుడు గోరంట్ల మాధవ్‌గారిపై అసభ్యకర వీడియోతో దుష్ప్రచారం చేయడం తగదు.వైకాపామంత్రులు,ఇతరనేతలు ఇందులో కుట్ర ఉందని అంటున్నారు.మరోవైపు గవర్నర్‌గారు, జాతీయ మహిళా కమిషన్ ఈఉదంతంపై తీవ్రంగా స్పందించారు. ఇప్పటికే అధికార పక్షం నేతలు ఈ అంశంపై ఎవరికి తోచిన విధంగా వారు విరుద్ధ ప్రకటనలు చేయడంతో ప్రజల్లో పలు అనుమానాలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో మాధవ్‌పై నింద తొలగించుకోవాలంటే సి.బి.ఐ దర్యాప్తుచేయించాలి.ప్రభుత్వం ఈ విషయం ఇంతటితో వదిలేస్తే మాజీ మంత్రి నాని చెప్పినట్లు మరికొంత మంది నేతలపై ఇలాంటి వీడియోలు విడుదల అవ్వొచ్చు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సాగుపై రైతన్న అనాసక్తి

సేద్యపు ఖర్చులు పెరగడం, ఆదాయం పడిపోవడంతో కౌలు రైతులు మాగాణి భూములసాగుపై అనాసక్తి కనబరుస్తున్నారు. సాగు పెట్టుబడి ఖర్చులు భారీగా పెరగడం ఫలితంగా రాబడి తక్కువగా ఉండటం దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తుంది. ఎకరా పొలంలో వరి సాగు చేయడానికి 35వేల రూపాయల వరకు ఖర్చవుతుంది. పెద్దమొత్తంలో ఖర్చుపెడుతూ నాలుగు నెలల పాటు పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటే చివరికి కష్టాలేమిగలడం అన్నదాతలకు కన్నీళ్లుతెప్పిస్తున్నాయి. దీంతో పొలాలను బీడుగా వదిలేస్తున్నారు. రైతులు పంటలు సాగు చేయడానికి ముందుకు రాకపోవడంతో వ్యవసాయ పనులపై ఆధారపడిన కూలీలు పనులు దొరకక అర్థాకలితో అలమటిస్తున్నారు. వ్యవసాయరంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రజాస్వామ్యం అంధకారంలోకి..

భారతదేశంలో ప్రజాస్వామ్యం అంధకారంలోకి వెళుతుంది. ప్రజలపై రాజకీయ శక్తులు అఘాయిత్యాలు అధికమై ప్రజలు స్వేచ్ఛగా స్వతంత్రంగా నివసించలేక తీవ్ర వేదనలకు గురి అవుతున్నారు. సామాన్యులపై రాజకీయ శక్తుల ఆగడాలు అధికమై ప్రజాస్వామ్యరాజ్యంలో శాంతియుతంగా బతికే అవకాశం లేకుండా పోతుంది. దేశంలో వ్యవస్థలు చట్టాలు కూడా నేరస్తులకు రాజకీయశక్తులకు అనుకూలంగా పలుకుతూ ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. ప్రజలు శాంతియుతంగా స్వేచ్ఛగా బతికినాడే ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకోవచ్చు.

-డి. చాంద్‌బాషా, కర్నూలు

### నాయకుల భాషతీరు మారాలి

ఇటీవల పలుసందర్భాలలో వివిధ రాజకీయపార్టీల నాయకులు మాట్లాడే భాషతీరు సమంజసంగా లేదు.ప్రజల ఓట్లచే చట్టసభలకు ఎన్నికైన నేతలుతమ హుందాతనాన్నికోల్పోయి అసభ్యంగా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకే కలంకం, మాయని మచ్చ. వివిధ పార్టీల నాయకులు ఆయా పార్టీల సమావేశాలు, బహిరంగ సభలలో ప్రత్యర్థి పార్టీల నాయకుల మీద ఏక వచన సంబోధన చేయడం, అంతు చూస్తా, నాలుక కోస్తా, సమాధి కడుత,లాంటి చెప్పరాని మాటలు మాట్లాడుతూ వారి ప్రతిష్టను వారే దిగజార్చుకుంటూ ఉంటున్నారు. రాజకీయ నాయకులు ఇప్పటికైన తమ నోటి దురుసు తగ్గించుకుని హుందాగా వ్యవహరించడం నేర్చుకోవాలి. ఇటీవల ఒక పార్టీ బహిరంగ సభలో అద్దంకి దయాకర్ పరుష పదజాలంతో కోమటిరెడ్డి వెంకటరెడ్డిను దూషించి,తక్షణమే క్షమాపణలు కోరిఅభాసుపాలు కావడం, పి.సి.సి అధ్యక్షులు కూడా సారీ చెప్పడం ప్రజలు గమనిస్తూ ఉన్నారు. ఆదర్శంగా నిలుస్తూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.

- కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

### ఫ్యామిలీ డాక్టర్ ఎక్కడ?

ఈ నెల 15వ తేదీనుంచి ప్రతి గ్రామంలోనూ ఫ్యామిలీ డాక్టర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినా, అది ఎక్కడా అమలులోకి రాలేదు. వాస్తవానికి ఇప్పుడున్న వైద్యశాలల్లోనే తగినంతమంది వైద్యులు లేరు. వైద్య పరికరాలు పనిచేయని దుస్థితి. మందుల, సిబ్బంది కొరతతో ప్రజలకు వైద్యసేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఇప్పటికే వైద్యశాఖలో వందల కోట్ల రూపాయల బిల్లులు చెల్లింపులకు నోచుకోవడం లేదు. ఈ నేపథ్యంలో అదనపు ఖర్చుతో కూడిన ఈ ఫ్యామిలీ డాక్టర్ పథకం ఆచరణ సాధ్యం కాదు. ఆర్భాటపు ప్రకటనలతో అభాసుపాలవడం తప్పితే ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### విలువల పతనం

నరనరాన కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఆ పార్టీలో ఎంతో కాలంగా ఉన్న రాజ్‌గోపాల్ బిజెపిలో చేరటం హర్షణీయం కాదు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ ఎంతో మేలు చేసింది. పదవుల నిచ్చి గౌరవించింది. అయితే బిజెపి పంచన చేరి అంతా మరచి పోయారు. ఏరుదాటిన రాజగోపాల్ తెప్పతగల బెట్టేశారు. ఒక పార్టీలో ఉండి మరో పార్టీలోకి ఫిరాయింపులు చేయడం ప్రజలను మోసగించడమే అవుతుంది. ఫిరాయింపులు చేసిన నాయకులపై చర్యలు తీసుకునేలా చట్టం తేవాలి.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నాం

**మంగళగిరి, ఆగష్టు 16, ప్రభాతవార్త :**రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఓ పెద్ద కుంభకోణం వచ్చేవారం బయట పెట్టబోతున్నట్లు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.మంగళగిరి పట్టణంలోని టిప్పర్ల బజార్‌లోని సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ 10వ తరగతి పాస్ డిగ్రీ ఫెయిల్ అయిన తెలివితేటలు సీఎం జగన్ రెడ్డి వని ఎద్దేవచేశారు.జగన్మోహన్‌రెడ్డి హాయంలో రా ష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు ఏమి లేవని,రాష్ట్రం నుంచి వెళ్ళిపోయిన పరిశ్రమలు తప్ప అని ఎద్దేవాచేశారు.పెట్టుబడులు పెట్టాలంటే సీఎంఓలో వాటా ఎంత



ఇవ్వాలి అనేచర్చ జరుగుతుందని ఆరోపించారు.గత 3ఏళ్ళలో రాష్ట్రానికి తెచ్చిన పరిశ్రమలపై శ్వేతపత్రం విడుదలు చేస్తే చర్చకు సిద్ధమని నారా లోకేష్ సవాలు విసిరారు.జగన్మోహనరెడ్డి రిబ్బన్ కటింగ్ చేస్తున్న ప్రతి పరిశ్రమ తెలుగుదేశం ప్రభుత్వం కృషి ఫలితమే అని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలో 5లక్షల ఉద్యోగుల కల్పన జరిగిందని జగన్ ప్రభుత్వమే ఒప్పుకుందని చెప్పారు.దాదాపు 500హామీలుఇచ్చిమాట తప్పి మడమ తిప్పిన జగన్మోహనరెడ్డిని 175నియోజకవర్గాలు గెలిపించాలా? అని ప్రశ్నించారు.

**-సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రం ప్రారంభం**

మంగళగిరి పట్టణంలోని టిప్పర్ల బజార్‌లో సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు.నియోజకవర్గంలో పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు ప్రారంభమైన సంజీవని ఆరోగ్యకేంద్రం.ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రుల చుట్టు తిరగలేని డబ్బు ఖర్చు చేయలేని నిరుపేదలు మద్యతరగతి ప్రజల కోసం సంజీవని ఆరోగ్యకేంద్రం ఏర్పాటు చేశారు.ఒక జనరల్ ఫిజిషియన్ అయిన డాక్టర్ క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్,ఫిమేల్ నర్స్ కాంపౌండర్.ఆరోగ్యకేంద్రంలోనే 200కి పైగా రోగనిర్ధారణ పరీక్షలు కూడా పూర్తిగా ఉచితంగా చేసే విధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అవసరమైనవారికి ముందుకు కూడా ఉచితంగా అందజేయడం జరగుతుందని తెలిపారు.అందరికీ ఆరోగ్యమస్తు,ప్రతి ఇంటికి శుభమస్తు అనే నినాదంతో అందుబాటులోనికి ఈ ఆరోగ్య కేంద్రాన్ని తీసుకొని వచ్చినట్లు తెలిపారు.మంగళగిరిలో విజయవంతం అయిన కార్యక్రమాలు,అధికారంలోనికి రాగానే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామన్నారు.

# జిడిసిసిలో డిపాజిట్లపై అధిక వడ్డి

## - బ్యాంకు ఛైర్మన్ లాలుపురం రాము

**గుంటూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో(జిడిసిసిబి)లో డిపాజిట్లపై అధిక వడ్డీ ఇస్తున్నట్లు బ్యాంకు ఛైర్మర్ రాతంశెట్టి సీతారామాంజనేయులు(లాలుపురం రాము) తెలిపారు. మంగళవారం గుంటూరు బ్రాడీపేట 2వ లైనులోని ప్రధాన కార్యాలయంలో డిపాజిట్ మొబిలైజేషన్ కాంపెయిన్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ అన్ని బ్యాంకుల్లో కన్నా అధికంగా డిపాజిట్లపై 7% వడ్డి ఇస్తున్నామన్నారు. సీనియర్




సిటిజన్లకు 7.5% వడ్డి ఇస్తున్నట్లు చెప్పారు. ఈనెల 16 నుంచి సెప్టెంబరు 15వ తేదీ వరకు జరిగే మొబిలైజేషన్ కాంపెయిన్‌ను విజయవంతం చేయాలని కోరారు. అలాగే బంగారు ఆభరణాలపై కేవలం 9% వడ్డీకేరూ.10లక్షల వరకు రుణ సౌకర్యం కల్పిస్తున్నామని సూచించారు. గ్రాము బంగారానికి అత్యధికంగా రూ.3,500లు ఇస్తున్నామని అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 42బ్రాంచీలలో పటిష్టమైన నెట్ వర్క్‌తో బ్యాంకు రూ.5200ల కోట్ల పైబడిన వ్యాపార పరిమాణంతో రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలతో పాటుగా డ్వాక్రా గ్రూపులకు రుణాలు ఇస్తున్నామన్నారు. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా డిపాజిట్లు చేసిన వారిని రాముతో పాటుగా సీఈవో కృష్ణవేణిలు అభినందించారు. కార్యక్రమంలో జీఎం భాను, ఓయస్‌డి రమేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం పునరంకితమైన వాజ్‌పేయి జీవితం

**గుంటూరు అర్బన్, ఆగష్టు 16, ప్రభాతవార్త :** దేశం కోసం పునరంకితమైన భరతమాత ముద్దుబిడ్డ, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జీవితం స్ఫూర్తిదాయకమని కేంద్ర కార్మిక సంక్షేమ



వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న భాజపా నేతలు వల్లూరి తదితరులు

బోర్డు ఛైర్మన్ వల్లూరు జయప్రకాష్ నారాయణ పేర్కొన్నారు.మంగళవారం బిజేపి వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీప్రధాని,భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 4వ వర్ధంతి కార్యక్రమం స్థానిక లాలుపురం రోడ్డులోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వల్లూరి మాట్లాడుతూ పొక్రాన్ అణుపరీక్షలు నిర్వహించి శత్రుదేశాల వెన్నులో వణుకు పుట్టించేలా వాజ్‌పేయి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారన్నారు.అవినీతి రహిత పాలన అందించి రాజకీయాలకే వన్నె తెచ్చిన మహానీయుడని కొనియాడారు.తొలుత నేతలు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో భాజపా నేతలు రాచమల్లు భాస్కర్,కుమార్ గౌడ్,అప్పిశెట్టి రంగా,పాలపాటి రవికుమార్,భీమినేని చంద్రశేఖర్,వెలగలేటి గంగాధర్,కంతేటి బ్రహ్మయ్య,వనమా నరేంద్ర,బుల్లిబాబు,జితేంద్రగుప్తా,తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు వార్త

### నాగార్జునసాగర్ ప్రాంతంలో పల్నాడు జిల్లా కలెక్టర్

# సుడిగాలి పర్యటన

**విజయపురిసౌత్, ఆగష్టు 16 ప్రభాతవార్త :** మాచర్ల నియోజకవర్గ పరిధిలోని నాగార్జునసాగర్ ప్రాంతంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సుడిగాలి పర్యటన చేశారు. జిల్లా విభజన తరువాత తొలిసారిగా నాగార్జునసాగర్ సమీపంలోని విజయపురిసౌత్ పర్యాటక ప్రాంతమైన లాంచీస్టేషన్‌ను సందర్శించారు. జిల్లా పర్యాటకశాఖ, పలు శాఖల అధికారులతో కలిసి ఈ



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

ప్రాంతంలో పర్యటించారు. లాంచీస్టేషన్ నుంచి నాగార్జునకొండను సందర్శించి అక్కడ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. నాగార్జున సాగర్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దేందుకు అవసరమైన భూమిని సేకరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. నాగార్జునసాగర్ డ్యామ్, ఎన్‌ఎస్పీగెస్ట్ హౌస్, డ్యామ్ కుడి కాలువ, లాంచీస్టేషన్ పక్కనున్న టూరిజం స్థలాన్ని, పురావస్తు శాఖ భవనం ఎదురుగా ఉన్న స్థలాలను జిల్లా అధికారులు గుర్తించి వివరాలను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. అనంతరం ఎత్తిపోతల జలపాత గెస్ట్‌హౌస్ వద్ద ఆయాశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాగార్జునసాగర్ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దే విధంగా గౌతంబుద్ధ యకూ పార్కు, ఎత్తిపోతల 20 లక్స్‌తో అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని ప్రతిపాదించారు. నిర్దేశించిన సమయంలో ప్రణాళికలు తయారు చేసి పంపాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అధికారులకు నియమిత కాలాన్ని ఇచ్చి అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా పర్యటకశాఖ ఇన్‌ఛార్జి అధికారి బెన్ని, పర్యాటకశాఖ ఇంజనీర్లు మురళీధర్, డ్వామా పి.డి.జోషప్‌కుమార్, డిఆర్‌డిఏ పిడి ప్రేమ్‌రాజ్, గురజాల ఆర్డీవో అద్దయ్య, తహశీల్దార్ రమేష్‌కుమార్, ఎంపిడిఓ సురేష్‌కుమార్, టూరిజం జిల్లా ఇన్‌ఛార్జి బెన్ని, దత్తకుమార్ పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవ వేడుకలు

**మంగళగిరి, ఆగష్టు 16, ప్రభాతవార్త :** మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాలు చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కంకణాల శంకర్ మీడియాతో మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి ఆయురారోగ్యాలు,సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ దేవుడ్ని కోరుకుంటూ ప్రత్యేకపూజలు నిర్వహించినట్లు తెలిపారు.చిరంజీవి చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బ్లడ్‌బ్యాంక్,ఐ బ్యాంక్ ను రెండు దశాబ్ధాలుగా నిర్వహిస్తూ ఎందరికో ప్రాణదానం,నేత్రదానం చేసిన గొప్ప మానవతావాది మెగాస్టార్ చిరంజీవి అని అన్నారు.కరోనా కష్టకాలంలో ఆక్సిజన్ బ్యాంక్ నిర్వహించి ఎంతోమంది ప్రాణాలు కాపాడిన గొప్ప మనస్సున్న వ్యక్తి చిరంజీవి అని కొనియాడారు.అటువంటి మెగాస్టార్ సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా మరింత విస్తృతంగా కొనసాగుతాయని ఆయన పిలుపుతో అభిమాన సంఘాలు ఎప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటాయని తెలిపారు.చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా బుధవారం అనాధ శరణాలయంలో పిల్లలకు పండ్లు పంపిణీ,గురువారం పిల్లలకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు సందు రామకృష్ణ,కాపరౌతు సుందరయ్య,బూనం రామారావు,దేవరకొండ సురేష్,వంశీ,నాగభూషణం,తదితరులు పాల్గొన్నారు.

# 20న ఏఎన్‌యు స్నాతకోత్సవం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు16, ప్రభాతవార్త:** ఏఎన్‌యు 37, 38వ స్నాతకోత్సవం తేదీని ఖరారు చేశారు. ఈమేరకు గవర్నర్ కార్యాలయం స్పెషల్ ఛీఫ్ సెక్రటరి నుంచి వైస్-ఛాన్సలర్‌కు సమాచారం అందింది. ఈనెల 20వ తేదీన స్నాతకోత్సవం నిర్వహణకు ఏర్పాటుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ అధ్యక్షత వహించనున్నారు. యూనివర్సిటీ పూర్వ విద్యార్థి ప్రస్తుత సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ ఎన్.వి.రమణ ముఖ్యఅతిథిగా పాల్గొని గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ చేతులమీదుగా అందుకోనున్నారు. ఉదయం 11.30గం.లకు ఇక్కడి డైక్మన్ ఆడిటోరియంలో స్నాతకోత్సవం



ఆచార్య నాగార్జునుని విగ్రహం వద్ద వీసి రాజశేఖర్, రెక్టార్, రిజిస్ట్రార్, అధికారులు

ప్రారంభంకానుంది. స్నాతకోత్సవం తేదీ ఖరారు కావడంతో మంగళవారం వీసి ఆచార్య పి.రాజశేఖర్ ఆయా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. స్నాతకోత్సవం జరిగే రోజు చేయాల్సిన ఏర్పాట్లపై ఆయన సమీక్ష చేశారు. ఇంకా కేవలం 4 రోజులే ఉండటంతో ప్రతీ ఒక్కరు బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. స్నాతకోత్సవ కమిటీలు ఎప్పటికప్పుడు వారికి అప్పగించిన బాధ్యతలను పరిశీలించుకోవాలని సూచించారు. గతంలో చేసిన స్నాతకోత్సవాలలో ఏవైనా లోపాలుంటే అవి పునరావృతం కాకుండా చూడాలన్నారు. కమిటీల్లో ఓవరాల్ సూపర్‌విజన్, సైటేషన్ ప్రిపరేషన్, సభావేదిక ఏర్పాట్లు, రిసెప్షన్ అండ్ హాస్పిటాలిటీ, డిగ్రీ ప్రదానం, వాలంటీర్లు, ప్రెస్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, ట్రాన్స్‌పోర్ట్, అనౌన్స్‌మెంట్ కమిటీలు సమయపాలన పాటించాలని వీసి ఆదేశించారు. ఈ సమావేశంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ బి.కరుణ, డీన్‌లు, విభాగాధిపతులు, కోఆర్డినేటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# జిఎంసీ అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**గుంటూరు నగరపాలక సంస్థ, ఆగష్టు 16, ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని వివిధ నగరపాలక సంస్థల్లో పురపాలక సంస్థల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అద్యక్షులు ఈదులమూడి మధుబాబు



మంత్రి ఆదిమూలపు సురేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

మంగళవారం రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి ఆదిమూలపు సురేష్‌కు క్యాంపు కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేశారు. నవరత్నాలను కార్మికులందరికీ వర్తింపచేయాలని,మున్సిపల్ శాఖలోని 30కేటగిరిలలో విధులు నిర్వహిస్తున్న నాన్ పిహెచ్ కార్మికులను వెబ్‌సైట్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా చూపటం వలన సంక్షేమ పధకాలు ఆయా కార్మికులకు అందటం లేదని పేర్కొన్నారు.కార్మికులను విభజించి పాలించటం తగదని అన్నారు.అవుట్ సోర్సింగ్ కార్మికులందర్ని పర్మినెంట్ చేయాలని ఈ సందర్భంగా మంత్రికి విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్ళిపరిష్కరించే దిశగా ఆలోచన చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు మధుబాబు పేర్కొన్నారు.గంజి రామ్మూర్తి,దేశావత్ నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కోరమాండల్ కృషి

**గుంటూరు, ఆగష్టు 16, ప్రభాతవార్తః** పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనతో పాటుగా విద్యాభివృద్ధికి కోరమాండల్ సంస్థ కృషిచేస్తోందని సంస్థ రీజినల్ బిజినెస్ హెడ్ కేఎస్‌ఆర్ చక్రవర్తి అన్నారు. ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్



ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తాగునీటి ఆర్వో ప్లాంట్‌ను మంగళవారంఆయనతో పాటుగా స్థానిక జడ్పీటీసీ వి.కృష్ణారెడ్డిలు ముఖ్యఅతిధులుగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం చక్రవర్తి మాట్లాడుతూ సుమారు రూ.4లక్షల వ్యవయంతో తాగునీటిశుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు 21 పాఠశాలల్లో వీటిని నెలకొల్పామని సూచించారు. అలాగే విద్యార్థులకు ఆట సామాగ్రిని అందించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో సంస్థ ఏజీఎం ఎంఎస్ రెడ్డి, జీఎం ఎస్.హరి, ప్రధానోపాధ్యాయులు ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.

# యార్డుకు 32వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, ఆగష్టు16,ప్రభాతవార్త :**

గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 32,133 బస్తాల మిర్చి మంగళవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 33,467 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 6,211 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.7,000నుంచి 25,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.19,000నుంచి 26,000 వరకు, 273 నంబర్ రకం రూ.16,500 నుంచి రూ.22,500 వరకు, 341 నంబర్ రకం రూ.12,000 నుంచి 25,000 వరకు, తేజ రకం రూ.8,000నుంచి రూ.24,000వరకు, బాడిగి రూ.17,000 నుంచి 27,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.12,000 వరకు ధరపలికింది.

# నగరపాలక సంస్థ మేనేజర్‌గా శివన్నారాయణ

**గుంటూరు నగరపాలక సంస్థ, ఆగష్టు 16, ప్రభాతవార్త :**

గుంటూరు నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల అధిపతులైన సూపరింటెండెంట్‌లను పరిపాలన సౌలభ్యం కొరకు అంతర్గత బదిలీలు మంగళవారం జరిగాయి.ఈ బదిలీల్లో మేనేజర్‌గా వైవిఎస్ శివన్నారాయణ నియమితులు కాగా, వి.వెంకటరామయ్యను 'ఏ' సెక్షన్‌కు ఎ.రవికిరణ్‌రెడ్డిని అకౌంటెంట్-1కు గా బదిలీ చేశారు.ఎస్ సిరిల్‌పాల్ ను 'జి' సెక్షన్ సూపరింటెడెంట్‌గా కె.సాంబశివరావు ఉపాసెల్‌కు సూపరింటెండెంట్‌గా నియమితులయ్యారు.ఆయా సూపరింటెండెంట్‌లు అందరూ తక్షణం బాధ్యతలు తీసుకోవాలని కమీషనర్ జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# నేటి నుంచి ఏపిపీసెట్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు16, ప్రభాతవార్త:**

ఏపిలో బిపిఇడి, యూజిడిపిడి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించనున్న ఏపిపీసెట్-2022 దేహదారుఢ్య పరీక్షలు బుధవారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని పీసెట్ కన్వీనర్ డాక్టర్ పి.జాన్సన్ తెలిపారు. ఈపరీక్షల్లో అభ్యర్థికి ఏదైనా ఎంపిక చేసిన ఆటలో ప్రావీణ్యం చూపాల్సి ఉంటుంది. ఈ ప్రావీణ్యంతోనే అభ్యర్థికి మార్కులు కేటాయించనున్నారు. పీసెట్‌కు సంబందించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని జాన్సన్ వెల్లడించారు.

**యంఎస్సీ యోగా కోర్సులో ప్రవేశాలకు నోటిఫికేషన్**

వర్సిటీలోని య ంఎస్సీ యోగా, డిప్లమో ఇన్ యోగా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.పి.ఎస్.పాల్‌కుమార్ తెలిపారు. అసక్తిగల వారు వ్యాయామ కళాశాలను సంప్రదించాలని సూచించారు. ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు 9440315340, 7396458123లలో సంప్రదించాలని పాల్‌కుమార్ పేర్కొన్నారు.

# ప్రపంచ గమనానికి భారత్ దిక్సూచి

**-గ్లోబల్ ఆర్థికవనరుగా రూపాంతరం**

**-అన్ని రంగాల్లో విస్తృత అభివృద్ధి**

**-స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో ఏఎన్‌యు వీసీ**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 16, ప్రభాతవార్త :** ఆధునిక ప్రపంచ గమనానికి భారతదేశం దిక్సూచీగా రూపాంతరం చెందిందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన వీసి రాజశేఖర్ సందేశం ఇచ్చారు. భారతదేశం స్వాతంత్ర్య సంగ్రామం నుంచి నేటివరకు సాగిన అభివృద్ధిని విశదీకరించారు. పేదరికం, నిరక్షరాస్యత నుంచి అనూహ్య వృద్ధి సాధించామన్నారు. మొదట వచ్చిన వ్యవసాయ విప్లవం, తర్వాత పాలవిప్లవం అనంతరం వచ్చిన నీలి విప్లవాలు దేశాన్ని అగ్రస్థానంలో నిలిపాయన్నారు. దౌత్య దేశాలతో ఎప్పటికప్పుడు స్నేహభావాన్ని పెంపొందించుకుంటూ అంతర్జాతీయ వేదికలపై టెర్రరిజానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటుందన్నారు. దేశంలో ఉన్న భిన్నమతాలు, ప్రాంతాలు, సంస్కృతులను ఏకంచేసి భిన్నత్వంలో ఏకత్వ దేశంగా ఎదిగిందన్నారు. ఈ క్రమంలో దేశం బలమైన దేశంగా ఎదుగుతూనే ఉందన్నారు. పోలీయో రహిత దేశంగా ప్రపంచంలో భారత్ నెం.1 స్థానంలో ఉందని, మసూచిలను పారద్రోలామన్నారు. ఇక ప్రపంచాన్ని గడగడ లాడించిన కోవిడ్19ను భారత్ విజయవంతంగా ఎదుర్కొందని వివరించారు. ఈ విషయంలో ప్రపంచదేశాలను భారత్ దాటిందని పేర్కొన్నారు. ప్రపంచ ఫార్మారంగంకు భారత్ వేదికగా నిలుస్తుందన్నారు. స్పేస్ టెక్నాలజీ న్యూక్లియర్ విఫణిరంగంలో ఆశించిన




ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో సందేశం ఇస్తున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్

విధంగా దేశం వృద్ధిలోకి వచ్చిందన్నారు. దేశంలో ప్రపంచస్థాయి ఇంజనీర్లు, సిఈఓలు, డాక్టర్లు, ఫిల్మ్ ఇండస్ట్రీలు, క్రియేటర్‌లు ఉన్నారన్నారు. 46ఏళ్ళ ఏఎన్‌యు 10విభాగాలతో ప్రారంభమై నేడు 54విభాగాలుగా, 6కళాశాలుగా రూపాంతరం చెందిందన్నారు.

గడిచిన రెండేళ్ళ కాలంలో 88అంతర్జాతీయ, 18జాతీయ, రెండు రికార్డులు, మూడు అవార్డులు మూడు సర్టిఫికేట్‌లును సాధించి వరల్డ్ క్లాస్ యూనివర్సిటీగా నిలిచిందన్నారు. దేశంలో ఉన్న యువత ప్రజాస్వామ్య విలువలపై, కాస్ట్ ఓటింగ్, క్యాస్ట్ ఓటింగ్, పేదరిక నిర్మూలన వంటి విషయాలపై సమగ్ర అధ్యయనం చేసి దేశాన్ని అభివృద్ధి మార్గాలను అన్వేషించాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో త్యాగధనుల త్యాగాలను మరువద్దని సూచించారు. ఈ వేడుకల్లో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ను పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ బి.కరుణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాసరెడ్డి, గంగాధర్‌రావు, పిపిఎస్ పాల్‌కుమార్, ప్రమీలారాణి, పాలకమండలి సభ్యులు డీన్‌లు, విభాగాధిపతులు, కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు. ఆర్కిటెక్చర్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య సభాధ్యక్షత వహించి నిరాడంబరంగా వేడుకలు నిర్వహించారు.

ప్రభాత వార్త
స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను
విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన
స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు
మాచర్ల, పిడుగురాళ్ల, ప్రత్తిపాడు, సత్తెనపల్లి, పెదకూరపాడు, పెదకాకాని, దుగ్గిరాల, నిజాంపట్నం, చెరుకుపల్లి, మేడికొండూరు, చేబ్రోలు
ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు
యూనిట్ కార్యాలయము
NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు
ఫోన్: 9848171767

## దాక్షిణ్యలో ఆజాది కా అమృత్ మహోత్సవ్



**గుంటూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:** గుంటూరు నగర శివారు స్వర్ణభారతినగర్ సమీపంలోని దాక్షిణ్య దివ్యాంగుల శిక్షణా సంస్థలో ఆజాది కా అమృత్ మహోత్సవాలు ఘనంగానిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు అంశాల్లో పోటీలు జరిపారు. కార్యక్రమానికి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు వీల్‌ఛైర్‌లను, వాకర్స్‌ను ఆయన బహూకరించారు. అనంతరం కన్నా మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని, ప్రస్తుతం మనం పొందుతున్న స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగఫలమని కొనియాడారు. కార్యక్రమంలో భాజపా నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జయప్రకాష్ నారాయణ, దాక్షిణ్య సంస్థల వ్యవస్థాపకులు, ఛైర్మన్ డాక్టర్ టీవీ రావు, సంస్థ కమిటీ సభ్యులు రావుల వెంకయ్యనాయుడు, రాము పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త




## పోతవరంలో సచివాలయంలో ఆకస్మిక తనిఖీ

**చిలకలూరిపేట, ఆగస్టు16,ప్రభాతావార్త:** మండలంలోని పోతవరం గ్రామంలో సచివాలయాన్ని మంగళవారం తహసిల్దార్ జి సుజాత ఆకస్మికంగా తనిఖీచేసారు. ఈ సందర్భంగా రికార్డులన్నింటిని పరిశీలించారు. అనంతరం రాజాపేట గ్రామమందుగల జాయింట్ అజమాయిషికి సంబందించిన పంట నమోదును ఆమె పరిశీలించారు. అదేవిధంగా పోతవరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ భవన పనులను పర్యవేక్షించారు. త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తిచేయాలని సంబందిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.



## కళాకారులకు కళాశ్రీ జాతీయ పురస్కారాలు

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని శ్రీపద్మావతి కల్యాణ వేదికపై 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీ టి.వి.ఛైర్మన్ చిట్టినేని లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌ను పురస్కరించుకొని కళాకారులకు శ్రీటివి జాతీయ కళాశ్రీ పురస్కారాల సభ జరిగింది.



ముఖ్యఅతిథిగా జవహర్‌లాల్ ఐఎఎస్, గౌరవాతిథిగా పూర్వ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్,ఆత్మీయ అతిథిగా డిజిఎం యూనియన్ బ్యాంక్ ఏ.రవికుమార్,డాక్టర్ విజయమోహన్,తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.పురస్కార గ్రహీతులుగా బొల్లెళ్ళపాటి సాయి,జబర్దస్త్ అప్పారావు,డాక్టర్ పి.విజయ,దామోదర గణపతిరావు, జి.గోపాలకృష్ణ,డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి,బి.వేదయ్య,డాక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.అతిధులు మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించడం కళకు సేవలందించడం ఒక విశేషమని అన్నారు.తెలుగు భాషకోసం నిరంతరం కృషిచేస్తున్న చిట్టినేని శ్రీటివి వారిని ప్రశంసించారు.తొలుత చిట్టినేని లక్ష్మీనారాయణ రచించి గీతాలతో సంగీత విభావరి,చిట్టినేని రచించి స్వరపరిచిన నా తెలుగుభాష వీడియో గీతం మండలి బుద ్ధప్రసాద్ ఆవిష్కరించారు.సభానంతరం కళాకారులను సంస్థ అతిధులను ఘనంగా సత్కరించారు.

## ధర్మాచరణతోనే దేశసౌభాగ్యం సౌభ్రాతృత్వం

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని,హైదరాబాదుకు చెందిన శ్రీ కల్వకొలను చిత్తరంజన్‌దాస్ స్మారక సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పండరీపురంలో శ్రీయాజ్ఞవల్క్య క్షేత్రంలో మంగళవారం "భారత దేశ సౌభ్రాతృత్వం--ధర్మపరిరక్షణలో గాయత్రిమంత్ర అనుష్టానం విషయంమీద సదస్సులో వందలాది గాయత్రిమంత్ర అనుష్టాతలైన



కుటుంబాలు పాల్గొన్నాయి.ప్రతి బ్రాహ్మనుడు వారికి మన సనాతన ధర్మం నిర్ధేశించిన నిత్య సంధ్యోపాసన,గాయత్రి మంత్రానుష్టానం ద్వారా ధర్మాచరణ చేయాలని పిలుపునిచ్చారు.కల్వకొలను చిత్తరంజన్‌దాస్ స్మారక సేవా సంస్థకు ఆధ్యాత్మిక అనుబంధ సంస్థ సంధ్యావందన అభ్యసన శిక్షణ సమితి ద్వారా ప్రతినెలా ఉచిత ఆన్‌లైన్ శిక్షణ శిబిరాల ద్వారా ఉచితంగా ముద్రా సహితంగా గురుముఖత: ఉపనీతులైన బ్రాహ్మణులకు సంధ్యావందనంలో శిక్షణ ఇస్తుందని మరియు కేవలం లోకకళ్యాణమే సంకల్పంగా సంకల్పించిన శతకోటి గాయత్రి మంత్ర జపయజ్ఞము ద్వారా తప్పకుండా విశ్వశాంతి సాధ్యమని ఉద్బోధించారు.సంస్థ కార్యక్రమాల వివరాలను తెలుసుకొని భాగస్వాములవడానికి సంస్థ ఫోన్‌నంబర్లు 9494877070 / 9494877171లలో సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల అన్ని జిల్లాలు,బెంగళూరు నుంచి సంస్థ ప్రతినిధులతో పాటు కౌతా శ్రీరామచంద్రమూర్తి,కొండా సాయిబాబు,కౌతా భాస్కరశర్మ,మిర్తిపాటి వెంకట రామయ్య,నిమ్మగడ్డ మురళీధరరావు,ఖండవిల్లి సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

## పాటిబండ్ల సీతారామయ్య సిబిఎస్ఈ పాఠశాల అధ్యక్షులు గంటా మృతి



**గుంటూరు విద్య, ఆగష్టు 16, ప్రభాతవార్త :** శ్రీ పాటిబండ్ల సీతారామయ్య సిబిఎస్ఈ పాఠశాల ప్రెసిడెంట్ గంటా సుబ్బారావు మంగళవారం స్వర్గస్తులయ్యారు.ఆయన శ్రీపాటిబండ్ల సీతారామయ్య స్కూల్లో 1969నుంచి 1993వరకు 25ఏళ్ళపాటు ప్రధానోపాధ్యా యులుగా పని చేశారు.ఆయన దగ్గర విద్యనభ్యసించిన ఎందరో విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారు.2019లో శ్రీ పాటిబండ్ల సీతారామయ్య స్కూల్ పాలకవర్గ అధ్యక్షులుగా నియమితులై విశేషమైన సేవలనందించి పాఠశాల పురోభివృద్ధికి దోహదం చేశారు.ఆయన మరణానికి పాఠశాల పాలకవర్గ సభ్యులు,సిబ్బంది,పూర్వ విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

## స్టీల్ ప్లాంట్ ఎల్ఐసి లాంటి ప్రతిష్టాత్మక సంస్థల్ని ప్రభుత్వమే నిర్వహించాలి

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 16, ప్రభాతవార్త :** ప్రభుత్వ రంగ సంస్థల్ని వదిలించుకోవడమే లాభదాయకం అన్న తప్పుడు భావాన్ని ప్రభుత్వం వదులుకోవాలని స్టీల్ ప్లాంట్,ఎల్ఐసి లాంటి ప్రతిష్టాత్మక సంస్థల్ని ప్రభుత్వమే నిర్వహించాలని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన వక్తలు విజ్ఞప్తి చేశారు.సమావేశంలో రచయిత



బండి జమదగ్ని మాట్లాడుతూ 75ఏళ్ళ ప్రయాణంలో విజయాల్ని గుర్తిస్తూ లోపాల్ని అధిగమించేలా ప్రణాళికల్ని ఆలోచిస్తూ ఆశావాదంతో అడుగులు వేయాల్సిన సమయం ఇదన్నారు.రాజ్యాంగంలో రాసుకున్న సామాజిక,ఆర్థిక సమానత్వం లాంటి ఆశయాల్నిసాధించి ఆదర్శ రాజ్యంగా రూపొందించే ప్రక్రియ లేమితో గుర్తించాలన్నారు.విశ్రాంత ఆర్టీసీ అధికారి విఎస్ఎన్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ భావాల పట్ల అసహనం పెరుగుతోందని ఇది ప్రమాదకర దోరణి అన్నారు.మార్కెట్ శక్తులకు అపరిమిత స్వేచ్ఛ నివ్వరాదన్నారు.ఇలాంటి లోపాల్ని అవాంతరాల్ని దాటి దూసుకుపోయే శక్తి భారత్ కి ఉందన్నారు.చర్చలో మురళీకృష్ణ,సుబ్బారెడ్డి,ప్రసాద్‌లు ప్రసంగించారు.

## ఇంఫాక్ట్ ఫీజుభారం దారుణం,ప్రజావ్యతిరేకం

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 16, ప్రభాతవార్త :** ఇప్పటికే అనేక పన్నులతో సతమతమవుతున ్న ప్రజలపై ఎ.పి.ప్రభుత్వం ఇంపాక్ట్ ఫీజుభారం మోపటం దారుణం,ప్రజావ్యతిరేకమని అవగాహన సంస్థ ఖండిస్తుంది.నగర,పట్టణ ప్రజలతో పాటు వివిధ నగరాభివృద్ధి సంస్థల పరిధిలోనికి వచ్చే గ్రామాలకు సైతం ఇంపాక్ట్ ఫీజు వర్తించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం ప్రజావ్యతిరేక చర్య అని అవగాహన సంస్థ ఖండిస్తుంది.ఇళ్ళు, వ్యాపార,వాణిజ్య సముదాయాలు నిర్మించుకోవాలంటే ఇప్పటికే బిల్ ్డింగ్ లైసెన్స్ ఫీజు,బెటర్ మెంట్ ఫీజు, డెవల ప్‌మెంట్ చార్జీలు,డ్రైనేజీ వాటర్ చార్జీలు చెల్లించాలని ఇవన్నీ కాక బిల్డింగ్ ప్లాన్ కోసం అదనంగా ఇంపాక్ట్ ఫీజు కూడా స్థానిక సంస్థలకు చెల్లించాలంటే తడిసి మోపెడవుతుందని అవగాహన సంస్థ పేర్కొంది.

## సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్‌లో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 16, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలోని శ్రీపద్మావతి కళ్యాణ మండపం వేదికగా చైతన ్య గోదావరి గ్రామీణ బ్యాంకు వారి సౌజన్యంతో సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ వారు 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సంబరాలతో పాటు సమరయోధులు,మన్యం వీరుడు అలూ ్లరి సీతారామరాజు 125వ జయంతి,జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 146వ జయంతి సందర్భంగా వారు దేశం కోసం చేసిన



నిస్వార్ధ సేవలను వారి వివరాలను పవర్ పాయింట్ ప్రోగ్రామ్ ద్వారా సినియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ మనే ్న సుబ్బారావు చక్కగా వివరించారు.అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో పాల్గొన ్న ముఖ్యఅతిధి సీఈఓ ఎప్టానిక్స్ ప్రైవేట్, లిమిటెడ్ దాసరి రామకృష ్ణ మరియు అతిధులు మాట్లాడుతూ పలువురు సమరయోధులు స్వాతంత్ర్యంకోసం నిస్వార్థంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన విధానాన్ని వివరించారు. సభలో గౌరవాధ్యక్షులుగా డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ,నూతలపాటి తిరుపతయ్య,విశిష్ట అతిధులుగా రైతునేస్తం పద్మశ్రీ యడ్లపల్లి వెంకటేశ్వరరావు,ఆలయపాలక మండలి అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య,చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ టి.కామేశ్వరరావు,పి.వెంకట లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.సభానంతరం ముఖ్యఅతిది దాసరి రామకృష్ణను,అతిధులను ఘనంగా సత్కరించారు.తొలుత అన్నమయ్య పార్కులోని తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేసి పతాకావిష్కరణ చేశారు.కార్యక్రమాలను చినసుబ్బారావు,కె.బి.నందికేశ్వరరావు పర్యవేక్షించారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

**కొల్లూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్ళటం ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. మంగళవారం కొల్లూరు లాకు సెంటర్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మేరుగ నాగార్జున ఇంటింటికి తిరుగుతూ మూడు



మహిళలతో మాట్లాడుతున్న రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖమంత్రి మేరుగ నాగార్జున

సంవత్సరాలుగా ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు అందినవా లేవా అని అడిగి తెలుసుకున్నారు. తెలియని పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి సమస్యను తీర్చి మళ్ళీ ఓటు అడుగుతా అన్నారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో ఆదరణ ఉంది అని తెలియజేశారు. అందుకు ప్రతి ఇంటి దగ్గర బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎస్ రామకృష్ణ, వైస్ ఎంపిపి మూరాల రాంబాబు, జడ్‌పిటిసి చొప్పర సుబ్బారావు, జిల్లా నాయకులు కూచిపూడి మోషే, చిలకా ప్రకాష్, అరమళ్ళ మధు, వేమూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ బి ఏడుకొండలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైసిపి నాయకులు ఘంటా శివరంగారావు, ఐ సుబ్బారావు, ఎస్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## భర్తపై భార్య ఫిర్యాదు

**కొల్లూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:** భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్తపై కేసు నమోదు చేశామని ఎస్ఐ శామ్యూల్ రాజీవ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కొల్లూరుకు చెందిన తలపాల శిరీషను తన భర్త తలపాల దుర్గారావు రోజూ మద్యం సేవించి వచ్చి చిత్రహింసలు పెడుతున్నాడని, సోమవారం మద్యం సేవించి వచ్చి శిరీషను నోటికి వచ్చినట్లు తిడుతూ కాళ్ళతో తన్నుతుండగా అతని అత్త అడ్డురాగా ఆమెను కూడా కొట్టాడని ఇది తట్టుకోలేని శిరీష భర్తపై ఫిర్యాదు చేసిందని తెలిపారు. వీరికి ఇరువురు పిల్లలు ఉన్నట్లు ఎస్ఐ చెప్పారు.

## కోవిడ్ వాక్సిన్‌ను అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వేయించుకోవాలి

**కొల్లిపర,ఆగస్టు 16 ప్రభాతవార్త:** ప్రభుత్వం కల్పిస్తున్న కోవిడ్ వాక్సిన్‌ను అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వేయించుకోవాలని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని మున్నంగి



ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కొల్లిపరలో వేస్తున్న వాక్సిన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా లక్ష్మీసుధ మాట్లాడుతూ కరోనా పట్ల ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు.వాతావరణంలో వస్తున్న మార్పుల వలన అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు.కోవిడ్ వాక్సిన్ వేయించుకోవటంవలన బలమైన రక్షణ ఇస్తుందనే విసయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.ప్రజలు తగిన జాగ్రత్తగా ఉండాలన్నారు.కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి,ఎఎన్ఎంలు,ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**కొల్లిపర,ఆగస్టు 16 ప్రభాతవార్త:** గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులకు



గ్రామ కార్యదర్శులకు సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎంపిడిఓ శ్రీనివాసులు

సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కురుస్తున్న వర్షాల వలన మురుగునీరు స్థంబించే అవకాశం ఉందన్నారు.ప్రతి గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూచుకోవాలన్నారు.రోడ్ల ప్రక్కన చెత్తా చెదారాన్ని లేకుండా చూచుకోవాలన్నారు.నైదిబ్బలు తొలగింపుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.దోమల నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో ఈఓపిఆర్‌డి సమతావాణి,పరిపాలనాధికారి చంద్ర మోహన్,సీనియర్ అసిస్టెంట్ భీమవరపు మధుసూధనరెడ్డి పాల్గొన్నారు,

## చిన్నారులకు దుస్తులు పంపిణీ

**అమర్తలూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బ్రిటీషర్లకు కొరకరానికొయ్యగా మారిన సర్దార్ గౌతులచ్చన్న బిసిలను బలోపేతం చేయటం కోసం తొలితరంబిసి నాయకులుగా ఆయన చేసిన పోరాటాలు మరువలేనివని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. 76వ స్వాతంత్ర్య దినోత్సవం, సర్దార్ గౌతులచ్చన్న 114వ



అంగన్‌వాడీలోని చిన్నారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ సేవా సమితి ప్రతినిధులు

జయంతి సందర్భంగా కూచిపూడిలో 7 అంగన్‌వాడీకేంద్రాలలో, 76 మంది చిన్నారులకు మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ పర్యవేక్షణలో ఎన్టీఆర్‌సేవ సమితి తరపున మాజీ వైస్ఎంపిపి మాన్యం కృష్ణమూర్తి ఆధ్వర్యంలో రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ ఓలేటి శివాజీ, అమృతలూరు పాలకేంద్రం అధ్యక్షుడు కైతేపల్లి రాంబాబు చేతులమీదుగా చిన్నారులకు దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేకూరి నరేంద్ర, కోగంటి సీతారామయ్య, మోర్ల వెంకటేశ్వరరావు, మాన్యం శ్రీనివాసరావు, మోర్ల అర్జునరావు, తాతా గాలిబ్, యేమినేని శకుంతరావు, అంగన్‌వాడీ టీచర్లు, భాగ్యలక్ష్మీ, గోవిందమ్మ, జయశ్రీ, దుర్గ తదితరులు పాల్గొన్నారు. తొలుత సర్దార్ గౌతులచ్చన్న చిత్రపటానికి పూలమాలలువేసి కేక్ కట్ చేయటంతోపాటు చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేశారు.

## మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఉన్నతంగా రాణిస్తుంది

**తెనాలి, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యవంతమైన సమాజంగా ఏర్పడుతుందని డాక్టర్ డి శారద పేర్కొన్నారు. డాక్టర్ శారద సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో తెనాలి ప్రభుత్వ జిల్లా వైద్యశాలనందు మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం



ప్రభుత్వ వైద్యశాలలో సమావేశమైన శారదా సొసైటీ సభ్యులు

చుట్టారు. ప్రతి సోమ,మంగళ, బుధవారాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉమన్ కాన్సర్ ఫ్రీ ప్రాజెక్ట్ సేవలు కొనసాగుతాయని తెలియజేశారు. మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి సేవలందించనున్నట్లు తెలియజేశారు. కాన్సర్‌రహిత సమాజమే ధ్యేయంగా శారదా సర్వీస్ సొసైటీ సేవలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలోవైద్యశాల ఎఓ డాక్టర్ ముజీతాబి, రోటరీక్లబ్ సభ్యులు జి వెంకటరత్నం, కన్నెగంటి మురళీకృష్ణ, ఈదర పూర్ణచంద్, అన్నం పిన్నారావు, కాకుమాను ప్రసాద్, రాజేశ్వరి, సుగుణ, విజయలక్ష్మీ, రమాదేవి, సుజన, ప్రీతి, శ్రీనివాస్ తదితరులున్నారు.

## మురుగు కాలవల పూడికతీతలో పురపాలక సంఘం తీవ్ర నిర్లక్ష్యం

**తెనాలి, ఆగస్టు 16, ప్రభాతవార్త:** పట్టణంలోని రోడ్లు, మురుగుకాలవలు చిన్నపాటి వర్షానికే పొంగిపొర్లుతున్నాయని పూడికతీత పనులు చేపట్టటంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని ది తెనాలి పట్టణ, పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్షుడు దర్శి శివకోటేశ్వరరావు ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం అభివృద్ది సంఘం సభ్యులు బోస్‌రోడ్‌లోని



మురుగుకాలవలను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. మురుగు కాలవలపై ఆక్రమణలు చేపట్టటంవల్ల పూడికతీత పనులకు ఇబ్బంది ఏర్పడుతుందని దీనివల్ల దోమలు అధికమై ప్రజలు అనారోగ్యంబారిన పడుతున్నారని పేర్కొన్నారు. వర్షాకాలం అధికవర్షాలు ఎక్కువగా ఉన్నందున కాలవలో పై ఆక్రమణలు తొలగించి సత్వరం మురుగు పూడికతీత పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొమ్మదేవర వెంకటేశ్వరరావు, రావూరి శివశంకరరావు, కమల్‌కుమార్, పేరిరెడ్డి సోమయ్యశాస్త్రి, తదితరులున్నారు.

## భాష్యం విద్యాసంస్థల్లో విద్యాశాఖ అధికారుల తనిఖీ

**గుంటూరు విద్య, ఆగష్టు 16, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలో 25శాతం ప్రవేశాలు కల్పించేందుకు గాను గుంటూరు జోన్‌లోని అన్ని ప్రైవేట్ పాఠశాలలో స్కూల్ అటెండెన్స్ యాప్‌లో లోకేషన్ రిజిష్టర్ చేయించుకోవాలని ఇంతవరకు జోన్ పరిధిలోని 1800పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేయించుకోలేదని వెంటనే జోన్‌లోని ప్రతి ప్రైవేట్ పాఠశాల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పాఠశాల విద్యా ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, వి.ఎస్.సుబ్బారావు అన్నారు.ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్స్ పొందేందుకు తల్లిదండ్రుల మరికయు సహాయకులకు టోల్ ఫ్రీ 14417ను కల్పించినట్లు,ఆ టోల్ ఫ్రీ నెం అన్ని పనిదినాల్లో ఉదయం 9నుండి సాయంత్రం 6గంటల వరకు పనిచేస్తున్నట్లు తెలిపారు.నేడు గుంటూరులోని సాంబశివపేట,చంద్రమౌళినగర్ లోని భాష్యం విద్యాసంస్థలను గుంటూరు జిల్లావిద్యాశాఖాధికారి పి.శైలజ, గుంటూరు ఉపవిద్యాశాఖాధికారి ఎన్.సుధాకర్ రెడ్డి,గుంటూరు మండల విద్యాశాఖాధికారి ,ఎస్ఎం ఎమ్ఎం ఖుద్దూస్ తో కలసి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ కు తగు సూచనలు చేశారు.తప్పక 25శాతం ప్రవేశాలు కల్పించేందుకు స్కూల్ అటెండెన్స్ యాప్‌లో లోకేష్ రిజిస్టర్ చేయించుకోవాలని,పాఠశాలలో విద్యార్థులుసంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు తీసుకోవాలని పాఠశాలలో తప్పక ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు మాత్రమే ఉపయోగించాలని అన్నారు.గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ మాట్లాడుతూ అడ్మిషన్ రిజిస్టర్లు పక్కా ఉండాలని భవిష్యత్‌లో ఎటువంటి తేడాలు రాకుండా



రికార్డులు పరిస్థితి ఇస్తున ్న పాఠశాల విద్య ఆర్జేడి సుబ్బారావు డిఈఓ శైలజ,ఎంఈఓ ఖుద్దూస్

చూసుకోవాలని,ప్రభుత్వం సరఫరా చేసిన ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు విద్యార్థులు అందరికి అందించాలని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు.

## మరో స్వాతంత్ర్య పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధం

**చిలకలూరిపేట, ఆగస్టు16,ప్రభాతావార్త:** దేశంలో విచ్ఛిన్నకర రాజకీయాలు చేస్తున్న బిజెపి పాలనకు వతిరేకంగా స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో మరో స్వాతంత్ర్య పోరాటాన్ని కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సిద్ధం కావాలని పల్నాడు జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ పిలుపునిచ్చారు. స ్వతంత్ర్య గౌరవ పాదయాత్రలో భాగంగా చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ ఆధ్వర్యంలో భారీ పాదయాత్రను చిలకలూరిపేటనుండి కోటప్పకొండ వరకు నిర్వహించారు. అక్కడ స్వామివారికి కొబ్బరికాయలు కొట్టిపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు తియ్యగూర యలమందారెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి చుక్కా చంద్రపాల్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ బేతంచర్ల రామకోటేశ్వరరావు, పిసిసి కార్యదర్శి గోవింద శంకరశ్రీనివాస్, పిసిసి లీగల్‌సెల్ కన్వీనర్ యం ప్రసన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుటూరి అనిల్‌కుమార్, చేరెడ్డి శ్రీరాంరెడ్డి, పులుగుజ్జు చంద్ర, జాష్టి నాగాంజనేయులు, జి అమర్, షేక్ కరిమూన్, షేక్ నసిరుద్దిన్,



డి రాజు, యం భాస్కర్, మల్లిఖార్జునరావు, షేక్ భాష, షేక్ జాని, ఖాజావలి, వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## శారదా హైస్కూల్ విద్యార్థులకు నగదు పారితోషకం

**చిలకలూరిపేట టౌన్, ఆగస్టు16,ప్రభాతావార్త:** పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు నాగసంజీవ రావు, డాక్టర్ పి కృష్ణమూర్తి నగదు ప్రోత్సాహక బహుమతులను మంగళవారం అందచేశారు. ఓవరాల్‌గా అత్యధిక మార్కులు సాధించిన బాబుకు రూ5వేలు, సైను ్స లో అత్యధిక మార్కులు సాధించిన నాగూర్‌బికి సైన్సు ఉపాద్యాయుడు నాగసంజీవరావు 3వేలు నగదు, ఇంగ్లీష్‌లో టాపర్‌గా నిలిచిన అఖిల్‌కు ఉపాద్యాయులు డాక్టర్ టి కృష్ణమూర్తి 3వేలు నగదు అందచేశారు.



## బిజెపి ఆధ్వర్యంలో మాజీప్రధాని అటల్‌బిహారి వాజ్‌పేయి వర్ధంతి

**చిలకలూరిపేట, ఆగస్టు16,ప్రభాతావార్త:** నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో మంగళవారం భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతి కార్యక్రమాన్ని రాష్ట్ర బిజెపి ఓబిసి కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అన ్నపురెడ్డి లక్ష్మణ్, వెంకటేశ్వరరావు, యు నాగేశ్వరరావు, కుప్పం కళ్యాణ దుర్గారావు, గుమ్మా బాలకృష్ణ, కొత్తూరి బ్రహ్మానందం, రాయుడు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## ఐగ్రో పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు

**నరసరావుపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :** ఐగ్రో అంతర్జాతీయ పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 13,14,15 తేదీలలో మూడు రోజుల పాటు విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. దేశభక్తి పాటలతో పాటు సమాజ సేవ,



విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఛైర్మన్ పల్లబోతుల వెంకట్

స్ఫూర్తినిచ్చే మహనీయుల జీవిత విశేషాలను తెలియజేసే విధంగా వేడుకలలో విద్యార్థుల ప్రదర్శనలు ఉన్నట్లు పాఠశాల ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ అన్నారు. ఎందరో మహనీయుల ప్రాణత్యాగం ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ అటువంటి వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అనుగుణంగా విద్యాశాఖ గైడ్‌లైన్స్ ప్రకారం పాఠశాల ముందుకు వెళ్తుందన్నారు. విద్యార్థులు అద్భుతంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించారని ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శేషసాయి, పి.సాయిబాబా, విశ్వనాథ్, ఎస్.కె.జిలానీమాలిక్ పాల్గొన్నారు.

## గ్రామాలలో డాక్టర్ చదలవాడ పర్యటన

**రొంపిచర్ల, ఆగస్టు 16 ప్రభాతవార్త :** మండలంలోని విప్పర్లపల్లి, సుబ్బయ్యపాలెం, తురుమెళ్ళ, చిట్టిపోతులవారిపాలెం గ్రామాలలో మంగళవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పర్యటించారు. ఆయా గ్రామాలలో టిడిపి నాయకులు, కార్యకర్తలు డాక్టర్ అరవింద్‌బాబుకు ఘనంగా స్వాగతం పలికారు.



కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు, గ్రామ పెద్దలు

గ్రామంలో ఉన్న సమస్యలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. టిడిపి నాయకులు నిర్వహించే కార్యక్రమాలను అడ్డుకొని అధికారపార్టీ వారు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అధికార పార్టీ నాయకుల చర్యలపై న్యాయబద్ధంగా ఎదుర్కొంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పార్టీ నాయకులు రమేష్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి డాక్టర్ అరవింద్‌బాబు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెట్టు వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకట్రావు, ప్రసాదరావు, లింగారావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్ పాసుల పంపిణీ

**నరసరావుపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :** షేక్.దాదాసాహెబ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకరభారతీపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్ పాసుల పంపిణీని



సేవా కార్యక్రమంలో ఈశ్వర్ కళాశాల కార్యదర్శి కరీమ్, హెచ్ఎం వరప్రసాద్, ఆర్టీసీ అధికారులు

మంగళవారం నిర్వహించారు. వివరాలను కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్ తెలియజేశారు. దాదాసాహెబ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మేనేజింగ్ ట్రస్టీ షేక్.మీరావలి ఆదేశాల మేరకు 150 మంది విద్యార్థులకు ఉచితంగా బస్ పాసులను అందించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వరప్రసాద్, ఆర్టీసీ ప్రతినిధులు శ్రీనివాసరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్సపాలెం ఆలయ ఈఓ సుధాకరరెడ్డికి ప్రశంసాపత్రం

**నరసరావుపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం కార్య నిర్వహణాధికారి టి.సుధాకరరెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసాపత్రం అందజేసింది. రెండవ శ్రేణి కార్య నిర్వహణాధికారిగా కొనసాగుతున్న సుధాకరరెడ్డి ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇన్‌ఛార్జి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర రెడ్డిలు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అవార్డు గ్రహీత టి.సుధాకరరెడ్డి మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో దేవస్థానాల అభివృద్ధికి ఎన్నో ఏళ్ళుగా అధికారిగా సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఆలయాల్లో విధులు నిర్వహించేందుకు సహకారం అందజేస్తున్న భక్తులకు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. మహంకాళి అమ్మవారి దేవస్థానంలో పునర్ నిర్మాణ పనులకు త్వరలోనే అవకాశం లభిస్తుందనే ఆకాంక్షను ఆయన తెలియజేశారు. అవార్డు సాధించేందుకు ప్రోత్సహించిన ఎమ్మెల్యే గోపిరెడ్డికి, అవార్డును ప్రధానం చేసిన మంత్రి నాగేశ్వరరావు, కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిలకు ఈఓ సుధాకరరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## సమాజ సేవకు బత్తుల మురళికి ప్రభుత్వం అవార్డు

**నరసరావుపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :** సమాజ సేవ విభాగంలో పట్టణానికి చెందిన ప్రముఖులు బత్తుల మురళీధరరావుకు ఇన్‌ఛార్జి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌లు సర్టిఫికెట్‌ను అందజేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయనకు ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత బత్తుల మురళి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్ళుగా సమాజ సేవలో భాగస్వాములుగా కొనసాగుతున్నామని తెలిపారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కమిటీ సభ్యునిగా, రెడ్‌క్రాస్ ప్రతినిధిగా ఎంతో మంది రోగులకు శస్త్ర చికిత్సల సమయంలో రక్తదానం దాతల ద్వారా అందించడంలో కృషి చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఎస్ఎస్ఎన్ కళాశాల పాలకవర్గ కమిటీ సభ్యునిగా సేవలందిస్తూ సమాజంలో ఎందరో యువతీ యువకులకు విద్యాబోధన చేసేందుకు తమ కుటుంబం పాటుపడుతుందని తెలిపారు. తమ సేవలకు గుర్తింపును ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసాపత్రాన్ని అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. అవార్డును ప్రధానం చేసిన మంత్రి నాగేశ్వరరావుకు, కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డికు, ఎమ్మెల్యే గోపిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



## త్రికోటేశ్వరస్వామి దేవస్థానానికి విరాళం

**నరసరావుపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి దేవస్థానానికి పలువురు దాతలు విరాళాలు అందజేశారు. స్వామివారి అన్నదానానికి గుంటూరుకు చెందిన గిరీష్‌కుమార్ దంపతులు రూ.73,018లను అందజేశారు. ఆలయ ఈఓ వేమూరి గోపి ద్వారా స్వామివారికి బహూకరించారు. అదే విధంగా హైదరాబాద్‌కు చెందిన కేశవరెడ్డి శివ ఓబుల్‌రెడ్డి – లక్ష్మిదేవి దంపతులు 525 గ్రాముల వెండి సహస్ర దారాపళ్ళెంను అందించారు. ఆలయ ఈఓ వేమూరి గోపి మాట్లాడుతూ అర్చక స్వాములు అభిషేకాల సమయంలో ఉపయోగించేందుకు వెండి పళ్ళెం అవసరమవుతుందని తెలియజేశారు. దీని విలువ రూ.35 వేలు ఉంటుందని ఆలయ ఈఓ వేమూరి గోపి తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో దాతలకు స్వామివారి శేషవస్త్రాన్ని, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు నాగిరెడ్డి, అర్చకులు ఫణి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.పి.రంగరావుకు సత్కారం

**నరసరావుపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :** రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.పి.రంగరావుకు సత్కార కార్యక్రమాన్ని పట్టణంలోని పలువురు ప్రముఖులు, స్వచ్ఛంధ సంస్థల నిర్వాహకులు, అనాథ వృద్ధాశ్రమాల నిర్వాహకులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్‌లో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయన మెడికల్ హోల్‌సేల్ అండ్ రిటైల్ వ్యాపారులకు ఆయన అండగా నిలిచారని పేర్కొన్నారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలు ఇబ్బందికరంగా ఉన్న సందర్భంలోనూ ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు జరిపి ఆ సమస్యలను పరిష్కరించడంలో కె.పి.రంగారావు కృషి చేశారని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా కరోనా సమయంలోనూ, పేద కుటుంబాల వారు ఇబ్బంది పడే సమయంలోనూ ఆర్థికంగా కె.పి.రంగారావు అండగా నిలిచారన్నారు. రోటరీక్లబ్ వంటి సేవా సంస్థల ద్వారా ఎన్నో ఏళ్ళుగా సమాజానికి సేవలందిస్తున్నారని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్ళు జీవనం సాగించాలని నిర్వాహకులు తెలిపారు.



## సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు

**నరసరావుపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అన్నారు. స్థానిక 32వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, పార్టీ నాయకులు

గడపగడపకు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. వార్డుల్లో పర్యటించే సందర్భంలో ప్రభుత్వం సంక్షేమం పట్ల ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారో స్పష్టంగా తెలుస్తుందన్నారు. ప్రతి ఇంటికి ఖచ్చితంగా రెండు, మూడు పథకాలు అందాయని తెలిపారు. అర్హులైనవారు ఎవరైనా ఉండి పొరపాటున వారికి పథకాలు అందకుంటే తప్పకుండా ప్రభుత్వం వారికి అందించే కార్యక్రమం చేపడుతుందని తెలియజేశారు. వార్డులో ఇప్పటికే రూ.88 లక్షలతో సి.సి.రోడ్లు, డ్రైన్లు నిర్మించడం జరిగిందన్నారు. రూ.25 లక్షల ఆర్థిక సంఘం నిధులు, రూ.20 లక్షలు 15వ ఆర్థిక సంఘం నిధులతో, సి.సి.రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. అనంతరం వార్డులో 15 కుటుంబాల వారు వైకాపాలో చేరారు.

## ఉత్తమ సేవలకు ప్రశంస పత్రం

**దాచేపల్లి,ఆగస్టు 16, ప్రభాతవార్త:** విధినిర్వహణలో ఉత్తమ సేవలందించిన అధికారులకు గణతంత్ర దితోత్సవం సందర్భంగా ప్రశంస పత్రాలు అందించారు.దాచేపల్లి విద్యుత్ రెవిన్యూకు సబంధించిన ఉత్తమ సేవలందించిన విద్యుత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బెక్కంటి రవీంద్రబాబుకు విద్యుత్ సూపరింటెండెంట్



ఉన్నతాధికారులచే ప్రశంస పత్రం అందుకొంటున్న రవీంద్రబాబు

ఇంజనీరు యం.మురళికృష్ణయాదవ్,సీనియర్ అకౌంటెంట్ అధికారి పి.వి.శివ రామిరెడ్డిగార్ల చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకొన్నారు.ఈ సందర్భంగా దాచేపల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు విరేశ్వరరావుఅసిస్టెంట్ అఫిసర్ జి.రాంప్రసాద్ పిడుగురాళ్ళ,జూనియర్ అసిసె ్టంట్ అకౌంట్స్ అఫిసర్ పి.సందీప్‌కుమార్ దాచేపల్లి,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరులు బి.భగవాన్‌నాయక్ దాచేపల్లి,డి.నాగేశ్వరరావు దాచేపల్లిరూరల్., పెదమస్తాన్ మాచవరం మరియు స్టాఫ్ అమీద్,జి.గోపాలకృష్ణ, మునీర్ అహ్మద్, అలీసాహెబ్,అనూషా ,గిరీష్‌కుమార్,రామ్మోహన్‌రావు, సైదమ్మ తదితరులు రవీంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

## 30 మంది పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**చిలకలూరిపేట, ఆగస్టు16,ప్రభాతావార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఓయాసిస్ వేల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణం



లోని పండరీపురంలో ఉన్న కెజె ఆసుపత్రి ఆవరణలో మంగళవారం 30 మంది పేద విద్యార్థులకు సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ళ జయమ్మ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర ్భంగా డాక ్టర్ జయమ్మ మాట్లాడుతూ విద్యార్థులంతా చక్కగా చదువుకోవాలని, మంచి ఆహారం తీసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఓయాసిస్ సంస్థ ప్రధాన కార్యదర్శి కరణం విజయలక్ష్మి, ఓయాసిస్ సంస్థ సభ్యులు డాక్టర్ ప్రత్తిపాటి ప్రపుల్లాదేవి, చెరుకుపల్లి నిర్మల, సుమిత్ర, సంస్థ డైరక్టర్ కందిమళ్ల నారాయణమూర్తి తదితరుల పాల్గొన్నారు.

## వలేటి సాంబశివరావు భౌతికకాయానికి ఘననివాళి

**నాదెండ్ల, ఆగస్టు16, ప్రభాతవార్త:** మండలంలోని సాతులూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు వలేటి సాంబశివరావు మంగళవారం తెల్లవారుఝామున మరణించారు. కాగా సాంబశివరావు భౌతికకాయాన్ని చిలకలూరిపేట మాజీ శాసనసభ్యులు, కృష్ణా, యన్‌టిఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సాంబశివరావు కుమారుడు హరిబాబును పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు జి శివ, బాలస్వామి, వినోద్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పట్టణ సిఐ జి రాజేశ్వరరావుకు ఘనసత్కారం

**చిలకలూరిపేట, ఆగస్టు16,ప్రభాతావార్త:** పట్టణంలోని ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ సిఐ అవార్డు అందుకున్న పట్టణ సిఐ జి రాజేశ్వర రావును మంగళవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు, సంఘ సభ్యులు దామిశెట్టి నాగేంద్రం, పొత్తూరి బ్రహ్మానందం, మురికిపూడి ప్రసాద్ ఉన్నారు.



## ప్రతిభ కనపరచిన విద్యార్థులకు నగదు పారితోషకం అందజేత

**చిలకలూరిపేట, ఆగస్టు16,ప్రభాతావార్త:**


మండలంలోని మురికిపూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన షేక్ అభిజా సుల్తానాకు రూ5వేలు, షేక్ సల్మాన్‌కు రూ 6వేలు, గుత్తికొండ సాయి వైష్ణవికి రూ 5వేలు ఆర్థిక సహాయన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త, రాఘవేంద్ర కన్‌స్ట్రక్షన్స్ యండి తెలప్రోలు వీరయ్యచౌదరి అందించారు. పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇదే పాఠశాలలో చదివి ఇంటర్మీడియట్ 2వ సంవత్సరంలో ప్రతిభ కనపరిచిన కావూరు యామినికి రూ10వేలు, మొదటి సంవత్సరంలో ప్రతిభ కనపరిచిన కొమ్మనబోయిన అఖిలకు రూ 5వేలు నగదును వీరయ ్యచౌదరి అందచేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులకు ధీటుగా విద్యనభ్యసంచి ఉన్నతి శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిహెచ్ కరిముల్లా, స్కూల్ అభివృద్ధి కమిటి సభ్యులు భీమినేని స్వాములు, విద్యార్థిని, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థికి హాస్టల్ ఫీజు, స్కాలర్‌షిప్ అందజేత

**అచ్చంపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

స్నేహ హస్తాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో మంగళవారం అచ్చంపేటకు చెందిన సూరినేని నవీన్ అనే విద్యార్థి హాస్టల్ ఫీజు నిమిత్తం, స్కాలర్‌షిప్ నిమిత్తం రూ.24వేల చెక్కును ఫౌండేషన్ ప్రతినిధి మామిళ్ళపల్లి విజయలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థి నవీన్ పేరేచర్లలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కాలేజ్‌లో బిటెక్ మూడవ సంవత్సరం చదువు తున్నాడు. కార్యక్రమంలో తుమ్మ శౌరెడ్డి, స్నేహహస్తాలు కోఆర్డినేటర్ తాయి కరిముల్లా, బాబు తదితరులు పాల్గొన్నారు.



## కొండ్రముట్లలో గడప-గడపకు మన ప్రభుత్వం

**వినుకొండ, ఆగస్టు16,ప్రభాతవార్త:** ఈపూరు మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు గ్రామంలోని ఇంటింటికి



వెళ్లి ప్రజలను పలకరించారు. ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఎటువంటి వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఈపూరు మండల నాయకులు, కొండ్రముట్ల గ్రామం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీబీసీకి సాగునీరు విడుదల చేయాలని రైతులు నిరసన

**వినుకొండ, ఆగస్టు16,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము ఆధ్వర్యంలో రైతులు ఎన్ఎస్‌పి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం మంగళవారం చేపట్టారు.



రైతు సంఘం నాయకులు రాము మాట్లాడుతూ జోన్–2 పరిధిలో ఉన్న పీబీసీకి వెంటనే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ ఇంజనీర్ల నిర్లక్ష్యం వల్ల కాలువల్లో పూడిక రిపేర్లు చేయకపోవడం వల్ల సెటర్లను బాగు చేయకపోవడం వల్ల నాగార్జునసాగర్ కుడికాలువకు 12 వేల క్యూసెక్కుల నీరు రావాలి ్స ఉండగా అధికారుల నిర్లక్ష్యం వల్ల పూర్తి నీరు తీసుకోలేని పరిస్థితి దాపురించిందని ఒకవేళ తీసుకుంటే సామర్థ్యం సరిపోక కాలువ కట్టలు తెగిపోతాయో ఎక్కడ సెట్టర్లు పగిలిపోతాయో అన్న భయంతో అధికారులు సగం నీరు మాత్రమే తీసుకోవడం వల్ల రైతులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తగిన చర్యలు తీసుకొని పీబిసికి నీరు విడుదల చేయాలన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు బకాయిలు చెల్లించాలి


**వినుకొండ, ఆగస్టు16,ప్రభాతవార్త:** మండలంలోని గ్రామ పంచాయితీల్లో పని చేసే పారిశుద్ధ్య కార్మికుల సమావేశం పట్టణంలోని శివయ్య భవన్‌లో మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు



జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ. మారుతీ వర ప్రసాద్ పాల్గొన్నారు. మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే గ్రామ పంచాయితీల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏడాదిగా వేతనాలు ఇవ్వకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. 380 జీవో ప్రకారం కార్మికులకు కనీస వేతనం పదివేలు చెల్లించాలన్నారు. అనంతరం జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ 1920 నుంచి ఏఐటియుసి కార్మికుల హక్కుల సాధన కోరకు అనేక పోరాటాలు చేసి విజయం సాధించిందన్నారు. నియోజకవర్గ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీను మాట్లాడారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

## మున్సిపల్ కమీషనర్‌కు సన్మానం

**వినుకొండ, ఆగస్టు16,ప్రభాతవార్త:** మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కౌన్సిల్ హాలులో ఛైర్మన్ దస్తగిరి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పట్టణంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన 68 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. స్వాతంత్ర్య



దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రజలకు ఉత్తమ సేవలు అందించి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, పౌరసరఫరా శాఖామంత్రి కారుమూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ శివశంకర్ చేతులు మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసులు, డిఈఈ వెంకయ్య, ఆర్వో మహేష్ తదితర పురస్కార గ్రహీత అధికారులను ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, కౌన్సిలర్లు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# లైగర్..మన తెలుగు సినిమా దేశానికి చూపిస్తున్నాం: విజయ్ దేవరకొండ



పాన్ ఇండియా స్టార్ విజయ్ దేవరకొండ, సౌత్ బ్రేకింగ్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ క్రేజీ కాంబి నేషన్‌లో పాన్ఇండియా మూవీ గా రాబోతున్న చిత్రం లైగర్... ఆగస్టు 25న విడుదల కాబోతోంది. . మైక్ టైసన్ ఇందులోకీలకపాత్రలో నటిస్తున్నారు.. పూరి కనెక్ట్స్, ధర్మప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి.. పూరి జగన్నాథ్, చార్మికౌర్, కరణ్ జోహార్ ప్రతిష్టాత్మ కంగా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తు న్నారు.. ఈనేపథ్యంలో హైదరాబాద్‌లో లైగర్ యూనిట్ మీడియాతో మాట్లాడింది.. విజయ్ దేవర కొండ, అనన్యపాండే, ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ యాక్టర్ అవ్వాలనుకున్నపుడు పెద్ద కలలు ఉం డేవి. పెళ్లి చూపులతో ప్రయాణం చిన్నగా మొదలైంది.. అయితే ఆ చిత్రానికి ప్రేక్షకులకుచాలాపెద్ద విజయాన్ని అందిం చారు.. అప్పటి నుంచి ప్రేమనుపంచు తూనే ఉన్నారు. హైదరాబాద్ నుంచి వెళ్లి ఇండియా మొత్తానికి ఒక కథచెప్పాలని కలగన్నాం.. అది లైగర్‌తో చేస్తున్నామ న్నారు.. ఇండియాలోఎక్కడకి వెళ్లినా పెద్ద ఎత్తున ప్రేమ లభించిందన్నారు. కానీ ఎపుడూ మర్చిపోలేని ప్రేమ ఇక్కడి నుంచే మొదలైందన్నారు.. పెళ్లిచూపులు అర్జున్‌రెడ్డి సమయంలో ఇక్కడ కాలేజీల్లో తిరుగుతుంటూ మన పిల్లలు ఇచ్చినప్రేమన మర్చిపోలేనని అన్నారు.. ఈచిత్రంపై తాము చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నామన్నారు.. ఇండియా షేక్ అవుతోందన్నారు. ఆగస్టు25న మీ అందరికీ నచ్చే సినిమా మీరంతా పూర్తిగా ఎంజాయ్ చేసే సినిమా ఇస్తామన్నారు..అనన్యపాండే మాట్లాడుతూ,దేశ వ్యాప్తంగా మాకు గొప్ప ప్రేమ లభించిందన్నారు. హైదరాబాద్‌లో తెలుగు ప్రేక్ష కులు పంచిన ప్రేమను మర్చిపోలేనని అన్నారు . లైగర్ తన తొలితెలుగుచిత్రమని, మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నానని అన్నారు. సౌత్ సినిఆలుఅంటే ఇష్టమని, పూరి, చార్మీగారు లైగర్‌కథ చెప్పినపుడు చాలా ఎక్స యిటింగ్‌గా అన్పించిందన్నారు. లైగర్ లాంటి లార్జర్ దెన్ లైఫ్ సినిమాతో సౌత్‌లోకి రావటం ఆనందంగా ఉందన్నారు. ఆన్‌స్క్రీన్‌లో చూసినపుడు విజయ్ చాలా సైలంట్ అనుకున్నానని, కానీ ఆయనతోపనిచేసిన తర్వాత తెలిసింది విజయ్ నేను అనుకున్నంత సైలెంట్ కాదు . నాకు చిరకాలమిత్రుడయ్యారన్నారు.

# కమిట్‌మెంట్ ప్రీరిలీజ్ వేడుక

టాలీవుడ్‌లో అందరి దృష్టిని ఆకర్షిస్తూ నాలుగు కథలతో వస్తున్నఇంట్రెస్టింగ్ మూవీ కమిట్‌మెంట్.. రచన మీడియా వర్క్స్ సమర్పణలో ఎఫ్3 ప్రొడక్షన్స్, ఫుట్ లూస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ తేజస్వి మడివాడ, అన్వేషిజైన్, సీమర్ సింగ్, తనిష్క్‌రాజన్, అమిత్ తివారి, సూర్య శ్రీనివాస్, అభయ్ సింహారెడ్డి నటీనటులుగా లక్ష్మీకాంత్ చెన్న దర్శకత్వంలోబల్ దేవ్ సింగ్, నీలిమలు సంయుక్తంగా ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రం ఈనెల 19న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగాయూనిట్ మీడియాతో మాట్లాడింది.. చిత్ర నిర్తా నీలిమ.టి మాట్లాడుతూ, ఇది తన తొలిచిత్రమన్నారు. సొసైటీకి మంచి సినిమా చూపిం చాలని ఒక మహిళగా ఈ సినిమాను తీశామన్నారు. ఈసినిమాపోస్టర్స్ చూసి క్లిప్పింగ్స్ చూసోత అదరూ బోల్డ్ కంటెంట్ ఉంటుందని అనుకోవద్దని, ఇందులో కొంత బోల్డ్ సీన్స్ ఉన్నా అవి ఎందుకు వచ్చాయి అనేది సినిమా చూస్తే అర్థమవుతుందన్నారు.. ప్రస్తుతం ఆడవాళ్లు వర్క్‌లోకానీ ఇలా ఇందులోనైనా కానీ ప్రస్తుత సొసైటీలో ఆడవాళ్లు ఎలాంటి ప్రాబ్లమ్స్ ఎదుర్కొంటున్నారు... అనేది ఈసినిమాలో చూపించటం జరిగిందన్నారు. వాటిని ఓవర్‌కమ్ ఎలా చేసుకోవాలనేది చూపిం చటం జరిగిందన్నారు. సినిమాచూసిన ప్రతి ఒక్క లేడీకి కచ్చితంగా నచ్చుతుందన్నారు.. అలాగే ఈనెల 19న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈసినిమాను తెలుగు ప్రేక్షకులుఅందరూ మెచ్చుకుని ఆశీస్సులు అందజేస్తారని భావిస్తున్నామన్నారు. నటుడు అమిత్ తివారి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ దారాకేస్, నటుడు కెవ్వు కార్తీక్, హీరోయిన్ తనిష్క్‌రాజన్, నటుడుయావర్ అహమ్మద్, నటుడు సూర్య శ్రీనివాస్ మాట్లాడారు.



# కొత్త కాన్సెప్ట్‌తో 'భారత్ కీ నారీ'

దేశ సరిహద్దుల్లో సైనికులు తమ ప్రాణాలకు తెగించి ఒక బాధ్యతతో పోరాడతారు. ఆలాగే వారి సతీమణులు కూడ అంతే బాధ్యతతోకుటుంబాలను చూసుకుని రక్షణగా నిలుస్తారు.. మరి అలాంటి తరుణంలో భార్యలుఎలాంటి ప్రాబ్లమ్స్ ఫేస్ చేశారు. అదే సరికొత్త కాన్సెప్ట్‌తోతెరకెక్కుతున్నచిత్రం భారత్‌కీ నారీ.. ఎండి నజీర్ ఉద్దీన్ హీరోగా సీతా మహాలక్ష్మి హీరోయిన్‌గా అఖిల్ గంధం సమర్పణలో డిఎస్‌ఆర్‌ప్రొడోన్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై యంగ్ టాలెంటెడ్ దర్శకుడు



డిఎస్ రాథోడ్ దర్శకత్వంలో ఎండి సమీర్ ఉద్దీన్ అహ్మద్ తెలుగు హిందీ భాషల్లో భారత్‌కీ నారా చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఆగస్టు 15 ఆజాదికా అమృత్ మహోత్సవ్ 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత్ కీ నారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు..ఈసందర్భంగా తాజాగా మోషన్ పోస్టర్‌ను విడుదలచేశారు.. ఫిల్మ్‌ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమలోప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు.. కార్యక్రమంలో కల్నల్ రామారావు చిత్రం ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు.. కార్యక్రమంలో హీరో ఎండి నజీర్ ఉద్దేన్,హీరోయిన్ సీతా మహాలక్ష్మి, దర్శకుడు డిఎస్ రాథోడ్, కాన్సెప్ట్ రైటర్ సుభద్ర రెడ్డి, డిఒపి జగన్మోహన్, రచయితలు మహేందర్, మారి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. దర్శకుడు రాథోడ్ మాట్లాడుతూ, ప్రేమ, దేశభక్తి వంటి కాన్సెప్ట్‌తో మిళితమైన ఈచిత్రాన్ని దేశ సైనికుల సతీమణులకు , మరియు తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నామన్నారు. సెంటిమెంట్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రాబోతోంది.. యాభై శాతం చిత్రీకరణ పూర్తయిందని, ఈ నెలాఖరుకు షూటింగ్ పూర్తిచేసి సెప్టెంబర్ చివరి వారంలో సినిమాను రిలీజ్ చేస్తామన్నారు.

న్యూ ఫోటోషూట్
ఎస్తేర్ అనిల్



# ఓటిటిలో రాబోతున్న 'హైవే'



ప్రముఖ ఓటిటి ఆహా ఇపుడు మరో సరికొత్త చిత్రం హైవేతో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయబోతోంది.. యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ హీరోగా నటించారు.. ఆగస్టు 19న ఈచిత్రం ఆహాలో డైరెక్టు రిలీజ్‌కాబోతోంది.. ఈ మూవీని కెవి గుహన్ తెరకెక్కించారు.. ఈచిత్రం ట్రైలర్‌ను మంగళ వారంహీరోనాగశౌర్య విడుదలచేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. ట్రైలర్ చూస్తుంటే ఒక ఆవారా, ఒక రాక్షసన్ చిత్రంచూసినట్టు ఉందన్నారు. హైవే సినిమా పేరు విగానే పాజిటివ్ అన్పించిందన్నారు. నిర్మాత వెంకట్ గారికి థాంక్స్ అని అన్నారు.. ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, కొత్త చిత్రాలను చేయాలని అనుకునే ఇండ్రస్టీలోకి వచ్చానన్నారు.. జయా పయాలతో నిమిత్తం లేకుండా విభిన్న జానర్‌లను ప్రయత్నించాలని అను కున్నానని తెలిపారు. అలాంటి సమ యంలో కెవి గుహన్‌గారు వెరైటీ కథతో వచ్చారనానరు..ఇది ప్రయోగాత్మక చిత్రమన్నారు.. మానసతోపని చేయటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రాన్ని అందరూ చూడాలని కోరారు. కార్యక్రమంలో కెవి గుహన్, నిర్మాత శరత్ మరార్, ఆహా మార్కెటింగ్ హెడ్‌కార్తీక, హీరోయిన్‌మానస తదితరులు మాట్లాడారు.

**సస్పెన్స్ థ్రిల్లర్ శుక్ర చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడిగా సుకు పూర్వాజ్ పేరు తెచ్చుకున్నారు.. ఆయన తన ద్వితీయ ప్రయత్నంగా రూపొందించిన సినిమా 'మాటరాని మౌనమిది'.. రుద్ర పిక్చర్స,పిసిర్ గ్రూప్ బ్యానర్స్ నిర్మించాయి.. మహేష్ దత్త , శ్రీహరి ఉదయగిరి, సోనీ శ్రీవాస్తవ హీరోహీరోయిన్లుగానటించారు.లవ్ స్టోరీ, థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈచిత్రం ఈనెల19న విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా దర్శకుడు సుకు పూర్వాజ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

నా తొలిసినిమా శుక్రషూటింగ్‌లోఉండగానే ఈసినిమా మేకింగ్, రషెస్ చూసి ఈ ప్రాజెక్టు నిర్మించేందుకు నిర్మాతలు ముందుకొచ్చారు..శుక్ర విడుదలయ్యాక వచ్చిన స్పందన చూసి మాట రాని మౌనమిది సినిమాను సెట్స్‌మీదకు తీసుకెళ్లాం.. మనం సాధారణంగా సినిమాకు వెళ్తు దానిలోఫిక్షన్ , థ్రిల్లర్, హారర్ ఇలా ఏదో ఒక ఎలిమెంట్ ఉంటుంది.. ఈచిత్రంలో అలాంటి అంశాలను కలిపి మల్టీ జానర్ మూవీగా చేశాం.. ఇందులోరెడు హాంటెడ్ లవ్ స్టోరీస్ ఉంటాయి.. నవ్వించే ఫన్ ఎలిమెంట్స్ ఉంటాయి.. ఇప్పటికే కొన్ని ప్రివ్యూ షోస్ వేశాం.. చూసిన వాళ్లంతా చాలా బాగుందన్నారు. మాకు సినిమామీద మంచి నమ్మకం ఉంది.. ముందు ఈకథను మూకీ ఫార్మాట్‌లో చేద్దామని అనుకున్నాం.



## మల్టీజానర్ మూవీగా ఆకట్టుకుంటుంది

అప్పట్లో పుష్పక విమానం సినిమా వచ్చి చాలా కాలమైంది.. ఇపుడు చేస్తే కొత్తగా ఉంటుందని అనుకున్నాం.. నిర్మాతలు ఈ కథలోనిపాత్రలు, మాట్లాడితే బాగుం టుందని అన్నారు. అలా ఆ కథనే మార్చిచేశాం.. రెండు మేజర్‌క్యారెక్టర్స్‌కు సంభాషణలు ఉండవు.. అనుకోని పరిస్థితి ఎదురైతే వాళ్లు ఎలా ఆ సందర్భాన్ని ఎలా ఇతరులకు కన్వేచేస్తారు. అదేది ఇందులో ఆసక్తిక రంగా ఉంటుంది.. మహిళ అటే మనకు భరతమాత దగ్గర నుంచి అందరూ దేవతలు గుర్తొస్తారు. వాళ్లంటే మనకోఎమోషన్ ఉంటుంది. ఈసినిమాలో హీరోయిన్ క్యారెక్టర్ కూడ అంతే భావోద్వేగంగా సాగుతుంది.. ఆమె పాత్ర 1986 నాటి కాలం.. ప్రస్తుత కాలంలో ఉంటుంది.. ఫ్లాష్‌బ్యాక్‌లో మాటలు రావు, ప్రెజెంట్‌లోవస్తాయి. కథలో ఐదారు మలుపులు ఉంటాయి. ఇవన్నీ ఒక శాస్త్రీయ అంశంతో ముడిపడి ఉంటాయి. నాయిక పాత్రలోసోనీ శ్రీవాస్తవ మెప్పిస్తుంది. ఈసినిమాకు నేపథ్య సంగీతం ఆకర్షణ.. చందు అనే ఫిల్మ్‌జర్నలిస్టును ఈ సినిమా లో ఒక కీ రోల్‌కు తీసుకున్నాం.. అని పాత్ర నవ్వించేలా ఉంటుంది.. మాన సినిమాల్లో లవ్ స్టోరీస్‌ఎక్కువ.. వాటిలో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఎక్కడో ఒక దగ్గర ఉంటాయి. కాబట్టి నాకు థ్రిల్లర్ మూవీస్ చేయటం అంటే ఇష్టం.. త్వరలో మాఫియా , యాక్షన్ బేస్డ్ ఫిల్మ్ చేయాలనుకుం టున్నాను.. ఇలాంటి సినిమాలకు మంచి బడ్జెట్ దొరకాలి.. పేరున్న ఆర్టిస్టులు కుదరాలి.. అపుడు అవి బాగుంటాయి.. రెండు మూడు బ్యానర్సతో నా నెక్ట్స్‌ఫిల్మ్‌కు చర్చలు జరుగుతున్నాయి.. త్వరలో ఆ వివరాలు చెబుతా.

# రవితేజ , శ్రీలీల 'ధమాకా'

మాస్ మహారాజా రవితేజ, త్రినాధరావు నక్కిన యాక్షన్‌ఎంటర్‌టైనర్ ధమాకా విడుదలకు సిద్ధమ వుతోంది.. ఈసినిమా షూటింగ్ పార్ట్‌కూడ చివరి దశలోఉంది. ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాత టివి విశ్వ ప్రసాద్ భారీ స్థాయిలోనిర్మిస్తు న్నారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్నఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహ రిస్తున్నారు.. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈసినిమా నుంచి ఫస్ట్‌సింగిల్ జింతాక్ లిరికల్ వీడియో ఆగస్టు 18., మధ్యాహ్నం విడుదల చేయనున్నట్టు యూనిట్ తెలిపింది.. మాస్ నెంబర్‌గా రాబోతున్న ఈ పాట పోస్టర్‌లో రవితేజ సాంప్రదాయ దుస్తుల్లో శ్రీలీల ను ఎత్తుకున్నట్టు కన్పించటం అలరిస్తోంది. పోస్టర్‌లో వారి ఎక్స్‌ప్రెషన్స్ చూస్తుంటే జింతాక్ మాస్ డ్యాన్స్ నెంబర్‌గాఆకట్టుకోవటం ఖాయంగా తెలుస్తోంది.. ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.



# శ్రీఅభిషేక్ పిక్చర్స్ 'ప్రేమ విమానం'

శ్రీఅభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత అభిషేక్ నామా నిర్మాణంలో సంతోష్ కట దర్శకత్వంలో సంగీత్‌శోభన్ కథానాయకుడిగా నూతన చిత్రం ప్రేమ విమానం.. మంగళవారం లాంఛనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. తొలి సన్నివేశానికి ఏషియన్‌గ్రూప్స్ భరత్‌నారంగ్‌క్లాప్



ఇవ్వగా, సునీల్ నారంగ్ స్క్రిప్టును అందించారు.. గీతా ఆర్ట్స్ బాబీ కెమెరా స్విచ్చాన్‌చేశారు. న్యూ ఏజ్ లవ్‌స్టోరీగా ఈచిత్రం తెరకెక్కబోతోంది.. ఈచిత్రంలో సాన్వే మేఘన హీరోయిన్‌గా నటిస్తోంది.. కల్పలత, సు ప్రీత్, శైలజ ప్రియ ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు.. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.

# అభిమానులకు షాకిచ్చిన బ్యూటీ



**తాజాగా బాలీవుడ్ నటి బిపాసా బసు బేబిబంప్ లుక్‌తో అంతర్జాలంలో వైరల్‌గా మారింది.. త్వరలో మామ్ కాబోతున్న ఈ బ్యూటీ నెలలు నిండిన నేపథ్యంలో హబ్బీ కరణ్ సింగ్‌గ్రోవర్‌తో ఓ ఫొటో సెషన్‌లో పాల్గొంది.. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవు తోంది..బాలీవుడ్ సెలబ్రిటీతో పాటు అభిమానులను ఆ ఫొటో ఆకట్టుకుం టోంది.. ఇద్దరి జీవితం లోకి మూడో వ్యక్తి రాబోతున్నారు. సంతోషం..అంటూ సెలబ్రిటీలు కామెంట్లు పెడుతున్నారు.**

# 'కొత్తకొత్తగా' రిలీజ్ డేట్



ఫన్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అజయ్, వీర్తి వమాని, హీరోహీరోయిన్లుగా హనుమాన్ వాసంశెట్టి దర్శకత్వంలోమురళీధర్‌రెడ్డి ముక్కర నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ కొత్తకొత్తగా... ఆనంద్ ('సీనియర్ హీరో'),తుసలి, కాశీ విశ్వనాథ్, కళ్యాణి నటరాజన్ ప్రధాన తారాగణంగా తెరకెక్కిన ఈచిత్రానిన బిజి గోవిందరాజు సమర్పిస్తున్నారు. ఈచిత్రాన్ని సెప్టెంబర్ 9న విడుదల చేస్తున్నట్టు నిర్మాతలు తెలిపారు. న్యూఏజ్ లవ్‌స్టోరీగా రూపొందిన ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ , పాటలకు మంచి స్పందన వస్తోంది.. ఈచిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు.

# ఫిఫా నుంచి భారత్ ఫుట్‌బాల్ సమాఖ్య సస్పెన్షన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** అఖిలభారత ఫుట్‌బాల్‌ఫెడరేషన్‌కు అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఫిఫా) షాకిచ్చింది. భారత్ సమాఖ్యను సస్పెండ్‌చేసింది. ఈ నిర్ణయం తక్షణమే అమలుకువస్తుందని ఫిఫా వెల్లడించింది. ఫిఫా కౌన్సిల్ ఏకగ్రీవంగా తీసుకున్నట్లు తెలిపింది. థర్డ్‌పార్టీలప్రభావంతో ఫిఫా నిబంధనలను ఎఐఎఫ్‌ఎఫ్ ఉల్లంగించినందువల్లనే ఈనిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ఎఐఎఫ్‌ఎఫ్ నిర్వాహక కమిటీకి సంబంధించి కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్‌ను నియమిస్తామనే ఆదేశాలను వెలువరించేంతవరకూ సస్పెన్షన్ కొనసాగుతుందని, కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్‌ను ఏర్పాటుచేస్తున్నామనే ఆదేశాలు వచ్చిన వెంటనే సస్పెన్షన్ ఎత్తివేస్తామని ఫిఫా తెలిపింది. మరోవైపు ఈ ఏడాది అక్టోబరు 11నుంచి 30వరకూ భారత్‌లో ఫిఫా అండర్17 వుమన్స్ వరల్డ్‌కప్ జరగాల్సి ఉంది. ఎఐఎఫ్‌ఎఫ్ నిషేధం విధించిన నేపథ్యంలో ఈ టోర్నీని మరోదేశానికి తరలిస్తామని ఫిఫా వెల్లడించింది మరోవైపు భారతయువజన క్రీడా మంత్రిత్వశాఖతో టచ్‌లో ఉన్నట్లు వివరించింది. భవిష్యత్తులో ఈ వివాదం సర్దుకుంటుందని భావిస్తున్నట్లు ఫిఫా వివరణ ఇచ్చింది.

# రేప్ నిందితుల విడుదలకు కేంద్రం వ్యతిరేకం

## అయినా బిల్కిస్‌బానో నిందితులను విడుదల చేసిన గుజరాత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** గుజరాత్‌లో జరిగిన 2002 దాడుల్లో బిల్కిస్‌బానోపై సామూహిక అత్యాచారం అనంతరం ఆకుటుంబాన్ని హత్యచేసిన 11 మంది నిందితులను విడుదలచేయడంపై ఒకేపార్టీ అధికారంలో ఉన్నప్పటికీ గుజరాత్ రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాలమధ్య వివాదం తలెత్తింది. ఆజాదికా అమృత్ మహోత్సవ్ సందర్భంగా కొందరు ఖైదీలను విడుదలచేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్రం ఇందుకు సంబంధించి రాష్ట్రాలకు మార్గదర్శకాలు కూడా జారీచేసింది. అయితే వీరిలో అత్యాచార బాధితులను విడుదలచేయడానికి వీలులేదు. ఈ విధానంలో కీలకంగా కేంద్రం పొందుపరిచింది. అయితే సాంకేతికంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు బిల్కిస్ బానో కేసుకు వర్తింపచేయలేదు. కేసులో జీవితఖైదుపడిన 11 మంది నిందితులను విడుదలచేసారు. గర్భిణీగా ఉన్న మహిళపై అత్యాచారంచేయడంతోపాటు ఆకుటుంబాన్ని హత్యచేసిన దుండగులను గుజరాత్‌ప్రభుత్వం తన సొంత విధానంతో విడుదలచేసింది. 1992లో అప్పటి ప్రభుత్వ విదానాలనుచూపించి వారికి విముక్తినిచ్చింది. అయితే గడచిన మేనెలలో సుప్రీంకోర్టు ఇందుకు సంబంధించి ఒక నిందితుడికి రిమిషన్ కల్పించాలన్న అభ్యర్ధనను సుప్రీం కోర్టు పరిగణనలోనికి తీసుకుంది. అయితే గుజరాత్ అనుసరించిన విధానం ఇపుడు కేంద్రం అత్యాచార నిందితులను విడుదలచేసేందుకు వీలులేదన్న నిబంధనను అతిక్రమించినట్లుగా ఉంది. నాలుగోనెంబరు పేజీ, ఐదోనెంబరు పాయింట్‌లో కేంద్రం మార్గదార్శకాలు స్పష్టంగా రూపొందించిందని, హోంశాఖ వెబ్‌సైట్‌లోనే ఉన్నట్లు విపక్షాలు ఆరోపించాయి. ఈ నిబంధనలప్రకారం జీవితఖైదు శిక్షపడిన 11 మంది నిందితులు విడుదలకు అర్హతలేదని స్పష్టంచేసాయి. కేంద్రం నిబంధనలకు విరుద్ధంగా బిల్కిస్‌బానో కేసులో నిందితులను జైలునుంచి విడుదలచేసారు. 21 ఏళ్ల బిల్కిస్ బానో ఐదునెలల గర్భిణీగా ఉన్న సమయంలో ఆమెపై అత్యాచారంచేసి అనంతరం ఆమెకుమార్తెతోపాటు ఆకుటుంబంలోని ఆరుగురిని చంపివేసారు. 2002 మార్చి 3వతేదీ దాహోద్‌జిల్లాలో ఈ దారుణం జరిగింది. హింసనుంచి తప్పించుకునేందుకు వారంతా పొలాల్లో దాక్కున్నారు. అంతకు కొద్దిరోజులముందే 59 మంది కరసేవలకులను సాబర్మతి ఎక్స్‌ప్రెస్‌లో వస్తుండగా బోగిని మొత్తం దగ్ధంచేసారు. ఈపరిణామాలక్రమంలో బిల్కిస్‌బానోపై దారుణం జరిగింది. 2008లో ముంబయిలోని ప్రత్యేక కోర్టు 11 మంది నిందితులకు జీవితఖైదు శిక్ష విధించింది. తర్వాత బాంబే హైకోర్టు స్టే విధించింది. 2019లో సుప్రీంకోర్టు గుజరాత్‌ప్రభుత్వం బాధిత కుటుంబానికి 50 లక్షలపరిహారం, ఒక సభ్యునికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలనికూడా పక్కా ఇంటిని సమకూర్చాలని ఆదేశించింది. ఆదేశాల జారీఅయిన మూడేళ్ల తర్వాత ఇపుడు నిందితులందరూ విడుదలయ్యారు.

తామంతా 15 ఏళ్లపాటు జైలుశిక్ష అనుభవించామని, సిఆర్‌పిసి ప్రకారం తమకు విముక్తికల్పించాలని అభ్యర్థించారు. గోధ్రా జైలునుంచి విడుదలయిన వెనువెంటనే నిందితులు వారి కుటుంబసభ్యులు మిఠాయిలు పంచుకుని హర్షం వ్యక్తంచేసారు. బిల్కిస్ బానో భర్త యాకూబ్ రసూల్‌మాట్లాడుతూ నిందితుల విడుదలపై తాము మాట్లాడలేమని అన్నారు. తమకు ఈ సమాచారం కూడా తెలియదని, ప్రాణాలు కోల్పోయిన తమ కుటుంబీకుల ఆత్మలకు శాంతిచేకూరాలనే తాము ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 8,813, మృతులు 29

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,42,77,194

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి**
**హైదరాబాద్ ఆగస్టు16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 8,813కేసులు నమోదయ్యాయి. 29 మంది మరణించారు ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,77,194కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్ల డించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,36,38,844మంది కోలు కోగా 1,11,252మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కార ణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,098కు చేరినట్లు కేంద్ర ప్రభు త్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.56 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మర ణాల రేటు 1.19శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,73,529కి చేరగా, 79,13,209 మంది వరకు కోలుకున్నారు. 1,48, 172 మంది ప్రాణాలు కోల్పో యారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,38,154కి చేరింది. అందులో 66, 58,740 మంది కోలుకున్నారు. 70,644మంది మరణించారు. కర్ణాట కలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,32,489కి చేరింది. అందులో 39, 81,825మంది కోలుకున్నారు. 40,189మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితుల సంఖ్య 35,59,491కి చేరింది. అందులో 35,14,313మంది కోలుకున్నారు. 38,033మంది మరణించారు.



# రక్షణరంగంలో అత్యాధునిక టెక్నాలజీ రక్షణమంత్రి రాజ్‌నాథ్

## డిఆర్‌డిఒ తయారీ సామగ్రి సైన్యానికి అందచేత

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మంగళవారం దేశీయంగా అభివృద్ధిచేసిన రక్షణరంగ సామగ్రిని భారత సైన్యానికి అందచేసారు. ఎఫ్ ఇన్సాస్‌కు ఈ మొత్తంసామగ్రిని ప్రత్యేకంగా జరిగిన కార్యక్రమంలో అందించారు. కొత్తతరం యాంటీపర్సనల్ మైన్; నిపున్, ఆటోమేటిక్ సమాచార వ్యవస్థల సామగ్రిని కూడా అందించారు. యుద్ధట్యాంకులకు అధునిక వ్యవస్థలు, థెర్మల్ ఇమేజర్స్, అత్యధిక సామర్థ్యం కలిగిన సాయుధ వాహనాలను, సాయుధ పడవలను కూడా అందించారు. డిఆర్‌డిఒ ఆధ్వర్యంలో భారత ఆర్మీ సంయుక్తంగా వీటిని తయారుచేసింది. సాయుధ దళాలకు అవసరమైన మౌలిక వనరుల అవసరాలను గుర్తించి ఎప్పటికప్పుడు ఆయుధ ఆధునీకరణ జరుగుతోందని సింగ్ అన్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఇపుడు రక్షణరంగంలో వినియోగిస్తున్నామని, భవిష్యత్తు సవాళ్లను కూడా ఎదుర్కొనేందుకు ధీటుగా దేశీయ పరిజ్ఞానం అభివృద్ధి చెందిందని అన్నారు. ఎఫ్ ఇన్సాస్ విభాగం సైనికునికి మూడు ప్రాథమిక ఉపవ్యవస్థలుంటాయి. అసాల్ట్ ఆధునిక తుపాకితోపాటు పగలు రాత్రి కూడా స్పష్టంగా కనిపించేవిధంగా హోలోగ్రాఫిక్ దృష్టిమాద్యమాలు కలిగి ఉంటారు. సైనికుడికి హెల్‌మట్‌పై వీటిని ఏర్పాటుచేస్తారు. మల్టీమోడ్ హ్యాండ్‌గ్రేనేడ్ కూడా ఉంటుంది. ప్రత్యేకంగా డిజైన్‌చేసిన బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్‌తోపాటు హెల్మెట్‌కూడా ఆధునిక వ్యవస్థతో ఉంటుంది. ఇక మూడో వ్యవస్థలో అత్యాధునిక సమాచార వ్యవస్థలున్న పరికరాలుంటాయి. ఇపుడు సియాచిన్ హిమనీ ప్రాంతంలో సోలార్ ఫోటో వోల్టాయిక్ ఎనర్జీ ప్రాజెక్టును ఏర్పాటుచేస్తున్నారు. దీనితో ఆప్రాంతంలో బసచేసే సైనికులకు విద్యుత్ అవసరాలను పూర్తిస్థాయిలో అందించేందుకు నిర్ణయించారు.

# మాజీ మంత్రి సుభాష్ సింగ్ మృతి

**పాట్నా, ఆగస్టు 16:** బీహార్ మాజీ మంత్రి సుభాష్ కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోన్న ఆయన ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స



పొందుతూ మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. దీంతో పలువురు నేతలు, మాజీ ఉప ముఖ్యమంత్రి తర్కిషోర్ ప్రసాద్ ట్వీట్‌లో ట్విట్టర్ ద్వారా నివాళ్లు అర్పించారు. బీహార్ ప్రభుత్వ మాజీ మంత్రి, గోపాల్ గంజ్ ఎమ్మెల్యే సుభాష్ సింగ్ మృతికి హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ, దేవుడు ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చడంతో పాటు ఆయన కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను. ఆయన మరణం బీహార్ రాజకీయాలకు, బిజెపికి తీరని లోటు అని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.

# దళిత విద్యార్థి మృతితో రాజస్థాన్‌లో పెరిగిన రాజకీయ వేడి

## సిఎం గెహ్లోత్‌కు రాజీనామాల తలనొప్పులు



**కోట,(రాజస్థాన్), ఆగస్టు 16:** రాజస్థాన్‌లోని కోట ప్రాంతంలో ఒకస్కూలులోని కుండలో నీళ్లుతాగాడని దళిత విద్యార్థిని చితక్కొట్టిన కేసుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా తలపోట్లు పెరిగాయి. గ్రామంలోని ఒక ప్రైవేటుపాఠశాలలో తొమ్మిదేళ్ల దళిత విద్యార్థి ఇంద్రకుమార్‌ను ఉపాధ్యాయుడు ఇష్టం వచ్చినట్లు కొట్టడంతో ఆసుపత్రిలో చికిత్సపొందుతూ విద్యార్థి చనిపోయాడు. దీనిపై బారన్ అత్రు నియోజకవర్గంలో రాజీనామాలపర్వం ముమ్మరం అయింది. ఎమ్మెల్యే కూడా తన రాజీనామా లేఖను సీఎం గెహ్లోత్‌కు పంపించారు. కాంగ్రెస్ నేత సచిన్‌పైలట్ మంగలవారం జలోర్ ప్రాంతానికివెళ్లి బాధిత కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. అయితే ఎమ్మెల్యే రాజీనామాకు మద్దతిస్తూ బారన్ మున్సిపాలిటీలో 12 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు రాజీనామాలుచేసారు. వీరంతా తమ రాజీనామాలను డివిజనల్ కమిషనర్‌కు పంపిస్తామని ప్రకటించారు. జాలోర్‌ప్రాంతంలోజరిగిన ఈసంఘటనపై సచిన్‌పైలట్ స్పందిస్తూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అయితే ఈసంఘటనను రాజకీయం చేయడం తగదన్నారు. కాంగ్రెస్ చీఫ్ గోవింద్‌సింగ్ దోతాస్రా మాట్లాడుతూ 20 లక్షల రూపాయలు కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. దోత స్రాతో పాటువమిళా శిశుసంక్షేమ మంత్రి మమతా భూపేష్, ప్రజాపనులశాఖమంత్రి భజన్‌లాల్ జాతవ్, ఉపద్రవ నివారణమంత్రి గోవింద్‌రామ్ మేఘ్‌వాల్‌లు బాలుడి కుటుంబాన్ని పరామర్శించారు. జ3ఆలోర్‌ప్రాంతంలోని సురానా గ్రామంలో వీరు నివసిస్తున్నారు. ఆర్థికసాయం పార్టీతరపున అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రభుత్వం తరపున ఐదులక్షలరూపాయలు సిఎం రిలీఫ్ ఫండ్‌నుంచి అందిస్తున్నట్లు వివరించారు.

పార్టీ అధినేత్రిసోనియా గాంధీ , నాయకుడు రాహుల్‌గాంధీలుకూడా ఆకుటుంబాన్ని పరామర్శించి ధైర్యం ఇవ్వాలని ఆదేశాలు జారీచేసారన్నారు. వేగంగా విచారణజరిపి నిందితులకు శిక్షపడేలా చూస్తామన్నారు. విద్యాశాఖ ఇప్పటికే ప్రైవేటు స్కూలుకు నోటీసులు జారీచేసిందని,

గుర్తింపును కూడా రద్దుచేస్తామని అన్నారు. ఈసంఘటనకు సంబంధించి ఒక కానిస్టేబుల్‌ను సస్పెండ్‌చేసినట్లు తెలిపారు.

# ప్రపంచదేశాల్లో ఆగని కరోనా ఉధృతి

## *59.63* కోట్లకు పెరిగిన బాధితులు – *64.57* లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఆగస్టు 16:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి కొనసాగుతూనే ఉంది. ఒక్కరోజులోనే 3.68 లక్షలమందికి కొత్తగా వైరస్ సోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 76,497 మందికి వైరస్ సోకుతుంటే వారిలో 828.4 గురు చని పోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం మంగళవారం నాటికి 59.63 కోట్లమందికి కరోనాసోకి 64.57 లక్షలమంది చని పోయారు. మరో 44,353 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలపరంగాచూస్తే 57.04 కోట్లమంది కోలుకోగా మరో 1.94 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.88 కోట్లమందికి కరోనాసోకి 18.90 లక్షలమంది చనిపోయారు. మరో 9440 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 55.45 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.25 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 15.14 లక్షలమంది చనిపోయారు. మరో 9845 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 10.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.76 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.74 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.57 లక్షలమంది చనిపోయారు. మరో 13,330 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 16.90 కోట్లకుపైగా నమోదుకాగా మరో 69.30 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.30 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.21 లక్షలమంది చనిపోయారు. మరో 10,583 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.61 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లవరకూ బాధితులుంటే వారిలో 2,57,126 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.98లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీప కల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.18 కోట్ల మందికిపైగా బాధితులుంటే వారిలో 18,250 మంది చనిపోయారు. రికవరీలు 1.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.20 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వెంటిలేటర్‌సాయంతో చికిత్సలు అందు కుంటున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# ఒకేసారి 27 వేల టన్నుల బొగ్గుతో సూపర్ వాసుకి

## భారతీయ రైల్వే చరిత్రలో ఇదే మొదటిసారి

**న్యూఢిల్లీ, ఆగస్టు16:** భారతీయ రైల్వే మరో ఘనతను సాధించింది. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 3.5 కిలోమీటర్ల పొడవైన గూడ్స్ రైలు 'సూపర్ వాసుకి'ని విజయవంతంగా పరీక్షించింది. 'ఆజాది కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా ఆగ్నేయ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఛత్తీస్‌గఢ్‌లోని భిలాయ్ నుంచి కోర్బా వరకు ఈ సరకు రవాణా రైలు ప్రయాణించింది. అయిదు ఇంజిన్లు, 295 లోడెడ్ వ్యాగన్‌లతో మొత్తం 27 వేల టన్నుల బొగ్గును ఒకేసారి తరలించింది. ఒకే రైలులో ఇంత మొత్తంలో బొగ్గు రవాణా భారతీయ రైల్వే చరిత్రలో ఇదే మొదటిసారి. ప్రస్తుతం ఒక ట్రిప్‌లో 9000 టన్నుల బొగ్గను మోసుకెళ్లే రైల్వే రేక్‌ల కంటే ఇది మూడు రెట్లు ఎక్కువ. సూపర్ వాసుకి తరలించే బొగ్గుతో 3000 మెగావాట్ల పవర్ ప్లాంట్‌ను ఒకరోజు పూర్తిగా నడపొచ్చు. గతేడాది సైతం వాసుకి, త్రిశూల్ పేర్లతో రైల్వేశాఖ పొడవైన సరకు రవాణా రైళ్లను నడిపింది. అయితే ఆ ఏర్పాట్లు సూపర్ వాసుకితో పోల్చితే చిన్నవే. ఇదిలా ఉండగా రైల్వేశాఖ ఈ పొడవైన సరకు రవాణా రైళ్లను తరచుగా ఉపయోగించాలని యోచిస్తోంది. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో బొగ్గు కొరతను నివారించేందుకు, డిమాండ్ సీజన్‌లో వీలైనంత ఎక్కువ బొగ్గు రవాణా చేసేందుకు వినియోగించాలని భావిస్తోంది. ప్రత్యేక సరకు రవాణా కారిడార్ పూర్తయితే ప్రయాణికుల రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగకుండా పొడవైన గూడ్స్ రైళ్లను నడిపేందుకు మరింత వీలు కలుగుగుతుందని రైల్వేశాఖ భావిస్తోంది.



# బస్సు ఆయిల్ ట్యాంకర్ ఢీ

## 20 మంది సజీవ దహనం

**పంజాబ్(పాకిస్తాన్),ఆగస్టు 16:** పాకిస్థాన్‌లోని పంజాబ్‌ప్రావిన్స్‌లో ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. ఇక్కడి ఓ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న బస్సు వెనకనుంచి ఆయిల్‌ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో భారీ ఎత్తున మంటలు చెలరేగి 20 మంది సజీవదహనం అయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 24 మంది ప్రయాణీకులు ఇద్దరు సిబ్బంది ఉన్నారు. ఆ బస్సు కరాచీనుంచి లాహోర్ వెళుతోంది. కాగా ఘటన జరిగిన వెంటనే ట్యాంకర్‌డ్రైవర్ పరారీ అయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కొందరి దేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. డిఎన్‌ఎ టెస్టుల ద్వారా మృతదేహాల గుర్తింపుచేపడతామని తెలిపారు. గాయాలపాలయిన ఆరుగురుని ముల్తాన్‌నగరంలోని నిష్తార్ ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. రోడ్డుప్రమాదఘటనపై పాకిస్థాన్‌ప్రధాని షేబాజ్ షరీఫ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం కలిచివేస్తోందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతితెలిపారు.

# భారత్ విజ్ఞప్తులు శ్రీలంక బేఖాతరు – హంబన్‌తోట్టై చేరిన నిఘా నౌక

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** భారత్ ఎంత వారించినప్పనటికీ చివరి నిమిషంలో శ్రీలంక అనుమతులు ఇవ్వడంతో చైనా నిఘా 'యువాన్ వాంగ్–5' మంగళవారం ఉదయం హంబన్‌టోట రేవును చేరుకొంది. ఈ విషయాన్ని రేవులోని హార్బర్ మాస్టర్ కెప్టెన్ నిర్మల్ డిసెల్వ ధ్రువీకరించారు. ఈ నౌక రాకను కొన్ని వారాల ముందే పసిగట్టిన భారత్ తక్షణమే స్పందించి శ్రీలంకకు అభ్యంతరాలను తెలియచేసింది. దీనిపై స్పందించిన లంక అధికారులు యువాన్ వాంగ్–5 ప్రయాణాన్ని వాయిదా వేయాలని చైనా అధికారులను కోరారు. శ్రీలంక సూచన మేరకు ఈ ప్రయాణం వాయిదా పడినట్లు ప్రచారం జరిగినా, గత వారం యువాన్ వాంగ్ హంబన్‌టోట దిశగా 1,000 కిలోమీటర్ల దూరంలో కదులుతున్నట్లు గుర్తించారు. ఈ నౌక ప్రయాణాన్ని ఎందుకు వాయిదా వేయాలంటూ చైనా అధికారులు శ్రీలంక అధికారులను ప్రశ్నించడంతో, వారు సరైన వివరణ ఇవ్వలేకపోయారు. ఫలితంగా నౌకకు శనివారం శ్రీలంక అనుమతి మంజూరు చేసింది. ఈ నౌక శ్రీలంక జలాల్లోకి ప్రవేశించిన తర్వాత ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్‌ను ఆఫ్ చేయాలనే నిబంధనపై అనుమతి ఇచ్చినట్లు కొలంబో అధికారులు చెబుతున్నారు. లంక జలాల్లో ఎటువంటి సర్వేలు నిర్వహించడానికి అనుమతించమని పేర్కొన్నారు. ఆగస్టు 16–22 మధ్యలో కేవలం ఇంధనం నింపుకోవడానికి మాత్రమే అనుమతి ఇచ్చామని పేర్కొన్నారు. 'యువాన్ వాంగ్–5 విషయంలో మా పొరుగు దేశాలతో భద్రత, సహకారం తమ అత్యున్నత ప్రాధాన్యం ఇస్తాము. ప్రతి దేశం సార్వభౌమత్వం సమానమే అనే సూత్రానికి అనుగుణంగా అన్ని పక్షాల ప్రయోజనాలు, ఆందోళనను పరిగణనలోకి తీసుకొంటాము' అని శ్రీలంక విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. హంబన్‌టోట అభివృద్ధికి చైనా 1.2 బిలియన్ డాలర్ల రుణాన్ని ఇచ్చింది. శ్రీలంక ఆ రుణం చెల్లించలేకపోవడంతో ఈ పోర్టును 99 యేళ్ల లీజుకు బీజింగ్ తీసుకొంది.

# మాజీ కెప్టెన్‌పై శ్రీలంకబోర్డు రూ.200 కోట్లకు దావా



కొలంబో,ఆగస్టు 16: శ్రీలంక క్రికెట్‌పరిస్థితులపై మాజీ సారథి అర్జునరణతుంగ దారుణమైన వ్యాఖ్యలుచేసారంటూ శ్రీలంక క్రికెట్‌బోర్డు ఆగ్రహం వ్యక్తంచేస్తోంది. తప్పుడు ప్రకటనలుచేసినందుకు అర్జున రణతుంగపై 200 కోట్ల రూపాయలకు దావావేయాలని ఎస్‌ఎల్‌సి నిర్ణయించింది. ఈమేరకు లెటర్స్ఆఫ్ డిమాండ్ పంపించినట్లు బోర్డు ఒక ప్రకటనలో వెల్లడించింది. రణతుంగ వ్యాఖ్యలపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలన్న అంశాన్ని సోమవారం జరిగిన ఎస్‌ఎస్‌సి కార్యనిర్వాహక కమిటీ సమీవేశంలోనిర్ణయించారు. శ్రీలంక క్రికెట్‌లోని సుహృద్భావ పూరిత వాతావరణాన్ని దెబ్బతీసేలా రణతుంగ ఉద్దేశపూర్వకంగా క్రికెట్‌బోర్డుపై ద్వేషభావనలు గుప్పించాడని ఆరోపించింది. గడచిన కొంతకాలంగా శ్రీలంక క్రికెట్ పతనం కావడం బోర్డు వ్యవహారాల్లో స్థిరత్వం లేకపోవడం, అవినీతి వంటి విషయాలపై అర్జున రణతుంగ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

# కాశ్మీరీ పండిట్ హత్య, సోదరుడికి తీవ్రగాయాలు

**శ్రీనగర్, ఆగస్టు 16:** జమ్ముూకశ్మీర్‌లో హై అలర్ట్ ప్రకటించి, భద్రతా బలగాలు అడుగడుగునా పహారా కాస్తున్నప్పటికీ ఉగ్రవాదులు రెచ్చిపోతూనే ఉన్నారు. మంగళవారంకశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో ఉగ్రవాదులు కశ్మీరీ పండిట్‌ను కాల్చి చంపారు. అతని సోదరుడిని గాయపరిచారు. బాధితుడి సోదరుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇక తాజాగా చోటు చేసుకున్న ఘటనతో మరోమారు కాశ్మీరీ పండిట్‌లు భయం గుప్పిట్లో మగ్గుతున్నారు. బుద్గామ్‌లోని ప్రభుత్వ కార్యాలయంలో కాశ్మీరీ పండిట్ హత్యకు గురైన మూడు నెలల తర్వాత మళ్లీ చోటు చేసుకున్న ఈ ఘటన ఆందోళన కలిగిస్తుంది. షోపియాన్‌లోని చోటిపోరా ప్రాంతంలోని ఆపిల్ తోటలో ఉగ్రవాదులు పౌరులపై కాల్పులు జరిపారు. ఇద్దరూ మైనారిటీ వర్గానికి చెందినవారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. ఉగ్రవాదులు హతమార్చిన మృతుడు కాశ్మీరీ పండిట్ 45యేళ్ల సునీల్ కుమార్‌గా, అతని సోదరుడిని పింటు కుమార్‌గా భద్రతా బలగాలు గుర్తించారు. దాడి చేసిన ఉగ్ర వాదులను పట్టుకునేందుకు ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు చుట్టుముట్టారు.



# వాళ్ల కాళ్లు విరగ్గొట్టండి.. నేను బెయిల్ ఇప్పిస్తా

## థాక్రే వర్గంపై శిండే వర్గం ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

**ముంబై, ఆగస్టు 16:** శివసేన పార్టీ హక్కులపై మాజీ సిఎం ఉద్ధవ్ థాక్రే, ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే వర్గాల మధ్య వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యం థాక్రే వర్గాన్ని హెచ్చరిస్తూ శిండే వర్గం ఎమ్మెల్యే ఒకరు అనుచిత వ్యాఖ్యలు చేశారు. 'మీకు అడ్డుపడితే వాళ్ల కాళ్లు విరగ్గొట్టండి.. అవసరమైతే నేను బెయిల్ ఇప్పిస్తా' అంటూ ఆ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమా రానికి దారితీశాయి. ముంబైలోని మాగాఠణే ప్రాంతంలో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ఆ ప్రాంత ఎమ్మెల్యే ప్రకాశ్ సుర్వే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శివసేనలో విభేదాల గురించి పరోక్షంగా ప్రస్తావించారు.

'ఎవరిది నిజమైన శివసేన? దీని గురించి మీకు ఎవరైనా ఏమైనా చెబితే గట్టిగా జవాబు చెప్పండి. ఎవరి దాదాగిరిని సహించేది లేదు.

# 31 మందితో నితీష్‌కుమార్ కేబినెట్ విస్తరణ

- హోంశాఖతనవద్దనే ఉంచుకున్న సిఎం
- డిప్యూటీకి హెల్త్, రోడ్లు, పట్టణ,గ్రామీణాభివృద్ధిశాఖలు

**పాట్నా,ఆగస్టు 16:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ పట్నాయక్ తన కేబినెట్‌ను 31 మందితో విస్తరించారు. వీరిలో ఆర్జేడికి 16 మంత్రిపదవులు దక్కాయి. జనతాదళ్‌యునైటడ్ పార్టీకి 11 మందికి మంత్రిపదవులు కల్పించారు. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ హోంశాఖను తనవద్దే ఉంచుకోగా ఆయన డిప్యూటి తేజస్వియాదవ్‌కు ఆరోగ్యం, రరోడ్లనిర్మాణం, పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధిశాఖలు కేటాయించారు. తేజస్వి యాదవ్ సోదరుడు తేజ్‌ప్రతాప్‌యాదవ్ బీహార్‌కు కొత్త పర్యావరణ మంత్రిగా నియమితులయ్యారు. జెడియు తనకు గతంలో ఉన్న మహ్మ ద్ జామాఖాన్, జయంత్‌రాజ్, శీలాకుమారి, సునీల్‌కుమార్, సంజయ్‌ఝా,మదన్ సాహ్ని, శ్రావణ్‌కుమార్, అశోక్ చౌదరి, లేషిసింగ్, విజయ్‌కుమార్‌చౌదరి, బిజేంద్రయాదవ్‌లకు మంత్రిపదవులు మళ్లీ లభించాయి. ఆర్‌జెడినుంచి తేజ్‌ప్రతాప్ యాదవ్, అలోక్‌మెహతా, సురేంద్ర ప్రసాద్‌యాదవ్, రమానంద్‌యాదవ్, కుమార్ సర్వజీత్, లలిత్‌యాదవ్, సమీర్‌కుమార్, మహాసేథ్, చంద్రశేఖర్, జితేంద్రకుమార్‌రాయ్, అనితాదేవి, సుధాకర్‌సింగ్, ఇజ్రాయిల్ మన్సూరి, సురేంద్రరామ్, కార్తికేయసింగ్; షానవాజ్ ఆలమ్, షమీమ్ అహ్మద్‌లు మంత్రులుగా ప్రమాణంచేసారు. కాంగ్రెస్ పార్టీనుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు అఫాక్ ఆలమ్, మురారిలాల్ గౌతమ్‌లను కేబినెట్‌లోకి తీసుకున్నారు. సంతోష్‌సుమన్‌జితన్‌రామ్ మాంజి పార్టీనుంచి ఎన్నికకాగా ఆయనకు మంత్రిపదవి లభించింది.

అలాగే ఏకైక స్వతంత్రెమ్మెల్యే సుమిత్‌కుమార్‌సింగ్‌ను కూడా కేబినెట్‌మంత్రిగా తీసుకున్నారు. ముఖ్యమంత్రితో సహా బీహార్ కేబినెట్‌కు 36 మందివరకూ మంత్రులను నియమించుకునే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి కొన్ని మంత్రిపదవులను ఖాళీగానే భవిష్యత్తు విస్తరణకోసం ఉంచినట్లు తెలుస్తోంది. బీహార్‌లోని మహాకూటమి ప్రభుత్వం మొత్తం 163 మందివరకూ ఉన్నారు. ఇపుడు మొత్తం స్వతంత్ర ఎమ్మెల్తో కలిపితే 164కి పెరిగింది. కొత్తప్రభుత్వం ఈనెల 24వ తేదీ బీహార్ అసెంబ్లీలో తన మెజార్టీని నిరూపించుకోవాల్సి ఉంది.

## జర్నలిస్టుల సమస్యలపై ఎపిఎంఎస్ నిరంతర పోరాటం: జిల్లా అధ్యక్షుడు బాబి

**నూజివీడు, ఆగస్టు 16, ప్రభాతువార్త' :** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపిఎంఎఫ్) జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని ఏలూరు జిల్లా అధ్యక్షుడు మత్తే బాబి అన్నారు. ఎపిఎంఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు పివి కిషోర్, బడుగు శ్రీకాంత్ అధ్యక్షతన స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం భవిష్యత్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బాబా ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో ఎపిఎంఎఫ్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నూజివీడు నియోజకవర్గ స్థాయి ఏపిఎంఎఫ్ కమిటీ కార్యవర్గ ఎన్నిక సమావేశం ఈ నెల 24న నూజివీడులో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జర్నలిస్టులకు సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తినా వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వస్తామని అన్నారు. ఈ యూనియన్‌లో సభ్యతం ఉన్నవారికి రూ.2 లక్షల వరకు భీమా వరి_ంచే విధంగా ఒక ప్రణాళిక ప్రకారం సభ్యత్వాలను స్వీకరిస్తామని తెలిపారు.



జర్నలిస్టులందరికి న్యాయం చేయడమే ఏపిఎంఎఫ్ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కె.శ్రీనివాసరావు, కె.వి.బ్రహ్మోచార్యులు, పివి సుబ్రహ్మణ్యం పి.అర్జునరావు, వి.రవికుమార్, పి.వెంకటేశ్వరరావు, డి.పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# భాష్యం విద్యాసంస్థల్లో విద్యాశాఖ అధికారుల తనిఖీ

**గుంటూరు విద్య, ఆగస్టు 16, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలలో 25శాతం ప్రవేశాలు కల్పించేందుకు గాను గుంటూరు జోన్‌లోని అన్ని ప్రైవేట్ పాఠశాలలో స్కూల్ అటెండెన్స్ యాప్‌లో లోకేషన్ రిజిష్టర్ చేయించుకోవాలని ఇంతవరకు జోన్ పరిధిలోని 1800పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేయించుకోలేదని వెంటనే జోన్‌లోని ప్రతి ప్రైవేట్ పాఠశాల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, వి.ఎస్.సుబ్బారావు అన్నారు.ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్స్ పొందేందుకు తల్లిదండ్రుల మరికయు సహాయకులకు టోల్ ఫ్రీ 14417ను కల్పించినట్లు,ఆ టోల్ ఫ్రీ నెం అన్ని పనిదినాల్లో ఉదయం 9నుండి సాయంత్రం 6గంటల వరకు పనిచేస్తున్నట్లు తెలిపారు.నేడు గుంటూరులోని సాంబశివపేట,చంద్రమౌళినగర్ లోని భాష్యం విద్యాసంస్థలను గుంటూరు జిల్లావిద్యాశాఖాధికారి పి.శైలజ, గుంటూరు ఉపవిద్యాశాఖాధికారి ఎస్.సుధాకర్ రెడ్డి,గుంటూరు మండల విద్యాశాఖాధికారి ,ఎస్ఎం ఎమ్ఎం ఖుద్దూస్ తో కలసి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా భాష్యం విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ కు తగు సూచనలు చేశారు.తప్పక 25శాతం ప్రవేశాలు కల్పించేందుకు స్కూల్ అటెండెన్స్ యాప్‌లో లోకేష్ రిజిస్టర్ చేయించుకోవాలని,పాఠశాలలో విద్యార్థులుసంఖ్యకు అనుగుణంగా ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు తీసుకోవాలని పాఠశాలలో తప్పక ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు మాత్రమే ఉపయోగించాలని అన్నారు.గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ మాట్లాడుతూ అడ్మిషన్ రిజిస్టర్లు పక్కా ఉండాలని భవిష్యత్‌లో ఎటువంటి తేడాలు రాకుండా చూసుకోవాలని,ప్రభుత్వం సరఫరా చేసిన ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు విద్యార్థులు అందరికి అందించాలని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు.



రికార్డులు పరిస్థితి వివరిస్తున్న పాఠశాల విద్య ఆర్జేడి సుబ్బారావు డిఈఓ శైలజ,ఎంఈఓ ఖుద్దూస్



# విదేశీ విద్యాపథకంపై అంబేడ్కర్ పేరు తొలగింపునకు నిరసనగా దీక్ష

**మంగళగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ పేరుతో విదేశీ విద్య పథకం గతంలో ప్రవేశపెడితే సీఎం జగన్ అధికారంలోనికి వచ్చాకా విదేశీ విద్యకు అంబేడ్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్య పేరు పెట్టుకోవడం పై మంగళగిరి టిడిపి నాయకులు పోరుబాటకు సిద్ధమయ్యారు.మంగళగిరి అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం విదేశీ విద్యకు అంబేడ్కర్ పేరు తొలగింపుపై టిడిపి ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టారు.టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు మంగళవారం నాటి దీక్షలను ప్రారంభించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా పలువరు నాయకులు మాట్లాడుతూ ఏ రాజ్యాంగం పై ప్రమాణం చేసి జగన్‌రెడ్డి సీఎంగా గద్దెనెక్కాడో, అలాంటి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ అంబేడ్కర్ పేరు తొలగించి,తన పేరు పెట్టుకోవడం దళితులను అవమానపరచడమే అవుతుందన్నారు.జగన్ అధికారంలోనికి రాగానే 29 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేశారని ఆరోపించారు.ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నవారిలో టిడిపి నాయకులు కనికళ్ళ చిరంజీవి,వేమూరి మైనర్‌బాబు,యర్రగుంట్ల భాగ్యరావు, కంభంపాటి శిరీష ,పినపాటి జీవన్‌కుమార్,పడవల మహేష్,కొప్పుల మధుబాబు, బేతపూడి సుధాకర్,మేకల అనిల్ కుమార్, తెనాలి మాణిక్యం,నెమలికంటి అనూష తదితరులు ఉన్నారు.పెద్దసంఖ్యలో టిడిపి శ్రేణులు,ప్రజా,దళిత సంఘాల నేతలు ఆమరణ నిరాహారదీక్షలో కూర్చున్నవారికి సంఘీభావం తెలియజేశారు. సంఘీభావం తెలిపిన వారిలో టిడిపి మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకీదేవి,కళ్ళం రాజశేఖరరెడ్డి,గుత్తికొండ ధనుంజయ,ఆరుద్ర భూలక్ష్మి,జంగా వెంకటేష్ తదితరులు ఉన్నారు.విదేశీ విద్యకు డాక్టర్ అంబేడ్కర్ పేరు తొలగింపుపై ఆమరణ నిరాహారదీక్షకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంఘీభావం ప్రకటించారు.

## రాష్ట్రానికి మళ్లీ జగనే సిఎం: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్‌రెడ్డి కానున్నారని జాతీయ మీడియా సర్వేలు వెల్లడించాయని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన సోషల్ మీడియా వేదికగా పలు అంశాలపై స్పందించారు. తిరుగులేని ప్రజాదరణ కలిగిన సీఎం జగన్‌కు రానున్న ఎన్నికల్లోనూ ప్రజలు పట్టం కడతారని వరుస సర్వేలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగన్ అత్యధిక సీట్లతో ప్రభంజనం సృష్టిస్తారని జాతీయ మీడియా సంస్థలు టైమ్స్ నౌ, ఇండియా టుడే నిర్వహించిన సర్వేలు స్పష్టం చేశాయని చెప్పారు. రాష్ట్రంలోని 25 పార్లమెంట్ స్థానాలకు గాను వైఎస్సార్‌సీపీ 17 నుంచి 23 లోక్‌సభ స్థానాలు గెలుచుకుంటుందని టైమ్స్ నౌ, ఇండియా టుడే 18 స్థానాలు, ఇండియా టీవీ 19 స్థానాలు గెలుస్తోందని ఆయా సర్వేల్లో వెల్లడించినట్టు ఆయన చెప్పారు. వైఎస్సార్‌సీపీ ఈ మేనిఫెస్టోనే కరదీపికగా సమన్యాయం, సమగ్రత, సమానత్వం ధ్యేయంగా సీఎం జగన్ పాలన అందిస్తున్నారని ఆయన తెలిపారు. జగన్ ప్రభుత్వం వివిధ వర్గాలకు అందిస్తున్న పథకాలను ఉచితాలుగా చూడటం సరికాదనన్న ఆయన ప్రజల భవిష్యత్ కోసం పెడుతున్న పెట్టుబడిగా చూడాలని చెప్పారు.

## జిఎంసీ అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### రాష్ట్ర శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు

**గుంటూరు నగరపాలక సంస్థ, ఆగస్టు 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ నగరపాలక సంస్థల్లో పురపాలక సంస్థల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు మంగళవారం రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి ఆదిమూలపు సురేష్‌కు క్యాంపు కార్యాలయంలో కలసి వినతిపత్రం అందజేశారు. నవరత్నాలను కార్మికులందరికీ వర్తింపచేయాలని, మున్సిపల్ శాఖలోని 30కేటగిరిలలో విధులు నిర్వహిస్తున్న నాన్ పిహెచ్ కార్మికులను వెబ్‌సైట్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా చూపటం వలన సంక్షేమ పథకాలు ఆయా కార్మికులకు అందటం లేదని పేర్కొన్నారు .కార్మికులను విభజించి పాలించటం తగదన్నారు. అవుట్ సోర్సింగ్ కార్మికులందర్ని పర్మినెంట్ చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## తెలుగు జాతి చిరస్మరణీయుడు గౌతు లచ్చన్న

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య సంగ్రామంలో స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేయడం, అనేకసార్లు అరెస్టు కావడం గౌతు లచ్చన్న పోరాటం బ్రిటీష్ ప్రభుత్వానికి కనిపించి, కాల్చివేత ఆర్డర్స్ పాస్ చేసిందని, ఆయన తలపై రూ.10వేలు రివార్డు ప్రకించడం లచ్చన్న పోరాట స్పూర్తిని నిదర్శనమని అ॥ల భారత గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు పేరం శివనాగేశ్వరరావు అన్నారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో మంగళవారం గౌతు లచ్చన్న జయంతి ఆంధ్రప్రదేశ్ గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు శివనాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రతైఉ నాయకుడిగా, అనేక రైతు కార్యక్రమాలు చేయడంతో పాటు బహుజననాయకుడిగా బలహీనవర్గాల కోసం అనేక ఉద్యమాలను నెరిపి వారి అభివృద్ధి కోసం ఇతోధికమైన కృషి చేశారన్నారు. ఈ దేశంలో ప్రజలచేత సర్దార్ బిరుదును పొందినటువంటి మహనీయుడు గౌతు అచ్చన్న అని నివాళులర్పించారు. ఈయనకు కేంద్ర ప్రభుత్వంవెంటనే భారతరత్న ప్రకటించాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సమావేశంలో జంగారెడ్డిగూడెం మున్సిపల్ కౌన్సిలర్ పిపిఎన్.చంద్రరావు, గౌడ సంఘ నాయకులు బత్తిన చిన్న, మేకా సింహాద్రి, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, మారిశెట్టితాతాజీ, తల్లాడ సంజయ్,గుబ్బల సత్యవేణి, మార్గాని సుశీల, రాజులపాటి అన్నవరం, గురవయ్య, కాసాని ప్రసాద్, పరసా రాంబాబు, పడమటి గిరి, కొప్పుల దుర్గారావు, మట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అధిక సంఖ్యలో గౌడ సంఘీయులు పాల్గొన్నారు.



## రేపు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు విడుదల

**తిరుమల,ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** ప్రత్యేక ప్రవేశదర్శనాలు 300 రూపాయలు టిక్కెట్లు ఆన్ లైన్‌కు సంబంధించి అక్టోబర్ నెల కోటాను టిటిడి గురువారం ఉదయం విడుదల చేస్తోంది. రోజు వారీగా 25వేల దర్శన టిక్కెట్లు ఆన్‌లైన్‌లో భక్తులకు అందుబాటులో వుంచింది. ఈ టిక్కెట్లను భక్తులు ముందుగానే ఆన్‌లైన్‌లో అందుకునే వీలు కల్పిస్తూ గురువారం సాలకట్ల బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని విడుదల చేస్తోంది.



## చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య

### ఆన్‌లైన్ లోన్ యాప్స్ కారణమంటున్న బంధువులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డ యువకుడి మృతదేహాన్ని డిఆర్ఎఫ్,ఎన్డిఆర్ఎఫ్,ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించి ఎట్టకేలకు మంగళవారం బయటకు తీసారు.మృతున్ని నాగర్‌కర్నూల్ జిల్లా,తూదూరు మండలం,హెత్మకూరు గ్రామానికి చెందిన సింగిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి(19)గా గుర్తించారు.మృతుడు ఇబ్రహీంపట్నం మండలం శేరిగూడ గ్రామంలోని తన అమ్మమ్మ బుచ్చమ్మ ఇంటి వద్ద ఉంటూ మంగల్‌పల్లిలోని భారత్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మోదటి సంవత్సరం చదువుతున్నాడు.కాగా సోమవారం ఉదయం చెరువుతూము పైనుండి ఒ యువకుడు చెరువులో దూకినట్లు ఒ మహిళా 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించడంలో పోలీసులు వెంటనే చెరువులో గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేకపోయింది. ఎన్డిఆర్ఎఫ్ బృందాలతో మంగళవవారం ఉదయం బోట్లు,స్విమ్మర్లతో గాలింపుచర్యలు చేపట్టి ఎట్టకేలకు మృతదేహాన్ని చెరువులోనుంచి వెలికి తీసారు. చెరువుతూము వద్ద లభ్యమైన సెల్‌ఫోన్, బస్‌పాస్ ఆధారాలతో ప్రాథమికంగా ఎస్. విష్ణు వర్ధన్‌రెడ్డిగా నిర్ధారణకు వచ్చినప్పటికి మృతదేహం లభ్యమయ్యేవరకు కొంత సదిగ్ధం నెలకొంది. విష్ణువర్ధన్‌రెడ్డి ఆత్మమత్యకు ఆన్‌లైన్ లోన్ యాప్స్ కారణమవచ్చని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సైదులు తెలిపారు.

## వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ :ఎస్‌పిడిసిఎల్

**తిరుపతి,ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాను అందించేందుకు, హోల్‌సేల్ మార్కెట్‌లో గరిష్ట విద్యుత్ కొనుగోళ్ళను తగ్గించి, డిస్కామ్‌ల కార్యకలాపాల వ్యయాన్ని తగ్గించే లక్ష్యంగా పనితీరుసాగించే దిశగా ఏపిఎస్‌పిడిసిఎల్ కృషి చేస్తోంది,. కేంద్ర సంస్థ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిసిఎంసి సహకారంలో ఏపి ఎస్‌పిడిసిఎల్ తమ డిస్కామ్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్ యాక్షన్ ప్లాన్‌ను సమర్ధవంతంగా అమలుచేయాలని యోచిస్తోంది. మంగళవారం తిరుపతిలో ఏపిఎస్‌పిడిసిఎల్ సమన్వయంతో ఏపి స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ డిస్కామ్ కెపాసాటీ బిల్డింగ్ ప్రోగ్రామ్ నిర్వహించి విద్యుత్ ఆదా, కొనుగోళ్ళు, మెరుగైన విద్యుత్ సరఫరాపై సమీక్షంచింది. 2070 నాటికినెట్‌జీరో ఎమిషన్స్ సాధించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్ ప్రణాళిక ఉపయోగపడుతుందన్నారు.

## సిఎం విద్యాదీవెనతో నిరుపేదల జీవితాల్లో చదువుల వెలుగులు

### ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 16 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విన్నూత్న పథకం విద్యాదీవెనతో నిరుపేదల జీవితాల్లో విద్యావెలుగులు ప్రసరిస్తున్నాయని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలోని సుబ్బమ్మ మోహన్‌రావు ఫౌండేషన్ సంస్థ ఏర్పాటు చేసిన విద్యార్థుల సన్మాన సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందదర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నో వ్యయ ప్రయాసకోర్చి నిరుపేదల చదువులకు నిధులు కేటాయిస్తున్నారని వివరించారు. సత్తాలేని ప్రతిపక్షాలు అవాక్కులు చెవాక్కులు పేలుతున్నారన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి కార్పొరేట్ పాఠశాలల్లో చదువులా నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో అవకాశం కల్పించటాన్ని కూడా తప్పు పడుతున్నారని మధుసూదనరెడ్డి విమర్శించారు.జగనన్న విద్యాదీవెన ఎంత ఉపయోగపడుతుందో వివరిస్తూ ఇక్కడ చదివే విద్యార్థుల తల్లిదండ్రులను ఎలా అమలు జరుగుతున్నదన్నది అడిగి తెలుసుకున్నారు. ఇలా నిరుపేదలు ఎంతో సంతృప్తిగా ఉంటే ప్రతిపక్షాలు విమర్శలు చేయటం తగదన్నారు.రాష్ట్రంలోని నిరుపేదల చదువులకు ముఖ్యమంత్రి భరోసాగా నిలిచారన్నారు. పారదర్శకతో కమిషన్లను ఏర్పాటు చేసి ప్రభుత్వోద్యోగాల్లో నియామకాలు చేపడుతున్నామన్నారు. నిరుపేద విద్యార్థులు తమకు ఇష్టమైన చదువులను చదువుకొనుటకు పైసా ఖర్చులేకుండా ప్రభుత్వం భరిస్తుందన్నారు.గతంలో ఏ ప్రభుత్వం అయినా ఇలాంటి పథకాలు అందించారా? అని ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి ప్రశ్నించారు.

విద్యార్థులకు ప్రశంసలు: శ్రీకాళహస్తి పట్టణంలో పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం సాధించిన విద్యార్థులకు ఫౌండేషన్ ప్రసంశాపత్రాలు,వెండి పతకాలను అందించారు.విద్యార్థులకు రూ.వెయ్యి నగదు బహుమతితో పాటు వెండి డాలర్‌ను శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి అందించారు. ఈ కార్యక్రమాలకు ఎఫౌండేషన్ నిర్వాహకులు మోహన్‌రావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులు శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనంరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యుడు మున్నారాయల్, ప్రధానోపాధ్యాయురాలు బృందాదేవి, వెంకటేశ్వర్లు రెడ్డి, కంచిగురవయ్య, బావాజి, సుమతి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలను పొందిన విద్యార్థులతో ఎమ్మెల్యే, ఆలయ చైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు

## ఎస్సీ గురుకులాల్లో సప్లిమెంటరీ విద్యార్థులకు అడ్మిషన్లు

**సచివాలయం, ఆగస్టు 16, ప్రభాతవార్త :** ఈఏడాది పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీ_ర్ణులైన విద్యార్థులకు కూడా ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ అడ్మిషన్లు ఇవ్వాలని రాష్ట్ర సా ంఘీయ సంక్షేమ శాక మంత్రి మేరుగు నాగార్జున ఆదేశించారు.ఇంటర్‌లో ఎంఈసి,సీఇసి కోర్సులను, ఎంపిసీ,బైపీసీలుగా మార్చే ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా అధికారులను ఆదేశించారు.రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన జిల్లా గురుకులాల సమన్వయకర్త (డిసీఓ)ల సమావేశంలో నాగార్జున గురుకులాల్లో ప్రవేశాలతో సహ పలు అంశాలను సమీక్షించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో ఒక్క సీటు కూడా మిగిలిపోకుండా చూడాలన్నది ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆలోచన అని చెప్పారు.ఇంటర్మీడియట్ లో ప్రస్తుతం ఉన్న సీట్లు కాకుండా అదనపు సీట్ల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపాలని అధికారులను నాగార్జున ఆదేశించారు.గురుకులాల్లో ఎక్కువగా డిమాండ్ లేని ఎంఈసి,సీఈసీ సీట్లను ఎంపిసీ బైపీసీలుగా మారే ్చదు చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.రిజర్వుడు కేటగిరికీ చెందిన విద్యార్థుల సంక్షేమం పట్ల సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు.గురుకులాలకు అవసరమైన లైబ్రేరియన్,ఎలక్ట్రిషియన్ ఖాళీలను జిల్లా స్థాయిలో భర్తి చేసుకోవడానికి కూడా చర్యలు చేపట్టాలని డిసిఓలను మంత్రి ఆదేశించారు.కావాల్సిన నిధులను మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని నాగార్జున పేర్కొన్నారు.



సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

## ఓ పెద్ద కుంభకోణం బయటపెట్టబోతున్నా

### నారా లోకేష్

**మంగళగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఓ పెద్ద కుంభకోణం వచ్చేవారం బయట పెట్టబోతున్నట్లు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.మంగళగిరి పట్టణంలోని టిప్పర్ల బజార్‌లోని సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ 10వ తరగతి పాస్ డిగ్రీ ఫెయిల్ అయిన తెలివితేటలు సీఎం జగన్ రెడ్డి వని ఎద్దేవచేశారు.జగన్మోహన్‌రెడ్డి హాయంలో రా ్రష్టానికి వచ్చిన పరిశ్రమలు ఏమి లేవని,రాష్ట్రం నుంచి వెళ్ళిపోయిన పరిశ్రమలు తప్ప అని ఎద్దేవాచేశారు.పెట్టుబడులు పెట్టాలంటే సీఎంఓలో వాటా ఎంత ఇవ్వాలి అనేచర్చ జరుగుతుందని ఆరోపించారు. గత 3ఏళ్ళలో రాష్ట్రానికి తెచ్చిన పరిశ్రమలపై శ్వేతపత్రం విడుదల చేస్తే చర్చకు సిద ్ధమని నారా లోకేష్ సవాలు విసిరారు. జగన్మోహనరెడ్డి రిబ్బన్ కటింగ్ చేస్తున్న ప్రతి పరిశ్రమ తెలుగుదేశం ప్రభుత్వం కృషి ఫలితమే అని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలో 5లక్షల ఉద్యోగుల కల్పన జరిగిందని జగన్ ప్రభుత్వమే ఒప్పుకుందని చెప్పారు.దాదాపు 500 హామీలుఇచ్చిమాట తప్పి మడమ తిప్పిన జగన్మోహనరెడ్డిని 175నియోజకవర్గాలు గెలిపించాలా? అని ప్రశ్నించారు. మంగళగిరి పట్టణంలోని టిప్పర్ల బజార్‌లో సంజీవని ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం ప్రారంభించారు.నియోజకవర్గంలో పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు ప్రారంభమైన సంజీవని ఆరోగ్యకేంద్రం.ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రుల చుట్టు తిరగలేని డబ్బు ఖర్చు చేయలేని నిరుపేదలు మధ్యతరగతి ప్రజల కోసం సంజీవని ఆరోగ్యకేంద్రం ఏర్పాటు చేశారు.ఒక జనరల్ ఫిజిషియన్ అయిన డాక్టర్ క్వాలిఫైడ్ ఫార్మసిస్ట్,ఫిమేల్ నర్స్ కాంపౌండర్. ఆరోగ్యకేంద్రంలోనే 200కి పైగా రోగనిర్ధారణ పరీక్షలు కూడా పూర్తిగా ఉచితంగా చేసే విధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవసరమైనవారికి ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.



## ప్రసూతి ఆస్పత్రిని తరలించడం అన్యాయం

### - సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ

**తిరుపతినగరం, ఆగస్టు 16 ప్రభాతవార్త :** రాయలసీమకే తలమానికమైన పేద మహిళల ప్రసూతి ఆస్పత్రిని నగర పాలక సంస్థగా మార్చడం అధికార దుర అహంకారమని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ అన్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ప్రసూతి ఆస్పత్రి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ మొదట ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. అనంతరం ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతిలోని మహిళలకు ఉన్న ఏకైన ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని తిరుపతి నగర పాలక సంస్థకి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. చుట్టు పక్కల ఉన్న స్విమ్స్, రుయా, బర్డ్ ఆస్పత్రులు ఉండగా ప్రసూతి ఆస్పత్రిని తరలించడం బాధాకరమన్నారు. మహిళా సంఘాలు మాట్లాడుతూ మహిళలకు ఉన్న ఏకైన ప్రసూతి ఆస్పత్రిని తరలించడం మేము సహించమని, దాని వెంటనే విరమించుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నేతలు రామానాయుడు, మురళీ, చిన్నం పెంచలయ్య, విశ్వనాథ్, ఏఐటీయూసీ రాధాకృష్ణ, జయలక్ష్మి, నదియా, మంజుల, శశికుమార్, చలపతి, శ్రీరాములు, రామకృష్ణ, శీను, బలరాం, పద్మనాభరెడ్డి, మహేంద్ర, నాగరాజు, కుమార్, బాల, పూర్ణ, మహేంద్ర, రవి, హరిత, ప్రమీల, విజయ, పార్వతి, వనిత, వినయ్, ప్రసాద్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో తెలంగాణ వాసి ఆత్మహత్య

**తిరుపతిక్రైమ్,ఆగస్టు 16ప్రభాతవార్త:** తిరుపతి నగరంలోని వేశాలమ్మగుడి వీదిలో తెలంగాణా నిజామాబాద్‌కు చెందిన వృద్ధుడు (62) ఆత్మహత్య చేసుకున్నట్లు తిరుపతి పోలీసులు భావిస్తున్నారు. నగరంలోని వెస్టు పోలీసుస్టేషన్ పరిధిలోని వేశాలమ్మగుడి ప్రాంతంలో మున్సిపల్ మినరల్ వాటర్ ప్లాంట్‌వెనుక ఖాళీస్థలంలో పంచెతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం ఉదయం వెస్టు పోలీసులకు సమాచారం అందింది. తిరుపతి వెస్టు సిఐ శివప్రసాద్, ఎస్ఐ చలపతి సంఘటనాస్థలికి చేరుకున్నారు. మృతుని జేబులోని రైల్వే టిక్కెట్ ఆధారంగా నిజామాబాద్‌కు చెందిన వ్యక్తిగా తెలుస్తోందన్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 0877-2289009,9440796750,9492707027 నంబర్లకు సమాచారం అందించాలని సిఐ శివప్రసాద్ కోరారు. మృతదేహాన్ని శవపంచనామా కోసం ఎస్వీ వైద్యకళాశాలకు తరలించారు.

## లక్ష్యసాధనలో వైఫల్యాన్ని ఒప్పుకోకుండా

# కొత్తవి చెబితే విశ్వసనీయత ఏముంటుంది?

● గతంలో ఇచ్చిన ఏ వాగ్దానాన్ని ప్రధాని మోడీ నెరవేర్చలేదు: మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా నిర్దేశిం చుకున్న లక్ష్యాలను సాధించడానికి కావాల్సిన చిత్తశుద్ధి ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేదని మంత్రి కె.తారకరామారావు ఎద్దేవా చేశారు. ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ 2047 సంవత్సరం నాటికి సాధించాల్సిన కొత్త లక్ష్యాలపై మాట్లాడారన్నారు. అవి వినడానికి ఎంతో బాగున్నాయన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేసిన వాగ్దా నాల్లో ఏ ఒక్కటి నెరవేరలేదన్న సంగతిని మోడీ ఇప్పటికైనా గుర్తించాలని కెసిఆర్ ట్విట్టర్‌లో సూచించారు. 2022 నాటికి దేశ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని, 2014లో చేసిన వాగ్దానం ఏమైందన్నారు. 2022 నాటికి ప్రతి ఇంటికి సురక్షిత తాగు నీరు, కరెంటు, టాయిలెట్ కల్పిస్తామని 2014లో ఇచ్చిన హామీ మరిచిపోయారన్నారు. 2022 మన దేశ ఆర్థిక వ్యవస్థను ఐదు ట్రిలియన్ డార్లర్లుగా 2018లో హామి ఇచ్చా రన్నారు. 2022 నాటికి ప్రతి ఒక్క భారతీయుడికి ఇల్లు కట్టిస్తామని అది కూడా 2018లో హామి ఇచ్చి మరిచిపోయారన్నారు. వీటిలో ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా ప్రధాని నెరవేర్చలేదన్నారు. లక్ష్యసాధనలో ఎదురైన వైఫల్యాన్ని ఒప్పుకోకుండా కొత్త వాటి గురించి చెపితే విశ్వసనీయత ఏముంటుందన్నారు.

# మరణించిన రైతు కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి

## జాతీయ రైతు సంఘం కార్యకర్త విమల్‌కుమార్ కుటుంబానికి రూ.10 లక్షల సాయం



**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రైతుల పట్ల తన అభిమానం, ప్రేమను మరోసారి చాటుకున్నారు. మరణించిన రైతు కుటుంబానికి అండగా నిలిచారు. నేనున్నానంటూ సాయం అందించారు. వివిధ రాష్ట్రాల నుండి ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించి అనంతరం హైదరాబాద్ వచ్చిన జాతీయ రైతు సంఘం కార్యకర్త విమల్ కుమార్ గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి విమల్‌కుమార్ మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ నేపథ్యంలో జాతీయ రైతు సమాఖ్య కర్నాటక రాష్ట్ర అధ్యక్షులు శాంతకుమార్ అధ్యక్షతన మైసూరులో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ రైతు బంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ఆకుటుంబానికి సాయం చేసేలా చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని రైతాంగానికి ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ లాంటి పథకాలు రైతులకు ఉపయోగపడుతున్నాయని, వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నాయని తెలిపార. తెలంగాణ పథకాల గురించి తెలుసుకున్న కర్నాటక రైతాంగం తమ రాష్ట్రంలో కూడా ఇటువంటి పథకాలు కావాలని అమలు చేస్తే బావుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. తదనంతరం 10 లక్షల రూపాయలను విమల్ కుమార్ కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దక్షిణ భారత రైతు సంఘాల అధ్యక్షులు కోటపాటి నరసింహనాయుడు, తెలంగాణ రైతు బంధు సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరావు, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్‌ఎంసిలో ఘనంగా కవి సమ్మేళనం

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలు భావి తరాల వారికి స్ఫూర్తి నిస్తాయని అదనపు కమిషనర్ శృతి ఓజా అన్నారు. స్వాతంత్ర్యం సాధించుకుని 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనాన్ని అదనపు కమిషనర్ శృతి ఓజా ప్రారంభించారు. జాతిపిత మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో కవులు, కళాకారులు, రచయితలు ప్రజలను చైతన్యం కల్పించడంలో వారి పాత్ర అమోఘం అన్నారు. జానపద కళారూపాలు ప్రదర్శన, కవి సమ్మేళనం స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకల్లో మరింత శోభనిస్తున్నాయనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా దేశభక్తి ఉప్పొంగేలా, ముువ్వెన్నల జెండా గొప్పతనం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కవితా రూపంలో తెలుగు, హిందీ, ఉర్దూ భాషలలో కవులు తమ కవితల ద్వారా ఆకట్టుకునేలా తమ సాహిత్యం ద్వారా సందేశాన్ని అందించారు. ఈ కవి సమ్మేళనంలో వెంకటేశ్వర్లు, డా.రాఖేష్ భవాన్ని, నరేందర్, పద్మకుమారి, అంతియాబ్‌ఇజాస్, నహీద్, సవిత సోని, షకీల్, షానవాజ్, ధర్మేందర్, ఖైతరాబాద్ ఎస్ఈ రత్నాకర్, గాజుల రామారం డిసి ప్రశాంతి, నవీద్ జాఫర్, వాలి హరియాన, ఉమాదేవి, రమణమ్మ, లక్ష్మణాచార్యులు పాల్గొన్నారు. కవి సమ్మేళనం అనంతనం పాల్గొన్న కవులకు ఈఎన్‌సి జియాఉద్దిన్, సిసిపి దేవేందర్‌రెడ్డి, సిపిఆర్‌ఓ మహ్మద్ ముర్తుజా, పిఆర్‌ఓ పద్మ కవులను సత్కరించారు.

# కనీస మద్దతు ధరలపై 22న కేంద్ర కమిటీ తొలి భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సాగవుతున్న వివిధ వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఈ నెల 22వ తేదీన తొలిసారిగా భేటీ కానుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైతు సంఘాల నేతలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవడ సాయ ఆర్థిక వేత్తలు ఈ కమిటీలో ఉన్నారు. మొత్తంగా వివిధ రాష్ట్రాల నుండి 29 మంది ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. తొలిసారిగా భేటీ అవుతున్న ఈ కమిటీ తొలుత పరిచయ కార్యక్రమం అనంతరం వివిధ రాష్ట్రాల్లో పంటల సరళి, సాగు నిమిత్తం అయ్యే పెట్టుబడి వ్యయం వంటి అంశాలపై చర్చించనుంది. అంతేకాకుండా కనీస మద్దతు ధరలతోపాటు, జీరో బడ్జెట్ వ్యవసాయం, పంటల మార్పిడి వంటి అంశాలు గూర్చి ప్రస్తావనకు రానుంది. ఇప్పటికే కనీస మద్దతు ధర విషయమై మూడు విధి విధానాలను రూపొందించింది. వ్యవస్థను మరింత ప్రభావవంతంగా, పారదర్శకంగా చేయడం ద్వారా కనీస మద్దతు ధరను అందుబాటులో ఉంచడానికి సూచనలు చేయనుంది. కమిషన్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్ అండ్ ప్రైసెస్‌కు మరింత స్వయం ప్రతిపత్తి కల్పించేందుకు సూచనలు చేయనుంది. అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసే అంశాలపై కూడా ఈ కమిటీ సలహాలు ఇవ్వనుంది. అలాగే ప్రకృతి వ్యవసాయం, పంటల మార్పిడికి కూడా సలహాలు, సూచనలను కేంద్రానికి ఈ కమిటీ సిఫార్సులను చేయనుంది. కాగా ఈ కమిటీ ఛైర్మన్‌గా కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి సంజయ్ అగర్వాల్ వ్యవహరిస్తారు. సభ్యులుగా నీతి ఆయోగ్‌కు చెందిన రమేశ్, ఆర్థిక వేత్త సిఎస్‌సి శేఖర్, రైతు భరత్ భుషణ్ త్యాగి, ఎస్‌కెఎంకు చెందిన ముగ్గురు సభ్యులు ఉన్నారు. అలాగే మరికొంత మంది నిపుణులు కమిటీలో భాగస్వామ్యంగా కలిగి ఉన్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులుగా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, సిక్కిం, ఒడిశా నుండి అడిషనల్ చీఫ్ సెక్రటరీలు ఈ కమిటీలో ఉన్నారు. అయితే ఈ కమిటీలో తెలంగాణకు మాత్రం స్థానం కల్పించ లేదు.

**పంటల సరళి, పెట్టుబడుల ప్రస్తావన**

**తెలంగాణ నుండి ఎవరికీ కల్పించని ప్రాతినిధ్యం**

## పంద్రాగస్టు రోజున టి24 టిక్కెట్లకు విశేష ఆదరణ

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పంద్రాగస్టు రోజున రాయితీ కల్పించిన టి24 టిక్కెట్టును జంట నగరాల ప్రయాణికులు భారీగా వినియోగించుకున్నారు. రూ.120 ఉన్న టి24 టిక్కెట్టు ధరను ఆగస్టు 15న రూ.75కు తగ్గించడంతో భాగ్యనగరంలో అత్యధికంగా వినియోగించుకోవడం కొసమెరుపు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండి విసి సజ్జన్నార్ మాట్లాడుతూ టి24 టిక్కెట్టు ధరను 15న తగ్గించడంతో హైదరాబాద్ రీజియన్లో 17,204, సికింద్రాబాద్ రీజియన్లో 15,829 మంది ప్రయాణికులు ఎక్కువ మొత్తంలో వినియోగించుకున్నందుకు కృతజ్ఞ తలు తెలిపారు. టి24 టిక్కెట్టు ద్వారా రోజు ఆసాంతం సిటీలో ఎక్కడి నుంచి ఎక్కడికయినా ప్రయాణించే సౌలభ్యం ఉందనీ, ఈ టిక్కెట్టును కొనుగోలు చేసి సిటీ బస్సుల్లో తిరగడం ద్వారా ప్రయాణికుల ఖర్చు ఆదా అవుతుందని చెప్పారు. కాగా, జెబిఎస్‌ను సంస్థ వైస్ ఛైర్మన్, ఎండి విసి సజ్జన్నార్ మంగళవారం సందర్శించారు. జెబీఎస్‌లో సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశం మనకు ఏమి ఇచ్చింది అనే ఆలోచన చేయకుండా మనం దేశానికి ఎంత మేర సేవ చేయగలుగుతామనే భావనతో వ్యవహరిస్తే స్ఫూర్తివంతంగా ఉంటుందన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో రేవంత్‌పై చర్చ

## క్షమాపణలు చెప్పడం.. పార్టీ వీడొద్దంటూ వీడియో

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై నేతలు తీవ్రస్థాయిలో చర్చించుకుంటున్నారు. ఎప్పుడు ఫైర్‌గా ఉండే రేవంత్‌రెడ్డి ఇప్పుడు వీడియోలలో మాట్లాడుతున్న తీరును గమనించిన నేతలు రేవంత్ మెత్తపడ్డారు అంటూ వ్యాఖ్యానించుకుంటున్నారు. ఆగ్రహం, దూకుడుగా వ్యవహరించే రేవంత్‌రెడ్డి ఇటీవల కాలంలో ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి క్షమాపణలు చెప్పడం పార్టీలో మొదట చర్చనీయాశంగా మారిం ది. ఆ తరువాత పార్టీలో ఎవరు పోయినా పర్వాలేదు, ఏమీ కాదూ అంటూ వ్యాఖ్యలు చేసి తాజాగా ఎవరు వెళ్లవద్దంటూ వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ నేత లు ఎవరూ ప్రలోభాలు, ఒత్తిళ్లకు లోను కావద్దని అంటూ వ్యాఖ్యలు చేసి, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అంటున్నారు. క్యాడర్, లీడర్‌లలో నమ్మ కా న్ని కలిగించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దాదాపు నేతలు బుజ్జ గిం చే ప్రయత్నం రేవంత్ చేస్తుండడంచూసి నేతలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## ఆధునిక భారత నిర్మాణంలో వాజ్‌పాయ్ పాత్ర అమోఘం: గవర్నర్ హరిచందన్

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునీక భారత నిర్మాణంలో భారత రత్న ,దివంగత మాజీ ప్రధాని అటల్ బీహరీ వాజ్‌పాయ్ నిర్వహించిన పాత్ర అమోఘమని ఏపీ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.వాజ్‌పాయ్ వర్ధంతి సందర్భంగా రాజ్‌భవన్ ఆవరణలోని ఆయన చిత్రపటా నికి ఏపీ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.భారత దేశాన్ని వాజపాయ్ ఎంతగానో అభివృద్ధి చేసారన్నారు.గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయిలో రహదారుల నిర్మాణానికి వాజ్‌పాయ్ అత్యంత గుర్తింపును పొందారన్నారు. దేశంలోని నాలుగు మెట్రోపాలిటిన్ నగరాలు,ప్రధాన నగరాలను కలుపుతూ స్వర్ణచతుర్భుజి జాతీయ రహదారు ఏరా ్పటు చేసి,వాటిని గ్రామీణ ప్రాంత రహదారులు ఏర్పాటు చేసి.వాటిని గ్రామీణ రహదారులతో సైతం అనుసంధానం చేసారన్నారు.జనతా ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా అమెరికా,రష్యాలతో స్నేహన్ని కలిగి ఉండటం ఆయన రాజనీతిజ్ఞతకు నిదర్శనమని కొనియాడారు.ఒడిషాలో 1972 నుంచి వాజ్‌పాయ్ మృతి చెందే వరకు పార్టీ అధ్యక్షుడిగా,మంత్రిగా,వివిధ హోదాల్లో ఆయన నాయకత్వంలో పని చేసే భాగ్యం కలిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాశ్, ఉప కార్యదర్శి సన్యాసిరావులు పాల్గొన్నారు.




## తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వసామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 108.08 | 2,14,419 | 1,76,492 |
| నారాయణపూర్ | 37.64 | 33.08 | 1,88,249 | 1,69,080 |
| ఉజ్జయిని | 117.24 | 117.24 | 42,000 | 65,156 |
| జూరాల | 9.66 | 8.22 | 3,04,082 | 2,98,943 |
| తుంగభద్ర | 105.86 | 104.22 | 84,608 | 79,032 |
| శ్రీశైలం | 215.81 | 212.44 | 4,36,820 | 4,47,961 |
| నాగార్జునసాగర్ | 312.05 | 302.32 | 3,75,316 | 3,38,586 |
| పులిచింతల | 45.77 | 36.77 | 2,88,834 | 2,84,466 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 98.89 | 30,479 | 29,014 |
| సింగూరు | 29.91 | 28.56 | 2,824 | 590 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 2,430 | 2,430 |
| శ్రీరామసాగర్ | 90.31 | 80.66 | 44,871 | 38,865 |
| మధ్యమానేరు | 27.50 | 20.39 | 1,368 | 153 |
| దిగువ మానేరు | 24.07 | 20.23 | 5,605 | 8,337 |
| కడెం | 7.60 | 5.79 | 7,748 | 5,550 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 16.21 | 40,874 | 24,359 |

# లలితా వారి డైమండ్ జ్యుయెలరీ ఎగ్జిబిషన్





**హైదరాబాద్ - ప్రభాతవార్త:** వజ్రాలు గనుల నుంచి చాలా దూరం ప్రయాణించి విక్రయానికి వస్తాయి. వాటిలో అద్భుతమైన, అందమైన వజ్రాలను మీరు సులభంగా ఎంచుకోవడం కోసం లలితా జ్యుయెలరీ ప్రత్యేకమైన డైమండ్ జ్యువెల్లరి ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తోంది. దీని ద్వారా అరుదైన, అద్భుతమైన, అందమైన వజ్రాభరణాలను అతి తక్కువ ధరకు అందిస్తోంది. ఇది సరైన, గొప్ప అవకాశం. మహోన్నతమైన ఈ గొప్ప మరియు మెరిసే డైమండ్ జ్యుయెలరీ ఎగ్జిబిషన్ లలితా జ్యువెల్లరి, సోమాజిగూడ షోరూంలో మొదలైంది. ఈనెల (ఆగస్టు) 11 నుంచి 22వ తేదీ వరకు జరుగనుంది. ప్రపంచవ్యాప్తంగా సేకరించిన అరుదైన, అందమైన నగలు ఈ ప్రదర్శనలో నెలకొన్నాయి. విశేషం ఏంటంటే, వ జ్రాభరణాలు క్యారెట్‌కు మార్కెట్ కంటే అతి తక్కువ ధరకు ఇక్కడ లభిస్తాయి. అంతేకాకుండా వీ.ఏ ఛార్జీలలోనూ ప్రత్యేక తగ్గింపు కలదు. ఇక్కడ అతి చిన్న ఉంగరం నుంచి అతిపెద్ద నెక్లెస్ వరకు ఉన్నాయి. అలాగే, కమ్మలు బ్రేస్‌లెట్, గాజులు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. కళ్లను మిరమిట్లుగొలిపే ఈ విస్తృతశ్రేణి నగల ప్రదర్శన హైదరా బాద్‌కే అతిపెద్ద మకుటంగా నిలుస్తోంది. ఈ వ జ్రాభరణాలకు అంతర్జాతీయ స్థాయి నాణ్యత సర్టిఫికెట్ కలదు. నాణ్యతలో లలితా జ్యుయెలరీ ఎక్కడా రాజీ పడలేదు. వజ్రాభరణాలు కొనేటప్పుడు కలర్ (రంగు) చాలా కీలకమైన అంశ్శిం. లలితా జ్యువెల్లరి ఈ-ఎఫ్ కలర్ గ్రేడ్ వజ్రాలను మాత్రమే విక్రయిస్తుంది. అలాగే అన్నింటికీ వీవీఎస్ క్లారిటీ కలదు. అందువల్ల నాణ్యత 100 శాతం నిర్ధారణ అవుతుంది. (జీ-హెచ్ అనే నాణ్యత తక్కువైన కలర్ గ్రేడ్‌ను విక్రయించడం లేదు) అలాగే సులభమై బైబ్యాక్ పాలసీని లలితా జ్యువెల్లరి తమ ప్రియమైన వినియోగదారులకు కల్పిస్తోంది. వజ్రాభరణాలుగా మార్చుకునేందుకు 100 శాతం కలదు. బంగారంగా, నగదుగా అయితే 85 శాతం బైబ్యాక్ కలదు. అదనపు వివరాలకు 6-3-883, ఎస్‌బీఆర్ సౌక్, రాజీవ్ గాంధీ విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ, హైదరాబాద్ అనే చిరునామాలో లేదా ఫోన్ : 9133323016 నెంబరులో సంప్రదించవచ్చు.

## విమానాశ్రయంలో కన్నుల పండువగా జాతీయ గీతాలాపన

**శంషాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త :** హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంత ర్జాతీయ విమానాశ్రయంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం జరిగింది. సిఐఎస్‌ఎఫ్ సిబ్బందితో పాటు రక్షా సిబ్బంది విమాన ప్రయా ణికులు మరియు విద్యార్థులు సామూహిక జాతీయ గీతాలాపన కార్య క్రమంలో పాల్గొన్నారు.మంగళవారం ఉదయం 11:30 గంటలకు జరిగిన కార్యక్రమంలో ఎయిర్‌పోర్టు సీఈవో ప్రదీప్ పనికర్ పాల్గొన్నారు.ఆయనతో పాటు ఎయిర్‌పోర్టులోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.శంషాబాద్ పట్టణంలోని ఎస్ఆర్ డిజె స్కూల్ పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు అధ్యాపకులు జాతీయ గీతాలాపన చేశారు.అధికారులు విద్యార్థులు కలిసి స్వాతంత్ర సమరయోధుల పేర్లతో నినాదాలు చేశారు.



## ఉల్లాసంగా కొనసాగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బాపుపేట్ ప్రభుత్వ అభ్యుదయ ప్రాథమికోన్నత పాఠశాల 1979-80 సంవత్సరం 7వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం బాపుపేట్‌లో జరిగింది. ఆద్యంతం ఉల్లాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు అయిన నాలువల గంగారావు, పెరుక జలపతిరావు, తోట భూమయ్య, మూలస్తం చంద్రయ్య, దొమ్మాటి లక్ష్మీనారాయణ, దేవిశెట్టి రాజమౌళి, అటెండర్ అహమ్మద్ హుస్సేన్‌లను ఘనంగా సన్మానించారు. కోవిడ్ ఫ్రంట్ వర్కర్‌గా సేవలందించిన సిరిసిల్ల ఏఎస్ఐ వి.శ్రీనివాసాచారి, కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ వీరగోని శ్రీనివాస్, ఆర్ఎంపి దూల మల్లేశంలను సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అలాగే, పూర్వ విద్యార్థులు పాఠశాల రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సమాచార, పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ దేవిశెట్టి శ్రీనివాస్, లండన్‌లో స్థిరపడిన మురికి సురేష్, కొండ శ్రీనివాస్, ఎం.జ్ఞా నేశ్వర్, జుట్టు రమేశ్, ఎం.దామోదర్, వి.శ్రీనివాస్, డి.మల్లేశం, నాగయ్య, ఓ.మల్లేశం, జి.అశోక్ రావు, ఆర్.శ్రీనివాస్, స్వర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఎఆర్‌ఎఫ్‌బిఆర్ సెంటర్ ఏర్పాటు అభినందనీయం



తుర్కపల్లి సమీపంలో జీనోలమ్‌వ్యాలీలో ఐసిఎంఆర్ సెంటర్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తదితరులు

● ఈ కేంద్రం ఏర్పాటుకు ప్రధాని ప్రత్యేక చొరవ
● జీనోమ్‌వ్యాలీలో ఐసిఎంఆర్‌ను సందర్శించిన కేంద్ర పర్యాటక మంత్రి కిషన్‌రెడ్డి

**శామీర్‌పేట, ఆగస్టు 16, ప్రభాతవార్త:** నగర సమీపంలో నేషనల్ ఎనిమల్ రిసోర్స్ ఫెసిలిటీ ఫర్ బయో మెడికల్ రీసెర్స్ సెంటర్ (ఐసిఎంఆర్-ఎన్ఎఆర్‌ఎఫ్‌బిఆర్) ఏర్పాటు అభినందనీయమని, హర్షించదగ్గ విషయమని, దీని ఏర్పాటుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 18నవంబరు 2015లోనే రిసెర్చ్ కేంద్రం కోసం ప్రత్యేక చొరవ తీసుకుని 346కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టేందుకు మంత్రి మండలిలో ఆమోదం తెలిపారని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి సమీపంలో ఉన్న జీనమ్‌వాలీలోని ఆ ఐసిఎంఆర్ కేంద్రాన్ని కేంద్ర మంత్రి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దీని ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం వంద ఎకరాల స్థలాన్ని కేటాయించిందని అన్నారు.
ఐసిఎంఆర్-నేషనల్ యూనిమల్ రిసోర్సు ఫెసిలిటి ఫర్ బయో మెడికల్ రీసర్చ్ నిర్మించటంపై జాతీయ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం సైతం హర్షం వ్యక్తం చేసిందని మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సుమారు 4లక్షల చ.అ.స్థలంలో నిర్మించబడ్డ పరిశోధన కేంద్రంలో, చిన్న జంతువులు (ఎలుకలు,చిట్టెఎలుకలు,గినియా పంది, కుందేలు) , పెద్ద జంతువులపై (కోతి,గొర్రెలు,మేక, కుక్క,పంది, గుర్రం) బయోమెడికల్ పరిశోధన కార్యకలాపాలు కొనసాగుతాయని అన్నారు. దీంతో పాటుగా వివిధ జాతుల ప్రయోగాత్మక జంతువుల కోసం అత్యాధునిక మౌళిక సదుపాయాలతో ప్రత్యేక భవనాలు నిర్మించబడినట్లు తెలిపారు. అంతే కాకుండ ఈ ఇన్స్టూట్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఇటిపి), మురుగునీరు నీటిశుద్ధి కర్మాగారాన్ని (ఎస్‌టిపి) కూడ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఇక్కడ ఎన్ఎఆర్‌ఎఫ్‌బిఆర్ క్యాంపస్‌లో ఉత్పన్నమయ్యే ద్రవవ్యర్థాలు ఈ సదుపాయాలతో ఇక్కడే శుద్ధి చేయబడుతుందన్నారు. రీసైకిల్ చేసిన నీటిని గార్డెనింగ్ ప్రయోజనాల కోసం, శీతలీకరణ యంత్రంలో ఉపయోగిస్తారని అన్నారు. ఈ ఇన్స్టూట్ త్వరలో 3మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతున్నామని దాని ద్వారా సాదారణ కార్యకలాపాల కోసం వినియోగించే విద్యుత్ రీసర్చ్ సెంటర్‌లో సౌర విద్యుత్ ద్వారా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను వినియోగించనుందని అన్నారు. దేశంలో మానవులు, జంతువులకు వచ్చే ప్రమాదకర వైరస్ వ్యాధుల బారి నుంచి ఆరోగ్యంను రక్షించుకోవటానికి అనేక రకాల పరిశోధనలు చేసుకోవటానికి ఈ బయోమెడికల్ రీసర్చ్ సెంటర్ ప్రపంచ స్థాయిలో ఉపయోగపడుతుందని ఆయన వెల్లడించారు. కోవిడ్ వంటి ప్రమాదకర వైరస్ వ్యాధులను కూడ ఈ రిసర్చ్ సెంటర్‌లో పరిశోధనలు చేయటానికి అనువుగా ఉంటుందన్నారు. ఆ తరువాత కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్‌రెడ్డి, ఎస్.మల్లారెడ్డి, బుద్ది శ్రీనివాస్, జిల్లా నాయకులు వి.హృదయ్‌కుమార్, మండల కమిటీ అధ్యక్షులు కైర యాదగిరి,ప్రధాన కార్యదర్శి కె.నర్సి ంగ్‌రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.




# తొలిసారిగా మహిళా క్రికెట్‌లో ఎఫ్‌టిపి

## మూడేళ్లపాటు 300కుపైగా మ్యాచ్‌లు

## ఐసిసి నిబంధనావళి షెడ్యూలు జారీ

**దుబాయి:** తొలిసారిగా మహిళా క్రికెట్‌కు సంబంధించి భవిష్యత్ పర్యటనల కార్యా చరణ(ఎఫ్‌టిపి)లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ విడుదలచేసింది. వచ్చే మూడేళ్లపాటు అన్ని ఫార్మాట్లలో ద్వైపాక్షిక సిరీస్‌లను నిర్వహిస్తోంది. ఐసిసి మహిళా చాంపియన్‌షిప్ ఈవెంట్‌లోభాగంగా పదిటీమ్‌లు వన్డేసిరీస్‌లను ఆడతాయి. దీనితో భారత్ వేదిగా జరిగే వన్డేప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించే అవకాశం జట్లకు ఉంటుంది. 2022:25 ఎఫ్‌టిపిలో ఐసిసితోపాటు ద్వైపాక్షిక సిరీస్‌లను కలుపుకుని దాదాపు 300కిపైగా మ్యాచ్‌లు జరుగుతాయని అంచనా. ఇందులో ఏడు టెస్టులు, 135 వన్డేలు, 159 టి20లున్నాయి. మరిన్ని మ్యాచ్‌లునిర్వహించాలని సభ్యదేశాలు విశేషంగా కృషిచేసాయని ఐసిసి వెల్లడించింది. భారత్ ద్వైపాక్షిక సిరీస్‌లలోనే 59 మ్యాచ్‌లు ఆడుతుంది. మూడేళ్ల వ్యవధిలో ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, శ్రీలంక, ఐర్లాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, విండీస్‌జట్లతో భారత్‌మ్యాచ్‌లను ఆడుతుంది. ఇందులో కొన్ని ద్వైపాక్షిక, ట్రైసిరీస్‌లు కూడా ఉన్నాయి.పాక్‌తో ఒక్క సిరీస్‌కూడా లేదు. 2023 డిసెంబరులో ఇంగ్లండ్, ఆసీస్‌తో టీమిండియా ఒక్కో టెస్టుమ్యాచ్ ఆడుతుంది. 2025లో భారత్ వేదికగానే వన్డేప్రపంచకప్ జరుగుతుంది. మల్టీఫార్మాట్‌లో ఇంగ్లండ్ ఆసీస్‌లమధ్య రెండు యాషెస్ సిరీస్‌లునిర్వహిస్తారు. ఒకటెస్టు, మూడేసి వన్డేలు, టి20లతోకూడిన సిరీస్‌ను ఆయా దేశాలపిచ్‌లమీద ఆడతాయి. ఇంగ్లండ్, ఆసీస్, దక్షిణాఫ్రికా, భారత్ జట్లుమాత్రమే టెస్టులు ఆడతాయి. ఇతర జట్లు ఎక్కువగా టి20సిరీస్‌లకు మొగ్గుచూపించాయి. ఎఫ్‌టిపి షెడ్యూల్‌ను రూపొందించడం మహిళల క్రికెట్‌లో ఒక అద్భుతమని, ఎఫ్‌టిపి కేవలం భవిష్యత్తు పర్యటనలకోసమే కాకుండబా మహిళా క్రికెట్‌పునాదులు పటిష్టంచేసేందుకు ఉపకరిస్తుందని ఐసిసి ప్రకటించింది. న్యూజిలాండ్ వేదికగా జరిగిన మహిళల వన్డేప్రపంచకప్‌లో హోరాహోరీచూసామని అందుకే ఎఫ్‌టిపిలో మరిన్ని మ్యాచ్‌లునిర్ణయించామని ఐసిసి జనరల్‌మేనేజర్ వసీమ్ ఖాన్ తెలిపారు. ఐసిసి మెగాటోర్నీల్లో ఫిబ్రవరి 2023లో దక్షిణాఫ్రికా వేదికగా టి20 ప్రపంచకప్, సెప్టెంబరు అక్టోబరు 2024లో బంగ్లాదేశ్ వేదికగా పొట్టిప్రపంచకప్, సెప్టెంబరు అక్టోబరు 2025లో భారత్‌లో జరిగే వన్డేప్రపంచకప్‌లలో భారత్ జట్టు ఆడుతుంది. ఇంగ్లండ్‌తో ఈ ఏడాది సెప్టెంబరు 10నుంచి 24 వరకూ మూడు టి20లు, మూడు వన్డేలు, డిసెంబరులో ఆస్ట్రేలియాతో ఐదు టి20ల సిరీస్, వచ్చే ఏడాదిజనవరిలో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్,భారత్‌తో కూడిన ట్రైసిరీస్‌లో నాలుగు టి20లు, 2023జూన్‌లో బంగ్లాదేశ్‌తో మూడు వన్డేలు, మూడు టి20లు, భారత్ వేదికగా సెప్టెంబరు అక్టోబరు 2023లో దక్షిణాఫ్రికాతో మూడు టి20లు, మూడు వన్డేలు, కివీస్‌తో మూడు టి20లు, మూడు వన్డేలు2023డిసెంబరులో ఇంగ్లండ్‌టో టెస్ట్, మూడు టి20లు, అదేనెలలో ఆసీస్‌తో ఒక టెస్టు,మూడు టి20లు, మూడు వన్డేలు, 2024 నవంబరులో ఆసీస్‌తో అక్కడే మూడు వన్డేలు, 2024 డిసెంబరులో విండీస్‌తో మూడు వన్డేలు,మూడు టి20లు, 2025 జనవరిలో ఐర్లాండ్‌తోమూడు వన్డేలు, మూడు టి20లు ఉంటాయి.



## బిసిసిఐ మాజీ కార్యదర్శి అమితాబ్‌చౌదరి మృతి

**న్యూఢిల్లీ:** బిసిసిఐ మాజీ కార్యదర్శి అమితాబ్ చౌదరి గుండెపోటుతో మృతిచెందారు. రిటైర్డ్ సీనియర్ ఐపిఎస్ అధికారి అయిన అమితాబ్‌చౌదరి జార్ఖండ్ పబ్లిక్‌సర్వీస్‌కమిషన్ ఛైర్మన్‌గా కూడా పనిచేసారు. ఆయన హయాంలో జర్ఖాండ్‌కు ఫస్ట్‌క్లాస్ హోదా వచ్చింది. జార్ఖండ్ రాష్ట్రానికి ఫస్ట్‌క్లాస్ హోదా వచ్చినతర్వాత ఎంఎస్‌దోనీ బీహార్‌నుంచి జార్ఖండ్ టీమ్‌కు మారాడు. రాంచీలోప్రపంచస్థాయిలో జర్ఖాండ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం నిర్మించడంలో అమితాబ్‌చౌదరి ఎంతో చొరవచూపించాడు. కోహ్లీ, అప్పటికోచ్ అనిలక్షకుంబ్లేలమధ్య విభేదాలు తలెత్తినపుడు అమితాబ్‌చౌదరి జోక్యంతో సర్దుబాటుజరిగింది.




## కెకెఆర్ జట్టులోకి జానీ బెయిర్‌స్టో

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన కెకెఆర్ యుఎఇ వేదికగా జరగనున్న ఇంటర్నేషనల్ లీగ్ టి20లో అబూదాబి నైట్‌రైడర్స్ జట్టును కొనుగోలుచేసింది. 14 మందితోకూడిన అబూదాబి నైట్‌రైడర్స్ జట్టును కెకెఆర్ యాజవాన్యం మంగళవారం ప్రకటించింద.ఇ ప్రస్తుతం ఐపిఎల్‌లో కెకెఆర్‌కు ఆడుతున్న ఆండ్రీ రసెల్, సునీల్‌నరైన్‌లు యుఎఇ టి20లీగ్‌లోనూ అబూదాబి నైట్‌రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తుననఆనరు. వీరితోపాటు ఇంగ్లండ్ స్టార్ జానీ బెయిర్‌స్టో, ఐర్లాండ్ విధ్వంసకర ఆటగాడు పాల్‌స్టిర్లింగ్, లంక క్రికెటర్లు చరిత్ అసలంక, లాహిరు కుమారలు ఉన్నారు. కొలిన్ ఇంగ్రామ్, అకిల్‌హోసేన్‌లను కూడా ఎంపికచేసింది. కెకెఆర్ సిఇఒ వెంకీ మైసూర్ మాట్లాడుతూ క్రికెట్‌లో ప్రపంచ వ్యాప్తంగా మా అడుగులు వేయడం గొప్ప లక్ష్యం సాధించినట్లయిందని అన్నారు. ఐపిఎల్‌లో కేకెఆర్ కరిబియన్‌ప్రీమియర్‌లీగ్‌లో టికెఆర్ తాజాగా ఐఎల్‌టి20లో ఎడికెఆర్ అని ఆయన అన్నారు.

# అంతర్జాతీయ క్రికెట్‌కు ఐర్లాండ్‌క్రికెటర్ గుడ్‌బై

**లండన్:** ఐర్లాండ్‌క్రికెట్‌జట్టు ఆల్‌రౌండర్, స్టార్ హిట్టర్ కెవిన్ ఓబ్రెయిన్ తన అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించాడు. 38 ఏళ్ల కెవిన్ 2006 జూన్‌నెలలో జాతీయ జట్టుతరపున అరంగేట్రంచేసాడు. ఇక రిటైర్మెంట్‌కు సంబంధించి ఓబ్రెయిన్ తన ట్విట్టర్ హ్యాండిల్‌పై ప్రకటన విడుదలచేసాడు. ఐర్లాండ్ జట్టునుంచి తాను ఈరోజు రిటైర్ అవుతున్నట్లు మంగళవారం వెల్లడించి తన 16 ఏళ్లక్రికెట్ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు తెలిపాడు. అరివీరభయంకర అటగాడుగా పేరొందిన బ్రెయిన్ ఐర్లాండ్‌మేటిజట్లను కూడా కొన్ని కీలక సందర్భాల్లో ఐర్లాండ్ ఓడించిందంటే బ్రెయిన్‌ప్రతిభేనని చెప్పాలి. 2007 ప్రపంచకప్‌లో ఐర్లాండ్ రెండోరౌండ్‌కు చేరింది. ఇక ఆటోర్నీలో ఓబ్రెయిన్ చెలరేగడంతో పాకిస్థాన్ మట్టికరిచింది. 2011లో భారత్‌లోప్రపంచకప్‌లో ఎప్పటికీ గుర్తిండిపోయే ఇన్నింగ్స్‌ను బ్రెయిన్ ఆడాడు. బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో ఆతడు 63 బంతుల్లోనే 113 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ విధించిన 328 పరుగుల లక్ష్యాన్ని ఐర్లాండ్ ఛేదించడంలో ఓబ్రెయిన్ కీలకంగా ఉన్నాడు. ఇంగ్లండ్‌ఐ మూడు వికెట్ల తేడాతో ఐర్లాండ్ ఓడించింది. వన్డే ప్రపంచకప్‌లో సెంచరీ సాధించిన నలుగురు ఐరిస్‌బ్యాటర్లలో ఓబ్రెయిన్ ఒకరడు. మిగిలినముగ్గురు విలియమ్ పోర్టర్‌ఫీల్డ్, ఎడ్‌జాయిస్ పాల్ స్టిర్లింగ్‌లున్నారు. టి20 ప్రపంచకప్ 2021లో షార్జాక్రికెట్‌స్టేడియంలో నమీబియాతో జరిగినమ్యాచ్‌లో చివరిసారి ఓబ్రెయిన్ ఆడాడు. ఆతడు 2019లో లండన్‌లోని ఐకానిక్ లార్డ్స్‌గ్రౌండ్‌లోకూడా ఆడాడు.




తన కెరీర్‌లో మూడు టెస్టులు, 153 వన్డేలు, 110 టి20లు ఆడిన ఓబ్రెయిన్ నాలుగు సెంచరీలు, 24 అర్థసెంచరీలు చేసాడు. మంచి బ్యాటర్‌గానేకాకుండా మీడియం పేస్‌బౌలర్‌గా పేరుపొందాడు. బౌలింగ్‌లో 172 వికెట్లుతీసాడు.




# ఆసియాకప్ టోర్నీకి అఫ్ఘాన్ జట్టు ఎంపిక

**కాబూల్:** యుఎఇలో ఈనెల 27వ తేదీనుంచి జరిగే ఆసియాకప్‌కోసం 17 మంది జట్టు సభ్యులతో జట్టును ఆఫ్ఘనిస్తాన్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది.ఐర్లాండ్‌లో జరుగుతున్న టి20 సిరీస్‌లో ఆఫ్ఘనిస్తాన్‌కు సారథ్యం వహిస్తున్న మహ్మద్ నబీ ఆసియాకప్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. షరాఫుద్దీన్ ఆఫ్రాప్ స్థానంలో సమీవుల్లా షిన్వారీ జట్టులోకి వచ్చాడు. మణికట్టు స్పిన్నర్ నూర్ అహ్మద్‌కూడా జట్టులోకి వచ్చాడు. ముజీబ్‌ఉర్ రెహ్మాన్, రషీద్‌ఖాన్, నూర్ అహ్మద్ లాంటి స్పిన్నర్లతో ఆఫ్ఘాన్ జట్టు స్పిన్ విభాగం దుర్భేధ్యంగా కనిపిస్తోంది. ఇక నజీబుల్లా జద్రాన్‌జట్టుకు వైస్‌కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. గత సంవత్సరం టి20 ప్రపంచకప్ జట్టులో రెగ్యులర్ ప్లేయర్‌గా ఆడిన గుల్బాదిన్‌నైబ్ జట్టుకు ఎంపిక కాకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ఆతడు టి20 ప్రపంచకప్‌నుంచి జట్టుకు ఎంపికకాలేదు. జట్టులో ఇక అఫ్సర్‌జజాయ్, వికెట్ కీపర్‌గా వచ్చాడు.అజ్మతుల్లా ఒమర్జాయ్, ఫరీద్ అహ్మద్‌మాలిక్, ఫజల్ హక్ ఫారూఖీ, హష్మతుల్లా షాహిదీ, హజ్రతుల్లా జజాయ్, ఇబ్రహీం జద్రాన్, కరీంబుల్; రెహమాన్, ముజీబ్, ముజీబ్‌హక్, నూర్ అహ్మద్; రహ్మానుల్లా గుర్బాజ్ రషీద్‌ఖాన్, సమీవుల్లా షిన్వారీలను ఎంపికచేసినట్లు ఆఫ్ఘన్ క్రికెట్‌బోర్డు వెల్లడించింది. ముగ్గురు రిజర్వు ఆటగాళ్లను కూడా ఎంపికచేసింది. నిజత్ మసూద్, కైస్ అహ్మద్, షరాఫుద్దీన్ ఆష్రప్‌లను తీసుకుంది. ఈనెల 27న గ్రూప్‌బిలో శ్రీలంకతో ఆఫ్ఘనిస్తాన్‌జట్టు తలపడుతున్నది. 30వ తేదీ బంగ్లాదేశ్‌తో రెండోమ్యాచ్ ఆడుతుంది.

## 18నుంచి హరారేలో జింబాబ్వే వర్సెస్ ఇండియా

**హరారే:** జింబాబ్వేతో మూడురోజుల సిరీస్‌కోసం భారత జట్టు హరారేకు చేరుకుంది. మొదటి వన్డే హరారేస్పోర్ట్స్‌క్లబ్‌లో ఈనెల 18వ తేదీజరుగుతుంది. మూడు మ్యాచ్‌లను కూడా అదే వేదికపై నిర్వహించనున్నట్లు జింబాబ్వే క్రికెట్ బోర్డుప్రకటించింది. భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 12.45 గంటలకు టీమిండియా జింబాబ్వేమధ్య వన్డేమ్యాచ్‌లు జరుగుతాయి. సోనీ స్పోర్ట్స్‌నెట్‌వర్క్, సోనీలివ్‌లో ప్రత్యక్షప్రసారం అవుతాయి.జింఆబ్వేలో సూపర్‌స్పోర్ట్‌టివిలో మ్యాచ్‌లుచూడొచ్చు. భారత్ జట్టుపరంగా క8ఎల్‌రాహుల్, శిఖర్‌ధావన్, రుతురాజ్ గైక్వాడ్, శుభ్‌మన్‌గిల్; రాహుల్‌త్రిపాఠి, దీపక్ హుడా, షాబాజ్ అహ్మద్, అక్షర్‌పటేల్, ఇషాన్‌కిషన్, సంజూశాంసన్, శార్దూల్‌ఠాకూర్, కుల్దీప్‌యాదవ్, ఆవేశ్‌ఖాన్, ప్రసిద్‌కృష్ణ, వమ్మద్ సిరాజ్, దీపక్ చాహర్‌లు ఉన్నారు. మూడుమ్యాచ్‌లు 18,20,22 తేదీల్లో జరుగుతాయి. జింబాబ్వేజట్టులో రెగిస్ చకబ్వా(కెప్టెన్), తనకాచివాంగా, బ్రాడ్లీ ఎవాన్స్, ల్యూక్ జోంగ్వే, ర్యాన్‌బర్ల్, ఇన్నోసెంట్‌కైయా, కైటానో టకుడ్జ్వానాషే,క్లైవ్ మదాండే, వెస్లి మాధెవెరే, తాడివానాషేమారుమని, జాన్‌మసారా, టోనీ మున్యోంగా, రిచర్డ్‌టరాంగార్వా, సికందర్‌రజా, మిల్టన్ షుంబా, డోనాల్డ్ తిరిపానో, విక్టర్ నయౌచిలు ఉన్నారు. బంగ్లాదేశ్‌ను స్వదేశంలో టి20 వన్డేసిరీస్‌లలో 2:1తో ఓడించిన జింబాబ్వే ఆత్మవిశ్వాసంతో ఉంది. రెగ్యులర్ కెప్టెన్ క్రెయిన్ ఎర్విన్ గాయంకారణంగా జట్టుకు దూరం అయితే ఆతడిస్థానంలో చకబ్వా కెప్టెన్‌గా వస్తున్నాడు. కోచ్‌గా భారత్‌జట్టుకు వివిఎస్ లక్ష్మణ్ వ్యవహటిస్తున్నారు. గాయంనుంచి కోలుకోవడంతో కెఎల్‌రాహుల్‌ను ఎంపిక చేసారు. వాషింగ్టన్‌సుందర్ గాయంతో దూరం అయితే షాబాజ్ అహ్మద్‌తో భర్తీచేసింది.

# 8 మెట్రో నగరాల్లో పెరిగిన ఇళ్ల ధరలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** కరోనా సంక్షోభం తర్వాత దేశంలో నిర్మాణ రంగంలో వృద్ధి కనబడుతోంది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో నివాస గృహాలకు డిమాండ్ పెరిగింది. అదే సమయంలో నిర్మాణ వ్యయం పెరిగింది. ఈ నేపథ్యంలో దేశంలోని ఎమినిది ప్రధాన నగరాల్లో ఇళ్లు, నివాస సముదాయాల ధరల్లో ఐదు శాతం వార్షిక పెరుగుదల కనిపించిందని ఒక నివేదిక తెలిపింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో గృహాల ధరలు గరిష్టంగా 10 శాతం పెరిగాయి. రియల్టర్ల అత్యున్నత సంస్థ 'క్రెడాయ్', రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ కొలియర్స్ ఇండియా, డేటా అనలిటిక్ సంస్థ 'లియాసెస్ ఫక్షరాస్' ఎనిమిది ప్రధాన నగరాల్లో నివాస సముదాయాల ధరల రిపోర్టును తాజాగా విడుదలచేశాయి. ఈ జాబితాలో ఢిల్లీ-ఎన్సీఆర్, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్, పుణె, అహ్మదాబాద్‌లు ఉన్నాయి. ఈ యేడాది రెండవ త్రైమాసికం సమయంలో దేశంలో నివాస ధరలు కరోనా మహమ్మారికి ముందు స్థాయిలను అధిగమించాయని ఈ నివేదిక పేర్కొంది. ఇది డిమాండ్‌కు సరిపోయే సరఫరాను సూచిస్తోందని తెలిపింది. డేటా ప్రకారం, ఈ సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అహ్మదాబాద్‌లో గృహాల ధరలు సంవత్సరానికి 9శాతం పెరిగి చదరపు అడుగు ధర రూ.5,927కి చేరుకుంది. బెంగళూరులో చదరపు అడుగుకు 4శాతం ధర పెరిగి రూ.7,848కి చేరుకోగా, చెన్నైలో ఒక్క శాతం మాత్రమే పెరిగి చదరపు అడుగు రేటు రూ.7,129కి చేరుకుంది. హైదరాబాద్‌లో ఇళ్ల ధరలు ఏప్రిల్-జూన్‌లో చదరపు అడుగుకు రూ.9,218గా ఉంది. గతేడాదితో పోలిస్తే హైదరాబాద్‌లో చదరపు అడుగు ధర 8శాతం పెరిగింది. కోల్‌కతాలో నివాస ప్రాపర్టీల ధరలు కూడా 8శాతం పెరిగి చదరపు అడుగుకు రూ.6,362కి చేరుకున్నాయి. అత్యంత ఖరీదైన రియల్ ఎస్టేట్ మార్కెట్ అయిన ముంబై మెట్రోపాలిటన్ రీజియన్‌లో మాత్రం నివాస గృహాల ధరలు ఒక్క శాతమే పెరిగి చదరపు అడుగుకి రూ.19,677 వద్ద ఒక శాతం మాత్రమే పెరిగాయి.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. దేశీయంగా వెలువడిన గణాంకాలు మార్కెట్లను నడిపించాయి. రిటైల్, టోకు ధరల ద్రవ్యోల్బణాలు కాస్త తగ్గుముఖం పట్టడం సెంటిమెంట్‌ను బలపరిచింది. ఇదే ధోరణి కొనసాగితే వచ్చే నెల జరిగే పరపతి సమీక్ష విధానంలో రేట్ల పెంపు నిర్ణయాన్ని ఆర్‌బిఐ పక్కన పెట్టొచ్చున్న అంచనాలు నెలకొన్నాయి. దీనికి విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లకొనుగోళ్లు కూడా సూచీలకు కలిసొచ్చింది. ఉదయం 59,675పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ చివరికి 379.43 పాయింట్లు లాభపడి 59,842.21 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 127.10 పాయింట్లు పెరిగి 17,825.30 పాయింట్ల వద్ద స్థిరపడింది. మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, ఏసియన్ పెయింట్స్, హిందు స్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి సంస్థల షేర్లు లాభాల్లో ముగిసాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, ఎన్‌టి పిసి వంటి షేర్లు నష్టపోయాయి.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 112 |
| డ్రెస్డ్ | (Dressed) | 134 |
| విత్ స్కిన్ | (with skin) | 194 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 221 |


# క్షీణిస్తున్న ఝున్‌ఝున్‌వాలా షేర్లు

**ముంబై, ఆగస్టు 16:** స్టాక్ మార్కెట్ బిగ్‌బుల్ రాకేష్ ఝున్‌ఝున్ వాలా హఠాన్మరణం చెందిన విషయం విదితమే. ఆయన మరణం తర్వాత తొలిసారి ప్రారంభమైన స్టాక్ మార్కెట్‌లో బిగ్‌బుల్‌కు చెందిన అన్ని షేర్లు కుంగిపోతున్నాయి. ముఖ్యంగా యాప్‌టెక్ లిమిటెడ్,స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ షేర్లు 5శాతం క్షీణించాయి. టైటాన్ షేర్లు 1.54శాతం క్షీణించగా, గత వారం మార్కెట్ ముగిసే సమయానికి ఈ షేర్లు విలువ రూ.2,471.95 ఉండగా, ఇప్పుడు అదే షేరు ధర రూ.2,433 వద్ద ట్రేడింగ్‌ను కొనసాగిస్తుంది. జూన్ నెల త్రైమాసికంలో టైటాన్ కంపెనీలో రాకేష్ ఝున్‌ఝున్‌వాలా, ఆయన భార్య రేఖ షేర్లు 5.10 శాతంతో రూ.11,086.9 కోట్లుగా ఉంది. తొలి త్రైమాసికంలో యాప్ టెక్ లిమిటెడ్‌లో రాకేష్ ఝున్‌ఝున్‌వాలా 23.40 శాతంతో రూ.225 కోట్లను పెట్టుబడులు పెట్టగా, ఆయన మరణం కారణంగా బిఎస్‌ఇలో ఆ షేరు విలువ 3.67 శాతం కంటే తక్కువగా రూ.224.20 వద్ద ట్రేడవుతోంది. బిగ్‌బుల్‌కు పెద్ద మొత్తంలో పెట్టుబడులున్న స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ షేర్లు భారీగా పతనమవుతున్నాయి. మంగళవారం ట్రేడింగ్ కొనసాగే సమయానికి మునుపటి ముగింపు రూ.696.10తో పోలిస్తే 4.79శాతం తగ్గి రూ.662.75 వద్ద ట్రేడింగ్‌ను కొనసాగిస్తుంది. జూన్ 2022 త్రైమాసికం నాటికి స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో ఝున్‌ఝున్ వాలాకు 14.39 శాతంతో 8.28కోట్ల షేర్లు, ఆయన భార్య రేఖా ఝున్‌ఝున్‌వాలాకు 3.10 శాతంతో 1.78 కోట్ల షేర్లు ఉన్నాయి. స్టార్ హెల్త్‌లో ఝున్‌ఝున్ వాటా విలువ రూ.7,017.5 కోట్లుగా ఉంది. రాకేష్ ఝున్‌ఝున్‌వాలా పోర్ట్ ఫోలియోకి చెందిన టాటా మోటార్స్ స్టాక్స్ 0.68 శాతం పడిపోయి రూ.480.75వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. జూన్ త్రైమాసికం చివరి నాటికి టాటా మోటార్స్‌లో రూ.1731.1 కోట్ల విలువైన షేర్లున్నాయి. బిఎస్‌ఇలో ఝున్‌ఝున్‌వాలా షేర్లున్న క్రిసిల్ లిమిటెడ్ షేరు మునుపటి ముగింపు రూ.3,261.60తో పోలిస్తే 0.56 శాతం పడిపోయి రూ.3,243కు పడిపోయింది. జూన్ త్రైమాసికంలో క్రెడిట్ రేటింగ్ సంస్థలో ఆయనకు రూ.1,301.9 కోట్ల విలువైన వాటా ఉంది. ఫోర్టిస్ హెల్త్ కేర్ షేర్లు బిఎస్‌ఇలో 0.20 శాతం తగ్గి 281.30 రూపాయల వద్ద ట్రేడవుతుండగా, ఇలా బిగ్‌బుల్‌కు చెందిన అన్ని షేర్లు నష్టాలపాలవ్వడంతో ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# ఉద్యోగులకు ఆపిల్ ఉద్వాసన

**ముంబై, ఆగస్టు 16:** ప్రతికూల మార్కెట్ పరిస్థితులు, మాంద్యం భయాలతో దిగ్గజ సంస్థలు ఉద్యోగుల నియామకాల్ని నిలిపివేస్తున్నాయి. ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్ ఉద్యోగుల్ని విధుల నుంచి తొలగించింది. టెస్లా, మైక్రో సాఫ్ట్ బాటలో మరికొన్ని సంస్థలు నడుస్తున్నాయి. ఉద్యోగులపై వేటు వేస్తున్నాయి. ఇప్పటికే తొలగింపుపై ఉద్యోగులకు మెయిల్ పెట్టింది గూగుల్. ఈ నేపథ్యంలో ఆపిల్ గత వారంలో 100 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని తొలగించింది. ప్రస్తుతం ఆపిల్‌లో తొలగింపు అంశం చర్చాంశనీయంగా మారాయి. మరోవైపు వర్క్ ఫ్రం హోమ్ చేస్తున్న ఉద్యోగుల్ని ఆఫీస్‌కు రావాలంటూ ఆపిల్ డెడ్‌లైన్ విధించింది. ప్రస్తుతం కొవిడ్-19 తగ్గి కార్యకలాపాలు నిర్విరామంగా కొనసాగుతుండడంతో వర్క్ ఫ్రం హోమ్‌కి స్వస్తి పలకనుంది. కొవిడ్‌తో ఆపిల్ ఉద్యోగులు హైబ్రిడ్ వర్క్ పేరుతో వారానికి రెండు రోజులు మాత్రమే ఆఫీస్‌కు వచ్చేవారు. ఆ తర్వాత ఆ పనిదినాల్ని వారానికి మూడు రోజులకు పెంచింది.



## వాణిజ్యం

# మరోసారి అమూల్ పాల ధర పెంపు

**ముంబై, ఆగస్టు 16:** దేశంలో నిత్యావసర సరుకుల ధరలు మండిపోతున్నాయి. రోజురోజుకు ప్రతి వస్తువు ధర పెరుగుతుండడంతో సామాన్యుడికి మరింత భారంగా మారుతోంది. తాజాగా అమూల్ పాల ధర కూడా పెరిగింది. దేశవ్యాప్తంగా లీటరు పాలపై రూ.2 చొప్పున పెంచుతున్నట్లు గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రకటించింది. దీంతో గుజరాత్ రాష్ట్రంతో పాటు ఢిల్లీ, బెంగాల్, ముంబై అన్ని రాష్ట్రాల్లో ఈ అమూల్ పాల ధర పెరగనుంది. ఇప్పుడు పెరిగిన ధరతో అమూల్ గోల్డ్ మిల్క్ ధర లీటరుకు రూ.31కి చేరింది. అదే అమూల్ టాటా రూ.25, అమూల్ శక్తి ధర రూ.28కి చేరనుంది. పెరిగిన ధరలు ఆగస్టు 17 నుంచి అమల్లోకి రానున్నాయి. అయితే గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ అమూల్ బ్రాండ్ పేరుతో దేశవ్యాప్తంగా పాల ఉత్పత్తి కొనసాగుతోంది. అమూల్ పాలు విక్రయించే అన్ని రాష్ట్రాల్లో ఈ ధరను పెంచుతున్నట్లు అమూల్ మిల్క్ తెలిపింది. పాల ఉత్పత్తిలో పెరిగిన వ్యయం కారణంగా ఈ ధరలు పెంచుతున్నట్లు కంపెనీ తెలిపింది. గత సంవత్సరంతో పోలిస్తే కేవలం పశువుల దాణా ఖర్చు దాదాపు 20శాతం పెరిగినట్లు, ఇన్‌పుట్ ఖర్చుల పెరుగుదలను పరిగణలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. పాల ఉత్పత్తుల కోసం వినియోగదారులు చెల్లించే ప్రతి రూపాయిలో దాదాపు 80పైసలను అమూల్ పాల ఉత్పత్తిదారులకు చెల్లిస్తుంది. గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ రోజుకు 150 లక్షల లీటర్ల పాలను విక్రయిస్తుండగా, అందులో గుజరాత్ 60 లక్షల లీటర్లు, ఢిల్లీ 35 లక్షల లీటర్లు, మహారాష్ట్ర 20 లక్షల లీటర్లు విక్రయిస్తోంది.



# తగ్గిన టోకు ధరల సూచీ ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం కాస్త తగ్గింది. ఆహార పదార్థాల ధరలు, తయారీ ఉత్పత్తుల ధరలు తగ్గడంతో జులైలో ఇది 13.93 శాతంగా నమోదైంది. జూన్‌లో ఈ ద్రవ్యోల్బణం 15.18 శాతంగా నమోదైంది. గతేడాది జులైలో టోకు ధరల ద్రవ్యోల్బణం 11.57 శాతం మాత్రమే. ఈ యేడాది మేలో గరిష్టంగా 15.88 శాతంగా నమోదైన విషయం విదితమే. టోకు ధరల ద్రవ్యోల్బణం తగ్గడం వరుసగా ఇది రెండోసారి కావడం ఊరట కలిగించే అంశం కాగా, గత సంవత్సరం ఏప్రిల్ నుంచి వరుసగా 16వ నెల కూడా రెండంకెల పైనే ఉంటుండడం విశేషం. ఇక ఆహార పదార్థాల ధరలు జూన్‌తో పోలిస్తే 14.39 శాతం నుంచి 10.77 శాతానికి తగ్గాయి. కూరగాయల ధరలు కూడా 56.75 నుంచి 18.25 శాతానికి తగ్గాయి. చమురు, ఇంధన ధరలు మాత్రం 40.38 నుంచి 43.75 శాతానికి పెరిగాయి. తయారీ ఉత్పత్తుల ధరలు 8.16 శాతం పెరగ్గా, నూనె గింజలు 4.06శాతం మేర క్షీణించినట్లు కేంద్ర గణాంక కార్యాలయం పేర్కొంది. రిటైల్ ద్రవ్యోల్బణం 6.71 శాతంగా నమోదైనట్లు ఇటీవల వెల్లడించిన విషయం విదితమే. సాధారణంగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రిటైల్ ధరల ఆధారిత ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని పరపతి విధాన సమీక్ష నిర్ణయాలు తీసుకుంటూ ఉంటుంది. ఈ క్రమంలోనే ఇటీవల మూడుసార్లు రెపోరేట్లను ఆర్‌బిఐ పెంచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14